RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 05.06.2024 | సంపుటి : 10 సంచిక : 326 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్








# సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ



## ఏన్డీయే కూటమిదే అధికారం

| బీజేపీ కూటమిలో.. | ఇండియా కూటమిలో.. |
|---|---|
| బీజేపీ - 241 | కాంగ్రెస్ 99 |
| టీడీపీ - 16 | ఎస్పీ - 36 |
| జేడీయూ - 12 | డీఎంకె - 22 |
| ఎస్ఎస్ - 7 | ఎస్ఎస్ (యూబీటీ) - 9 |
| ఎల్జేపీఆర్ - 5 | ఎన్సీపీ(ఎస్పీ)-8 |

| ఇతరులు |
|---|
| ఏఐటీసీ - 29 |
| ఐఎన్డీ - 7 |
| వైఎస్సార్సీపీ - 4 |
| ఇతరులు - 3 |
| ఎన్సీ - 2 |



### 272 మ్యాజిక్ ఫిగర్ దాటినా 'కమల' దళంలో కలవరం

### 241 సీట్లతోనే సరిపెట్టుకున్న 'కాషాయ' పార్టీ

### జేడీయూ, టీడీపీ హ్యాండిస్తే ప్రభుత్వం ఏర్పాటు కష్టమే..

### దేశంలో అస్పష్ట తీర్పునిచ్చిన ప్రజానీకం

### సంకీర్ణ సర్కారులో కీలకం కానున్న ప్రాంతీయ పార్టీలు



ఏన్డీయే కూటమి విజయం అనంతరం ప్రజలకు అభివాదం చేస్తున్న మోదీ



గెలుపు సంబరాల్లో భాగంగా విక్టరీ సింబల్‌ను చూపుతున్న సోనియా, ఖర్గే, ప్రియాంక, రాహుల్

**న్యూఢిల్లీ, జూన్ 4 (జనంసాక్షి):** అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. దాదాపు 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల పలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోడీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, మిగతా 2లో..

### వికసిత్ భారత్‌కు ఈ విజయం నిదర్శనం

- కేంద్రంలో మూడోసారి ఎన్డీయేదే అధికారం
- పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి అభినందనలు
- ఎన్నికలను సమర్థంగా నిర్వహించిన ఈసీకి కృతజ్ఞతలు
- పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మోడీ



ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. భాజపా విషయంలో అటీటుగా ఫలితాలొచ్చినా ఇండమి కూటమి పుంజుకున్న తీరు మాత్రం సర్వేలు అందుకోలేకపోయాయి. ఎన్డీయే కూటమికి ఇండియా కూటమి ముచ్చెమటలు పట్టించినట్టుగా స్పష్టమవుతోంది. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించినప్పటికీ.. స్వతహాగా మ్యాజిక్ ఫిగర్ దాటలేకపోయింది. ఎన్డీయే మిత్రపక్షాలతో కలిసి ఆ మార్కు దాటి తిరిగి మూడోసారి అధికారం చేపట్టే దిశగా కొనసాగుతోంది. అయితే ఎన్నికలకు ముందు ఎన్డీయేలో కలిసిన నితీశ్, చంద్రబాబువైపై అందరి దృష్టి పడింది. ఎన్డీయే నుంచి వారు తప్పుకుంటే మూడోసారి అధికార పగ్గాలు చేపట్టడం కష్టమేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో 'ఇండియా' నేతలు ఇతరులతో మంతనాలు జరిపే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

# తెలంగాణలో టగ్ ఆఫ్ వార్

### కాంగ్రెస్, బీజేపీ చెరి సగం • తలో 8 సీట్లతో సరిపెట్టుకున్న జాతీయ పార్టీలు

### సున్నాకే పరిమితమైన బీఆర్ఎస్ • వరుసగా ఐదోసారి గెలుపొందిన ఎంఐఎం



**హైదరాబాద్, జూన్ 4 (జనంసాక్షి)** తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఎట్టకేలకు వెల్లడయ్యాయి. విశ్లేషకులు భావించినట్టుగానే హోరాహోరీగా సాగిన పోరులో రెండు జాతీయ పార్టీలు నువ్వా నేనా అన్నట్టు తలపడ్డాయి. మంగళవారం విడుదలైన ఫలితాల్లో కాంగ్రెస్, బీజేపీలు చెరి సగం పంచుకున్నాయి. రెండు పార్టీలు తలో 8 స్థానాల్లో విజయం సాధించగా.. పదేళ్లు అప్రతిహతంగా కొనసాగిన బీఆర్ఎస్ మాత్రం సున్నాకే పరిమితమైంది. ఆసక్తి రేపిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానాన్ని ఎంఐఎం కైవసం చేసుకుంది. 14 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించినా అధికార కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడం గమనార్హం. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేసి, బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది. బీజేపీ జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10-12 మిగతా 2లో..





# బెంగాల్‌లో దీదీ విజయదుందుబి

### ఈసారి 12 సీట్లకే పరిమితమైన భాజపా

**కోల్‌కతా(జనంసాక్షి):**సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మెజార్టీ మార్కు దాటినప్పటికీ.. గతంతో పోల్చితే మాత్రం సీట్లు తగ్గాయి.మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఆశించిన దాని కంటే మెరుగైన మిగతా 2లో..

# జనంసాక్షి మళ్లీ సక్సెస్




### లక్షలాది ఓటర్ల అభిప్రాయాలను సేకరించిన సంస్థ

### చెప్పినట్టుగానే కాంగ్రెస్‌కు గరిష్ఠం 8.. భాజపాకు కనిష్ఠం 8

### బీఆర్ఎస్‌కు జీరో.. ఎంఐఎంకు ఒకటిగా వెల్లడి

### ప్రజల్లో విశేష ఆదరణ దక్కించుకున్న సంస్థగా గుర్తింపు

"అవునూ.. జనంసాక్షి సర్వే ఎట్లుంది..? ఎవరికి మెజారిటీ ఇస్తుంది..? ఎక్కడెక్కడ ఎవరు గెలుస్తుండ్రు..? ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతుండ్రు..? సర్వేలో ఇంకేం విషయాలు తెలిశాయి? ఓటర్ల నాడీ ఎట్లుంది..? ఇంతకీ, సర్వే ఫలితాలను ఎప్పుడు రిలీజ్ చేస్తారు..?" గతకొన్ని రోజులుగా తెలంగాణవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే చర్చ..! రెండువారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి జనంసాక్షి సేకరించిన ఓటర్ల అభిప్రాయం ఎటువైపు ఉందో తెలుసుకోవాలనే కుతూహలం వేనోళ్ల వినిపించింది. ప్రజలూ, ప్రజాప్రతినిధులూ, శ్రేయోభిలాషులూ, విశ్లేషకులూ, విమర్శకుల్లో ఇదే ఆసక్తి కనిపించింది. గత కొన్నేళ్లుగా వివిధ ఎన్నికల్లో శాస్త్రీయ పద్ధతుల్లో సర్వేచేసిన ఫలితాలు వాస్తవికతకు దగ్గరగా రావడమే 'జనంసాక్షి' సర్వే పట్ల ఈ ఉత్సుకతను రేకెత్తించింది.

**హైదరాబాద్, జూన్ 4 (జనంసాక్షి):** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 17 నియోజకవర్గాల్లో జనంసాక్షి చేపట్టిన సర్వే మళ్లీ విజయవంతమైంది. ఏయే స్థానాల్లో ఎవరికి గెలుపు అవకాశాలున్నాయో ముందే పసిగట్టిన సంస్థ.. ఆ ఫలితాలను బ్యాలెట్ పత్రాల్లో నిక్షిప్తం చేసింది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రోజంతా ఎండన కా, వాననకా చేసిన సర్వే బృందం వాటిని వెన్వెం టనే విశ్లేషించింది. అనుమానం వచ్చిన మెదక్ పార్లమెంట్ పరిధిలోని గజ్వేల్, సిద్దిపేటలో మిగతా 2లో..

- ఇండియా కూటమి ఐక్యతతో పోరాడింది
- ప్రజలు అండగా నిలిచారు
- రాహుల్ గాంధీ

# దేశ ప్రజలు మోడీని ఓడించారు

### వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీ రెండుచోట్లా రాహుల్ ఘన విజయం

**న్యూఢిల్లీ (జనంసాక్షి):**దేశ ప్రజలు మోదీని ఓడించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని అన్నారు. మోదీ, అమిత్ షాలు వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ఎన్నిల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారని సెటైర్లు వేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేసినట్టు స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఐకమత్యంతో పని చేసిందని వెల్లడించారు. బీజేపీతో పాటు ఎన్నో సంస్థలతో పోరాడామని రాహుల్ వివరించారు. ఈ ఎన్నికల్లో మేం పోరాడింది కేవలం బీజేపీతోనే కాదు. ఎన్నో సంస్థలతో పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ దేశ వ్యవస్థతో పోరాటం చేశాం. సీబీఐ,ఈడీ దర్యాప్తు సంస్థలతోనూ పోరాటం చేశాం. ఈ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా తమ మిగతా 2లో..



### రామాలయం కట్టిన యూపీలో

# భాజపా ఢమాల్

- రామమందిరం ఉన్న ఫైజాబాద్‌లోనూ ఓటమి
- గతంలో 64 సీట్లు.. నేడు 35 స్థానాలకే పరిమితం
- ప్రభావం చూపని సీఎం యోగి ఆదిత్యనాథ్



**లకో(జనంసాక్షి):**రామమందిర నిర్మాణం తర్వాత ఉత్తరప్రదేశ్‌పై అందరి దృష్టి ఉండగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి షాకింగ్ ఫలితాలొచ్చా యి. గతంలో కంటే సగం స్థానాలకే పరిమితమైన భాజపా.. రాముడి ఆలయం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలోనూ ఓటమి పాలైంది. యూపీ రాష్ట్రంలో అత్యధికంగా 80 సీట్లు ఉన్నాయి. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ మెరుగైన ఫలి తాలను రాబట్టింది. ప్రధాని మోదీ స్వయంగా యూపీలోని వారణాసి నుంచి రెండు సార్లు ఘనవిజయాన్ని నమోదు చేశారు. బీజేపీకి రాజకీయ కేంద్రంగా ఉత్తరప్రదేశ్ మిగతా 2లో..



# ఏపీలో పున్నమి చంద్రుడు

### రికార్డు మెజారిటీతో కూటమి విజయం • టీడీపీ 135, జనసేన 21, భాజపా 8 చోట్ల గెలుపు

### 11 స్థానాలకే పరిమితమైన వైకాసా • లోక్‌సభలోనూ కూటమి జయకేతనం

**విజయవాడ(జనంసాక్షి):**ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయదుందుభి మోగించింది తెదేపా-జనసేన-భాజపా కూటమి రికార్డు సృష్టించింది. తెదేపా ఒంటరిగానే 135 స్థానాల్లో గెలిచింది. జనసేన 21, భాజపా 8 స్థానాల్లో విజయం సాధించడం విశేషం. అధికార వైకాపా కేవలం 11 స్థానాలకే పరిమితమైంది కాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ సరికొత్త రికార్డు నమోదు చేసింది. పోటీ చేసిన అన్నిచోట్లా ఆ పార్టీ విజయం సాధించింది. పదేళ్ల రాజకీయ ప్రయాణంలో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గతేడాది కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం మిగతా 2లో..



# ప్రజ్వల్ రేవణ్ణ చెంపఛెడేల్

లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం

**బెంగళూరు(జనంసాక్షి):** ఎన్నికల వేళ కర్ణాటకలో సంచలనం సృష్టించిన లైంగిక దౌర్జన్యం కేసు.. హాసన అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణకు షాక్ ఇచ్చింది. మహిళలపై అత్యాచారం, కిడ్నాప్ కేసుల్లో నిందితుడిగా మిగతా 2లో..

# కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణేష్ గెలుపు

**హైదరాబాద్,జూన్4(జనంసాక్షి):** కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణెళిష్ విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ ఘన విజయం మిగతా 2లో..



# ఏపీలో పున్నమి చంద్రుడు

గెలుపొందిన ఆ పార్టీ.. ఈసారి ఏకంగా పోటీ చేసిన 21 స్థానాల్లోనూ విజయం సాధించింది. తోక పార్టీ అంటూ విమర్శలు చేసిన వా రికి ఈ విజయంతో గట్టి బదులిచ్చింది.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదంటూ మొదటినుంచీ చెప్తూ వచ్చిన జన సేనాని పవన్ కల్యాణ్ కీలక సమయంలో తెదేపాతో పొత్తు ప్రకటించారు. సీట్ల సర్దుబాటు సమయంలో ఆ యన 24 స్థానాల్లో పోటీ చేస్తామని తొలుత ప్రకటిం చారు. తర్వాత మూడు స్థానాలు మిత్రపక్షాలకు విడిచిపె ట్టారు. దీంతో కొందరు 'సీనియర్' నేతలు పవన్‌కు 'ఉ చిత' సలహాలు ఇచ్చారు. ఆయనకు లేఖాస్త్రాలు సంధిం చారు. కానీ, వారి 'పల్లకి మోత'లకు ఎక్కడా పవన్ కల్యాణ్ తలొగ్గలేదు. వారికి సమాధానం కూడా ఇచ్చిం దే లేదు. తన పనిని చేసుకుంటూ పోయారు. 21 స్థానా లకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందరినీ ఒంటిచేత్తో గెలిపిం చుకోగలిగారు."గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే బరిలో నిలుపుతున్నాం. ఎక్కువ సీట్లు తీసుకుని ప్రయోగాలు చేసే బదులు, తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకెళ్లాలని నిర్ణయించాం. 98 శాతం స్ట్రైక్ రేటు ఉండేలా అభ్యర్థులను ఎంపిక చేశాం. 60, 70 స్థానాలు కావాలని కొందరు అంటున్నారు. గత ఎన్నికల్లో కనీసం 10 స్థానాలు గెలిచి ఉంటే ఎక్కువ స్థానాలు అడిగేందుకు అవకాశం ఉండేది" అని ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ ఓ ప్రెస్‌మీట్‌లో చెప్పారు. ఎలాంటి పొరపొచ్చాలు వచ్చినా అవన్నీ దాటుకుని తెదేపా- జనసేన గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన చెప్పినట్లే ఆ పార్టీ అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించారు. ఈసారి జనసేన, భాజపాతో కలిసి బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ కూడా సంచలన విజయాన్ని నమోదు చేసింది. 2014 ఎన్నికల్లో 102 స్థానాల్లో గెలుపొందిన ఆ పార్టీ గత ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకే పరిమితమైంది. ఈసారి 144 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ 137 స్థానాల్లో విజయం దిశగా దూసుకెళుతోంది. అటు భాజపా 10 స్థానాల్లో పోటీ చేయగా.. 8 చోట్ల విజయం దిశగా దూసుకెళుతోంది. అదే సమయంలో 'వై నాట్ 175' అంటూ 'అతి'కి పోయిన వైకాపా.. 10 సీట్లకే పరిమితమయ్యేలా ఉంది.

**నారా ఫ్యామిలీలో జోష్!**

ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమికే స్పష్టమైన ఆధిక్యం రావడంతో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు.చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఇతర కుటుంబ సభ్యులంతా కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన తల్లి భువనేశ్వరిని ప్రేమగా ముద్దాడారు. చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు విక్టరీ సింబల్ చూపిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల్లో తెదేపా 72 స్థానాల్లో విజయం సాధించింది. మరో 65 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

# సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ

రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్‌ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు.

**ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలకం..**

ఎపికి చెందిన చంద్రబాబు, బీహార్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశించే ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్లు అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

**ప్రధాని అభ్యర్థిపై ఉత్కంఠ**

బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధించింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలంటే ఇంకా 30 సీట్లు కావాల్సి ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే.. మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. వీరికి జనసేన కూడా తోడు కానుంది. అంతేకాకుండా.. ఎన్డీయేలోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. ఇంతకాలం ఎన్‌డిఎ పక్షాలకు పెద్దగా విలువ ఇవ్వని మోడీ నాయకత్వాన్ని వీరు అంత సులువుగా అంగీకరిస్తారా అన్నదే ప్రశ్న. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా.. ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాడాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకం కానుంది. అందుకే.. వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన.. జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే చర్చ నడుస్తోంది. అయనే కాదు.. మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే.. ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే సందేహం బలంగా వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని.. ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా? లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎ పక్షాలకు గాలం వేసే అవకాశం లేకపోలేదు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తరవాతనే అసలు రాజకీయం మొదలు కానుంది.

## రామాలయం కట్టిన యూపీలో భాజపా ధమాల్

ఉంటుంది. రామాలయం వంటి సున్నితమైన అంశాన్ని ఆయుధంగా రాజకీయాలు చేసే ఈ పార్టీకి యూపీ ముఖ్యమైన రాష్ట్రం. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు పలుమార్లు రామ మందిర ప్రస్తావన తెచ్చారు. కానీ, ఈ సారి ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోతున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇండియా కూటమి అనుకున్న దానికంటే అద్భుతమైన ఫలితాలను రాబట్టుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలి రౌండ్‌లలో ఇండియా కూటమి.. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగా బీజేపీని కట్టడి చేస్తున్నదని అర్థమవుతున్నది. యూపీలో 80 పార్లమెంటు స్థానాల్లో ఫలితాల సరళి ఇలా ఉన్నది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ప్రకారం 80 సీట్లల్లో బీజేపీ 35 స్థానాల్లో, సమాజ్‌వాదీ 34 స్థానాల్లో, కాంగ్రెస్ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. ఇండియా కూటమి 42 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ఎన్డీయే కూటమి 38 సీట్లల్లో ముందంజలో ఉన్నది. అనూహ్యంగా ఇక్కడ బీఎస్పీ ఒక్క సీటులోనూ ఆధిక్యంలో లేదు. కాగా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై వెనుకబడ్డారు. రాహుల్ ఈ సారి అమేథీలో కాకుండా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నుంచి బరిలో నిలిచి లీడ్‌లో ఉన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని అమేథీలో ఓడించి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్మృతి ఇరానీ ప్రస్తుతం ఈ స్థానంలో వెనుకంజలో ఉన్నది. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశో రీ లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి 64 సీట్లు గె లుచుకుంది. ఇందులో 62 స్థానాలను బీజేపీ గెలిచింది.

## ప్రజ్వల్ రేవణ్ణ చెంపఛెడేల్..

ఉన్న ఆయన లోక్‌సభ ఎన్నికల్లో దారుణ ఓటమిని చవిచూశారు.కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ పాటిల్ ఆయనపై గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధాని దేవెగౌడ కంచుకోట హాసనలో పోరు ముందు నుంచి ఆసక్తికరంగానే ఉంది. దేవెగౌడ, కర్ణాటక మాజీ మంత్రి, దివంగత జి.పుట్టస్వామి కుటుంబాల మధ్యే అధికారం కోసం పోరు నడుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికల్లో వారి మనవళ్లు ప్రజ్వల్, శ్రేయస్ బరిలో నిలిచారు. ఆ నియోజకవర్గానికి ఎన్నిక జరగడానికి కొద్ది గంటల ముందు ప్రజ్వల్‌కు చెందినవిగా చెప్తున్న కొన్ని అభ్యంతరకర వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఓటింగ్ పూర్తయిన వెంటనే దౌత్య పాస్‌పోర్టుపై ఆయన విదేశాలకు పారిపోయారు. ఆ తర్వాత వీడియోల వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. రాజకీయంగా విమర్శలకు దారితీసింది. దీంతో జేడీఎస్ పార్టీ ఆయనను సస్పెండ్ చేసింది. జర్మనీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం సిట్ కస్టడీలో ఉన్నారు.

# నోటాకే ఓటు

**నోటాకు అత్యధికంగా ఓట్లు పడిన స్థానంగా రికార్డుకెక్కిన ఇందౌర్**

**జనంసాక్షి:**సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించిన స్థానాల్లో మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ ఒకటి. కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో వైదొలగడంతో ఇక్కడ భాజపా అభ్యర్థి విజయం నల్లేరుపై నడకలా మారింది. ఇప్పుడు ఆ స్థానం మరో సంచలనానికి వేదికైంది. దేశంలోనే అత్యధిక మెజార్టీ నమోదైన స్థానంగా నిలవడమే కాకుండా.. నోటాకు అత్యధికంగా ఓట్లు పడిన స్థానంగానూ రికార్డుకెక్కింది.ఇందౌర్ లోక్‌సభ స్థానానికి మే 13న పోలింగ్ జరిగింది. భాజపా నుంచి సిటింగ్ ఎంపీ శంకర్ లాల్వానీ పోటీ చేయగా.. కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్‌కాంతి బామ్ మాత్రం చివరి క్షణంలో (ఏప్రిల్ 29న) నామినేషన్ ఉపసంహరించుకున్నారు. తర్వాత భాజపాలో చేరిపోయారు. దాంతో అక్కడ కాంగ్రెస్ పోటీలో లేకుండా పోయింది. దీంతో నిరాశలో ఉన్న కాంగ్రెస్ 'నోటా'కు ఓటేయాలని ప్రచారం చేసింది. తద్వారా భాజపాకు గుణపాఠం చెప్పాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసింది.ఊహించినట్లుగానే భాజపా అభ్యర్థి శంకర్ లాల్వానీ 10 లక్షల ఓట్లతో మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం ఆయనకు 12 లక్షల ఓట్లు పోలయ్యాయి. దేశంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన అభ్యర్థిగా ఆయన రికార్డులకెక్కారు. ఆయన తర్వాత నోటాకే అత్యధికంగా 2 లక్షలకు పైగా (218674) పోలయ్యాయి. ఓవిధంగా కాంగ్రెస్ ప్రచారానికి ఫలితం దక్కినట్లయ్యింది. ఇక్కడ రెండో స్థానంలో ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి సంజయ్‌కు 51 వేల ఓట్లు పోలయ్యాయి. ఆయనకంటే నోటాకు వచ్చిన ఓట్లే దాదాపు లక్షన్నర అధికం కావడం గమనార్హం. ఈ నియోజకవర్గంలో 25.13 లక్షల ఓటర్లు ఉన్నారు. ఎన్నికల చరిత్రలో బిహార్ గోపాల్‌గంజ్ స్థానంలో నోటాకు 51వేల ఓట్లు వచ్చాయి. ఇప్పుడు ఆ రికార్డును ఇందౌర్ అధిగమించింది.సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ రికార్డు భాజపా నేత ప్రీతమ్ ముండే పేరిట ఉంది. బీడ్ లోక్‌సభ స్థానం నుంచి ఆమె 2014లో 6.96 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. తాజాగా ఆ రికార్డును లాల్వానీ అధిగమించారు. తాజా సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ విదిశ నుంచి 8 లక్షల ఓట్లతో గెలుపొందారు. గతంలో గుజరాత్‌లోని నవసరిలో భాజపా నేత సీఆర్ పాటిల్ 6.89 లక్షల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. హరియాణాలోని కర్నాల్‌లో సంజయ్ భాటియా 6.56 లక్షలు, ఫరీదాబాద్‌లో భాజపా అభ్యర్థి కృష్ణపాల్ గుజ్జర్ 6.38 లక్షల తేడాతో గెలుపొందారు. రాజస్థాన్‌లోని భిల్వాడాలో సుభాష్ బహేరియా 6.12 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తాజా ఎన్నికల్లో నల్గొండ స్థానం నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి 5.37 లక్షల ఓట్లతో గెలుపొందారు.

# దేశ ప్రజలు మోడీని ఓడించారు

**ఇండియా కూటమి ఐక్యతతో పోరాడింది: : రాహుల్ గాంధీ**

గుప్పిట్లో పెట్టుకుని ఆడించారు. దేశ ప్రజ లు మోదీని ఓడించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ ఇ వ్వలేదు' బీజేపీ అహంకారంతో రాజ్యాంగ వ్యవస్థను దెబ్బ తీసింది. దేశానికి ఇండియా కూటమి కొత్త విజన్ ఇచ్చిం దని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడారు. బీజేపీ నేతలు పార్టీలను విడదీసి సీఎంలను జైలులో పెట్టారని విమర్శించారు. మోదీ,అదానీల మధ్య ఉన్నది అవినీతి బంధం అని ఆరోపించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈడి,సీఐడీలను సొంత ప్రయోజనాలకు బీజేపీ వాడుకుందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టపడ్డారని అన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేశారన్న రాహుల్ వారందరికీ అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీతో పాటు అనేక సంస్థలతో పోరాడామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మల్లి కార్జున ఖర్గేఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పోరాటం బవిష్యత్తు లో కూడా కొనసాగుతుందని తెలిపారు. భారత్ జోడో న్యాయ యాత్ర పార్టీకి ఎంతో ఉపయోగపడిందని అన్నారు. తమతో కలిసి నడిచిన అన్ని పార్టీలకు అభినందనలు అని అన్నారు. ఐక్యమత్యంతో మంచి ఫలితాలను సాధించామని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదని ..ఇది మోదీ పరాజయం అని విమర్శించారు. మీడియా సామవేశంలో సోనియా, జైరామ్ రమేశ్ కూడా పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను పోటీచేసిన రెండు స్థానాలలోనూ అన్ని రౌండ్లలోనూ ఆధిక్యత కనబరిచారు. వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీ (యూపీ) లోక్ సభ స్థానాలలో రాహుల్ గాంధీ గెలుపొందారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

సాధించారు. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన పెద్ద కుమార్తె లాస్య నందిత బీఆర్‌ఎస్ తరఫున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. దీంతో బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీగణేశ్ తరవాత కాంగ్రెస్‌లో చేరి గెలిచారు.

## ప్రజలను తప్పుదోవపట్టించిన 'ఎగ్జిట్ పోల్స్'

**వెంటనే ఆ సంస్థలు ప్రజలకు క్షమాపణ చెప్పాలి**
**ఆప్ నేత సంజయ్‌సింగ్ డిమాండ్**

**ఢిల్లీ:** ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన సంస్థలన్నీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆప్ నేత సంజయ్ సింగ్ డిమాండ్ చేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల వల్ల స్టాక్ మార్కెట్‌లో భారీ మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. అలాగే ప్రజలు, ఎన్నికల సంఘం, ప్రభుత్వ యంత్రాంగాలను మోసం చేశాయని ఆరోపించారు.వాస్తవ ఫలితాలతో పోలిస్తే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చాలా భిన్నంగా ఉంటాయని తాను ముందునుంచీ చెబుతున్నానని సంజయ్ సింగ్ అన్నారు. పూర్తి ఫలితాలు వెలువడే సమయానికి ఇండియా కూటమికే సానుకూల వాతావరణం ఉంటుందని అంచనా వేశారు.కేంద్రంలో భాజపా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టడం ఖాయమని ఎగ్జిట్ పోల్స్ ముక్తకంఠంతో తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. కమలదళం నేతృత్వంలోని ఎన్డీయే 350 స్థానాలకుపైగా దక్కించుకోవడం ఖాయమని మెజార్టీ సంస్థలు జోస్యం చెప్పాయి. కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమి 150 సీట్లకు కాస్త అటూఇటూగా పరిమితమవుతుందని అభిప్రాయపడ్డాయి. ఇప్పటివరకు ఉన్న ట్రెండ్స్ ప్రకారం ఎన్డీయే కూటమి మెజారిటీ స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నప్పటికీ.. సీట్ల సంఖ్యాపరంగా మాత్రం అంచనాల కంటే వెనకబడింది. మరోవైపు ఇండియా కూటమి అనూహ్యంగా పుంజుకుంటోంది.ఈ అంచనాల నేపథ్యంలో సోమవారం స్టాక్ మార్కెట్లు (ఐబీఎస్‌ఈ ఓజీఐఎవబి) భారీగా లాభపడ్డాయి. మదుపర్ల సంపద దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగింది. కానీ, ఈరోజు ఫలితాల నేపథ్యంలో మదుపర్లు భారీ ఎత్తున అమ్మకాలకు దిగారు. దీంతో స్టాక్ మార్కెట్లు కకావికలం అయ్యాయి. మదుపర్ల సంపద దాదాపు రూ.35 లక్షల కోట్ల వరకు ఆవిరైంది.



# 'జనంసాక్షి' మళ్లీ సక్సెస్

రెండురోజుల పాటు తిరిగి సర్వే చేపట్టగా.. ఓవరాల్‌గా బీజేపీకి అనుకూలంగా పరిస్థితులు కనిపించాయి. ఫలితాల్లోనూ ఇదే విషయం రూఢీ అయ్యింది. మరో మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో నువ్వా నేనా అన్నట్టుగా వచ్చిన ఫలితం.. చివరకు కాంగ్రెస్‌వైపై మొగ్గే అవకాశాలున్నట్టు జనంసాక్షి పేర్కొంది. మొత్తంగా 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు గరిష్టంగా 8 స్థానాలు, బీజేపీకి కనిష్టంగా 8 స్థానాలు, బీఆర్‌ఎస్‌కు కనిష్టంగా సున్నా, ఎంఐఎంకు కనిష్టంగా ఒక స్థానం రానున్నట్టు జనంసాక్షి వెల్లడించింది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తుది ఫలితాల్లో సరిగ్గా జనంసాక్షి పేర్కొన్నట్టే ఫలితాలు వెలువడటం సంస్థ విశ్వసనీయతను మరింత పెంచిందని విశ్లేషకులు చెబుతున్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి లక్షలాది మంది నుంచి శాంపిల్స్ సేకరించడం తెలంగాణలో ఒక్క 'జనంసాక్షి'కే సాధ్యమవుతోందని పలువురు ప్రశంసిస్తున్నారు. నిజానికి ఇప్పటివరకు జనంసాక్షి చేపట్టిన ప్రతి సర్వే విజయవంతం కావడం, విమర్శకులు సైతం సంస్థ వెల్లడించే ఫలితాలను విశ్వసించడం గమనార్హం. సర్వేకు వెళ్తున్న సందర్భంగా పట్టణం మొదలు మారుమూల పల్లెదాకా 'జనంసాక్షి' సర్వే గురించి తమకు తెలుసంటూ ఓటర్లు, సామాన్యులు చెబుతుండటం విశేషం..!

## తెలంగాణలో టగ్ ఆఫ్ వార్

సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. కాంగ్రెస్ నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, జహీరాబాద్, భువనగిరి, నాగర్‌కర్నూల్, పెద్దపల్లిలో విజయం సాధించింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, చేవెళ్లలో భాజపా జయకేతనం ఎగురవేసింది.

# లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

**అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం**
**విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం**
**లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన**

**హైదరాబాద్(జనంసాక్షి):**లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

## మోదీ రాజీనామాకు దీదీ డిమాండ్

**జనంసాక్షి:**లోక్‌సభ ఎన్నికల్లో పాలక ఎన్డీయేకు విపక్ష ఇండియా కూటమి దీటైన పోటీ ఇవ్వడంతో తదుపరి ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ఇరు కూటముల్లో తర్జనభర్జనలు సాగుతున్నాయి. ఈసారి 400 స్థానాలు పైగా వస్తాయని ఊదరగొట్టిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌కు దూరంలో నిలిచిపోవడంతో మిత్రుల తోడ్పాటు తప్పనిసరైంది. ఎన్డీయే కూటమి విపక్షాలపై స్వల్ప ఆధిక్యతను కనబరుస్తోంది. ప్రధాని మెజారిటీ మార్క్ పొందకపోవడం పట్ల తాను సంతోషంగా ఉన్నానని టీఎంసీ అధినేత్రి, పశ్చి మ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈసారి తాము 400కుపైగా స్థానాలు సాధిస్తామని మోదీ పదేపదే చెప్పారని ఇక ప్రధాని పదవి నుంచి ఆయన వైదొలగాలని డిమాండ్ చేశారు.

# వికసిత్ భారత్‌కు ఈ విజయం నిదర్శనం


**న్యూఢిల్లీ,జూన్4(జనంసాక్షి):** కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ అధికారం చేపట్టబోతుందని ప్రధాని మోదీ అన్నారు. ఫలితాల తరవాత పార్టీ కార్యాలయానికి చేరుకున్న ..ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందన్న ప్రధాని మోది.... సబ్‌కా సాత్ .. సబ్‌కా వికాస్ మంత్రం గెలిచిందన్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్లలో చేసిన అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడతామన్నారు. 2024 ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రజాస్వామ్యం దేశానికే ఆదర్శమన్నారు. ఇది వికసిత భారత్‌కు స్ఫూర్తి విజయమన్నారు. జమ్ముకశ్మీర్ ఓటర్లు కొత్త చరిత్ర సృష్టించారన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య విక్టరీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారన్నారు. బీజేపీకి దేశ ప్రజలు అద్భుతమైన విజయాన్నిఅందిచారని... తెలంగాణలో బీజేపీ గెలిచిన స్థానాల సంఖ్య రెట్టింపు అయిందన్నారు. ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. జగన్నాథుడి ఆశీస్సులతో దేశంలో బీజేపీ గెలిచిందన్నారు. 1992 తరువాత కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారం చేపట్టబోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలో.. బీహార్ లో నితీష్ ఆధ్వర్వంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందన్నారు.అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశాలో అద్భుతమైన విజయం సాధించామన్నారు. కేరళలో తొలిసారి బీజేపీ ఒక స్థానంలో గెలుపొందామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రగతికి పెద్దపీట వేస్తుందని ప్రధాని మోది అన్నారు. దేశంలో ఎన్నికలు నిర్వహణ ప్రతి ఒక్కరు గర్వించేలా ఉందన్నారు, ఇది భారతీయుల విజయమన్న మోదీ.. దేశ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశాన్ని సాంకేతిరంగంలో అభివృద్ధి చేస్తామన్నారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ఎన్డీఏ పాలన చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజనీతికి కట్టుబడి ఉందన్నారు. ఎన్డీఏ విజయం సాధించడంలో జేపీ నడ్డా చేసిన కృషిని కొనియాడారు. ఢిల్లీ లోని బీజేపీ కార్యాలయం దగ్గర కార్యకర్తలు మోదీ... మోదీ అంటూ నినాదాలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించిన తరువాత బీజేపీ అగ్రనేతలు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. జేపీ నడ్డా మాట్లాడుతూ వరుసగా మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం చారిత్రాత్మకమైన తీర్పు అని నడ్డా అన్నారు. బీజేపీ గెలుపునకు కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడాబీజేపీ జండా రెపరెపలాడిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్డీఏ కూటమి విజయం సాధించిందన్నారు.మోదీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నామన్నారు. ఇండియా కూటమి చేసిన స్వార్థ పూరిత రాజకీయాలు ఫలించలేదన్నారు. . ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. మోదీ హయాంలో బ్యాంకింగ్ వ్యవస్థ బలపడిందన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెడతామన్నారు.

# బెంగాల్‌లో దీదీ విజయదుందుబి..

ఫలితాలు సాధించి రెట్టింపు ఉత్సాహంలో ఉంది. పలు కీలక రాష్ట్రాల్లో ఫలితాల సరళిని పరిశీలిస్తే..ఈ సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ఒకటి. అయితే.. ఇక్కడ మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ దూకుడును భాజపా ఏమాత్రం అడ్డుకోలేక పోయింది. గత సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెరుగైన పనితీరు కనబరిచిన కమలదళం.. ఈసారి మరింత పోటీ ఇస్తుందని అంతా భావించారు. ప్రధాని మోదీ, అమిత్ షా వంటి భాజపా అగ్రనేతలు రాష్ట్రంలో విస్తృత పర్యటనలతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టినప్పటికీ.. దీదీ చరిష్మాను అడ్డుకోవడంలో విఫలమయ్యారు. ఇక్కడ దీదీ వర్సెస్ మోదీ అన్నట్లు హోరాహోరీ ప్రచారం జరిగినా.. చివరికి మమత వైపే ప్రజలు మొగ్గు చూపారు. క్రితం లోక్‌సభ ఎన్నికల్లో 18 స్థానాల్లో విజయం సాధించిన భాజపా.. ఈసారి 12 సీట్లకే పరిమితమైంది. గత లోక్‌సభ ఎన్నికల్లో 22 స్థానాల్లో గెలుపొందిన టీఎంసీ.. ఈసారి మరింత బలపడి 29 స్థానాలతో సత్తా చాటుతోంది.ఒడిశాలో అసెంబ్లీతో పాటు లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఇక్కడ ఇప్పటి వరకూ ఎదురే లేకుండా దూసుకెళ్లిన అధికార బిజూ జనతాదళ్(బీజేడీ) అధినేత, సీఎం నవీన్ పట్నాయక్ జోరుకు భాజపా బ్రేకులు వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 147 స్థానాలకుగానూ కమలదళం 81 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. రాష్ట్రంలో అధికారం చేపట్టాలంటే కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ '74'ను ఇప్పటికే దాటేసింది. బిజద కేవలం 48 స్థానాలకే పరిమితమైంది. 14 చోట్ల కాంగ్రెస్, ఒకచోట సీపీఎం, మూడు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో గెలిచిన స్థానాలతో పోలిస్తే.. బిజద ఈసారి ఏకంగా 65 చోట్ల చతికిలపడటం గమనార్హం. ఆయన క్యాబినెట్‌లోని ఎనిమిది మంత్రులు ఓటమి బాటపట్టారు. మరోవైపు.. రాష్ట్రంలోని 21 లోక్‌సభ స్థానాల్లోనూ కాషాయ పార్టీ 19 చోట్ల స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. బిజద ఒక్క స్థానంతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.తమిళనాడులో డీఎంకే స్పష్టమైన హవా కనిపించింది. ఇక్కడ ఇండియా కూటమి దాదాపు క్లీన్‌స్వీప్ చేసింది. స్టాలిన్ నాయకత్వానికే ఇక్కడి ప్రజలు ఓటు వేశారు. మొత్తం 39 స్థానాలు ఉండగా.. కూటమి అభ్యర్థులు 38 స్థానాలతో దూసుకెళ్తున్నారు. వీటిలో కాంగ్రెస్‌వి 9 స్థానాలు ఉన్నాయి. ఇక ఇక్కడ అన్నాడీఎంకే, భాజపా ఖాతానే తెరవలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆప్ పెద్దగా ప్రభావం చూపించలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లో ఒక్క సీటుకే పరిమితమైన ఆప్.. ఈ సారి 3 సీట్లలో గెలుపొందింది. ఇక్కడ కాంగ్రెస్ 7 స్థానాలతో ముందుంది.

# ఎంపీ ఎన్నికల్లో 'హస్తం'దే హవా..

- నిజమైన 'జనంసాక్షి' కథనం..
- ఫలించిన ఎమ్మెల్యే వ్యూహం..
- ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ..








**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనం సాక్షి):** ఎంపీ ఎన్నికల్లో హస్తం దే హవా కొనసాగింది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వ్యూహం ఫలించింది. మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో భూపాలపల్లి నియోజకవర్గంతో పాటు వరంగల్ ఎంపీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు పడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఎంపీ ఎన్నికలు జరిగిన మరుసటి రోజు 'హస్తానికే జై కొట్టిన జనం' పేరుతో జనంసాక్షిలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఆ కథనమే ప్రస్తుతం నిజమైంది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మొదట్లో పరిస్థితులు బిజెపికి అనుకూలంగా ఉన్నప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న కొలది కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచి వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. క్షేత్రస్థాయి వరకు ముమ్మరంగా సమావేశాలు, ప్రచారాలు నిర్వహిస్తూ అడుగులు వేసి, పార్టీ విజయానికి కీలక కృషి చేశారు. పోలింగ్ నాటికి ఓటర్లను కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా మలుచుకొని సక్సెస్ అయ్యింది.

**ఫలించిన ఎమ్మెల్యే కృషి..**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి ఫలించింది. ఎంపీ ఎన్నికలకు ముందు నుండి నియోజకవర్గంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగారు. విరామం లేకుండా మండలాలు గ్రామాలు తిరుగుతూ సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు కార్యకర్తలను అప్రమత్తం చేశారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గంలోని రేగొండకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించి భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి సక్సెస్ చేశారు. మెజారిటీ ఇస్తేనే నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం నిధులు భారీగా ఇస్తానని సీఎం చెప్పడంతో స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపొందేందుకు విశేషంగా కృషి చేశారు. పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా పాటుపడ్డారు. ఎమ్మెల్యే కృషికి ఫలితంగా నేడు వెలువడిన ఫలితాల్లో భారీ మెజారిటీతో కడియం కావ్య గెలుపొందింది.

**తిరుగులేని శక్తిగా కాంగ్రెస్..**

భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అంచలంచెలుగా పార్టీ బలోపేతంగా మారింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే బిఆర్ఎస్, బిజెపిల నుండి అనేకమంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ, ఆ తర్వాత ఎంపీ ఎన్నికలకు ముందు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వచ్చారు. దీంతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు నియోజకవర్గంలో బలహీన పడిపోయాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీచే అవకాశాలు కనిపిస్తున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉండగా, ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో ఆ పార్టీకి మరింత ధైర్యం నూరిపోసినట్లు అయింది. ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో ఇద్దరూ రానున్న రోజుల్లో అభివృద్ధి పనులకు నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు అవుతాయనే ఆశాభావంతో కిందిస్థాయి నేతలు ఉన్నారు.

**పార్టీ మారినా.. వరించిన ఎంపి పీఠం..**

పార్టీ మారినా.. కడియం కావ్య కు ఎంపీ పీఠం వరించింది. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరూరి రమేష్ బిజెపి లో చేరి ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడు. అదేవిధంగా అదే బిఆర్ఎస్ లో ఎంపీ టికెట్ ఇచ్చినప్పటికీ కడియం కావ్య ఆ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరింది. కాంగ్రెస్ నుండి ఎంపీ టికెట్ ను చేజిక్కించుకుంది. ఈ క్రమంలో వరంగల్ ఎంపీ స్థానంలో ప్రధాన పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులుగా గులాబీ గూటి పక్షులే బరిలో నిలువాల్సి వచ్చింది. అయితే కడియం కావ్యకు బిఆర్ఎస్ లో ఎంపీ టికెట్ ఇచ్చినా, ఆ పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మొదట్లో కొంత వ్యతిరేకత ఎదురైనప్పటికీ, చాకచక్యంగా ముందుకు అడుగులు వేస్తూ పోలింగ్ తేదీ నాటికి కాంగ్రెస్ పార్టీలోని అన్ని వర్గాలను కలుపుకబోతూ, ఓటర్లను తమ వైపు తిప్పుకొని ఘనవిజయం సాధించారు. పార్టీ మారినా చివరికి ప్రజలు కడియం కావ్య కే పట్టం కట్టడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

---

## సొంత జిల్లాలో
# సీఎం రేవంత్‌కు ఝలక్



- గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ

**మహబూబ్‌నగర్, జూన్ 4 (జనంసాక్షి) :** సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం పాలయ్యారు. ఇక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ విజయం సాధించారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడి చివరి కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో, బీజేపీ 8 చోట్ల గెలుపొందాయి. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పలేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 4,500 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేశారు.

---

# లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం

- ఒక్కచోట కూడా గెలవని అభ్యర్థులు



**హైదరాబాద్, జూన్4 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బిఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపి కి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

---

# ఖమ్మం అభ్యర్థి రామసహాయం ఘన విజయం


- నామా నాగేశ్వర్ రావుపై 3,70,921 ఓట్ల మెజారిటీతో గెలుపు

**ఖమ్మం, జూన్4 (జనంసాక్షి) :** ఖమ్మం లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి అక్కడి నుంచి ఘన విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి నామా నాగేశ్వర్ రావుపై 3,70,921 ఓట్ల మెజారిటీతో గెలిచారు. రామసహాయం రఘురామ్ రెడ్డి కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత తొలి రౌండ్ నుంచి ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. చివరికి భారీ మెజారిటీతో విజయం దక్కించుకున్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన తాండ్ర వినోద్ రావు మూడో స్థానానికి పరిమితమయ్యారు. కాగా రామసహాయం రఘురామ్‌రెడ్డి తెలుగు నటుడు వెంకటేశ్‌కు, కాంగ్రెస్ నేత, పారిశ్రామికవేత్త పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. రఘురామ్ రెడ్డి ఇద్దరు కొడుకుల్లో ఒకరికి వెంకటేశ్, మరొకరికి పొంగలేటి తమ బిడ్డలను ఇచ్చి వివాహం జరిపించారు. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలంగాణలో తొలి విజయం నమోదైంది. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి 3.5 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. సమీప ప్రత్యర్థి, భారాస అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై ఆయన విజయం సాధించారు. మరోవైపు కాంగ్రెస్‌కు చెందిన మల్లు రవి (నాగర్‌కర్నూల్), కడియం కావ్య (వరంగల్), గడ్డం వంశీకృష్ణ (పెద్దపల్లి), చామల కిరణ్ కుమార్ రెడ్డి (భువనగిరి), బలరాం నాయక్(మహబూబాబాద్), కుందురు రఘువీర్ రెడ్డి (నల్గొండ), సురేశ్ షెట్కార్(జహీరాబాద్) ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

---

# బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని దెబ్బ

- 29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
- దేశ రాజకీయాలను గమనిస్తున్న నితీశ్



**పాట్నా, జూన్4 (జనంసాక్షి) : బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెచ్‌ఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు.**

ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూ-టర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ-టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్‌లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమిలోకి తిరిగొచ్చినా ఆశ్చర్యనపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పుడు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి. కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13-14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253-254 సీట్లు వచ్చి చేరుతాయి. మరోవైపు.. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కి అటుఇటుగా స్థానాల్ని కైవసం చేసుకోవచ్చు. కాబట్టి.. ఇండియా కూటమి గెలవాలంటే, ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడబెట్టుకోవాల్సి వస్తుంది. మరి.ఫైనల్ రిజల్ట్స్ ఎలా వస్తాయో చూడాలి.

---

# ఆవులను వధించకండి..
# చట్టాలను గౌరవించండి..!

- దేశ సమైక్యత, సమగ్రత కోసం నిషేధాజ్ఞలు ఉల్లంఘించకండి
- మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు



**కరీంనగర్ జూన్ 03 (జనంసాక్షి) :** దేశంలోని చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధం విధించినపుడు, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పుడు నిబంధనలు ఉల్లంఘించకూడదని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ త్వరలో పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని, బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గో రక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

జనంసాక్షి www.janamsakshi.org
బుధవారం 05 జూన్ 2024

# పర్యావరణ నష్టం నిశ్శబ్ద సంక్షోభం

04.06.2023 నాడు యేల్ యూనివర్సిటీ ప్రకటించిన ఎన్విరాన్మెంట్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ లో మొత్తం 180 దేశాలలో మనదేశం 176వ స్థానంలో ఉంది. మొదటి స్థానం ఎస్టోనియా, చివరిగా వియత్నాం దేశాలు ఉన్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 యొక్క థీమ్ 'భూ పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువును తట్టుకోవడం' మన చుట్టూ ఉండే జీవులు, నిర్జీవులను అవి ఉండే ప్రదేశాలను కలిపి పర్యావరణం అంటారు.ఇందులో జీవులతో పాటు జీవం లేని నేల,నీరు, సూర్యున్నుంచి వచ్చే కాంతి, గాలి, వాతావరణం ప్రధాన భాగాలు.

మానవ కార్యకలాపాలు వాతావరణ వైవిధ్యాల వల్ల ఏర్పడే నేల క్షీణత, ఎడారీకరణ, కరువు అన్ని ప్రాంతాల వారిని ప్రభావితం చేసే నిశ్శబ్ద సంక్షోభం. నేల దాని స్వాభావిక లక్షణాన్ని కోల్పోవడాన్ని నేల క్షీణత అని చెప్పొచ్చు. సారవంతమైన భూమి ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా పోవడాన్ని ఎడారీకరణ అంటారు. ఒక ప్రాంతంలో ఎక్కువకాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పండవలసిన పంటలు పండకపోయే స్థితిని కరువు అని అంటారు. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కంబాట్ డెసర్టిఫికేషన్ డేటా ప్రకారం 2015 నుండి 2019 మధ్యలో ప్రపంచం ప్రతి సంవత్సరం కనీసం 100 మిలియన్ హెక్టార్ల (మి.హె) ఉత్పాదక భూమిని కోల్పోయింది. మనదేశంలో 2015 నుండి 2019 మధ్యలో 30.51 మి.హె క్షీణించింది. 2015 లో 4.42 శాతంగా ఉన్న ఇది 2019 నాటికి 9.45 శాతానికి పెరిగింది. 25 అక్టోబర్ 2023 నాటికి 25.1 కోట్ల మంది భూమి క్షీణత బారిన పడ్డారు. 2015 నుండి 2018 వరకు 85.44 కోట్ల మంది కరువు బారిన పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి అవసరమయ్యే మొత్తం సారవంతమైన భూములలో 1.6 బిలియన్ హెక్టార్లలో నేలక్షీణతకు గురై 3.2 బిలియన్ల మందిమీద ఋణాత్మక ప్రభావాన్ని చూపుతున్న కారణాన్న నేల పునరుద్ధరణ చాలా అవసరం. నేల క్షీణతకు నిలకడలేని వ్యవసాయ అటవీ పద్ధతులు, పట్టణ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి ,వెలికితీత పరిశ్రమలు కారణాలు. దీనిని నివారిస్తే 2030 నాటికి గ్లోబల్ వార్మింగ్‌ను రెండు డిగ్రీల సెల్సియస్లకు తగ్గించవచ్చు. దీని వలన ప్రతి సంవత్సరం మూడు బిలియన్ టన్నుల వాతావరణ కార్బన్‌ను నేలలోకి పంపించవచ్చు. పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి, ఆర్థికాభివృద్ధిని సృష్టించడానికి, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ఆహార సరఫరాలను మెరుగు పరచడానికి నేల పునరుద్ధరణ అవసరం. చెట్లు నాటడం, పంటమార్పిడి, నీటి నిలువ కాలువలు నిర్మించడం, సేంద్రీయ ఎరువులు, వాడడం వలన భూ పునరుద్ధరణ జరుగుతుంది. పునరుద్ధరణలో మట్టి నష్టాన్ని నివారించడం కీలకమైన భాగం.

ఇప్పటి వరకు 115 దేశాలు భూ పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాయి. ఒక మిలియన్ హెక్టార్ల నేలా మరియు అటవీ నిర్మూలనను పునరుద్ధరణ చేశారు.

మొత్తం కరువు ప్రదేశంలో విపరీతమైన కరువు గల వారు దాదాపు 12 శాతంగా ఉన్నారు. గుజరాత్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్, వాయువ్య మధ్యప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్లు ఇందులో ఉన్నాయి. తీవ్రమైన కరువు 42% విస్తరించి ఉంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, మహారాష్ట్రలోని మరాఠ్వాడా విదర్భలోని కొన్ని ప్రాంతాలున్నాయి. దాదాపు 46% పైగా మితమైన కరువు ఉంది. మధ్య ఉత్తర మధ్యప్రదేశ్, ఛోటా నాగ్‌పూర్, ఒడిషా, జమ్మూ మరియు కాశ్మీర్, మధ్య తూర్పు తమిళనాడులు ఇందులో ఉన్నాయి. అతిగా మేపడం, నిలకడలేని వ్యవసాయ పద్ధతులు వంటి కారకాలు మన ప్రపంచంలోని పొడి భూములను ఎడారులుగా మారుస్తున్నాయి. వృక్షసంపద ఉత్పాదకత క్షీణించడం, వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జీవవైవిధ్య నష్టం అనేది ఎడారీకరణ లక్షణం. ప్రపంచంలో గత దశాబ్దాలలో ఎడారీకరణ తీవ్రత గతం కంటె సుమారు 35 రెట్లు పెరిగింది. మన దేశంలో అహ్మదాబాద్లోని భారత స్పేస్ అప్లికేషన్ సెంటర్ ఎడారీకరణ, భూ సార క్షీణత అట్లాస్ను రూపొందించింది. దీని ప్రకారం దేశంలో భూసార క్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మనదేశం తన భూమిలో దాదాపు 32% క్షీణత, 25% ఎడారీకరణకు గురవుతోంది. కాలుష్యం, వ్యర్థాలు, రసాయనిక ఎరువులు పురుగుమందుల వినియోగం లాంటి పేలవమైన వ్యవసాయ పద్ధతులు ఎడారీకరణకు దారితీస్తాయి. మన దేశంలో 1988 నాటి జాతీయ అటవీ విధానం లక్ష్యంగా మొక్కలను నాటడం, అడవుల విస్తీర్ణం పెంపు ద్వారా ఎడారీకరణను ఎదుర్కొవడం జరుగుతోంది. 2021%-%22 మధ్య 18.94 మి.హెక్టార్ల అటవీ పెంపకం జరిగింది. జాతీయ తీర ప్రాంత మిషన్ ద్వారా మడ అడవులు, పగడపు దిబ్బలను పరిరక్షించుతున్నారు. మన దేశంలో ఎడారీకరణకు ప్రధాన కారకాలు ఉపాంత భూముల్లో సాగును విస్తరించడం, సరిపడని నేల, నీటి సంరక్షణ చర్యలు, ఇంటెన్సివ్ పంట విధానాలు, పేలవమైన నీటిపారుదల నిర్వహణ, భూగర్భజలాలను అతిగా వినియోగించుకోవడం. వాతావరణ మార్పు, అటవీ నిర్మూలన, అతిగా మేపడం, నిలకడలేని వ్యవసాయ పద్ధతులు వంటి కారకాలు పొడి భూములను ఎడారులుగా మారుస్తున్నాయి.



డి జె మోహన రావు
అధ్యాపకుడు
8247045230

# మోడీ గెలిచి ఓడిండు!

*ఎస్ పీఎం నరేంద్ర మోడీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి ఓడిండు! ఎన్నికల ప్రచారంలో బీజేపీ కన్నా మోడీ పేరే ప్రముఖంగా వినిపించింది! ఆయనను ఆయన తన జన్మ బయోలాజికల్ కాదు, అని తనని పరమేశ్వరుడు పంపాడు అన్నారు. తనని తాను తన అనుచరగణం తో ఈశ్వర రూపంగా చెప్పించుకునే ప్రయత్నం చేసారు. 60 కి పైగా బలమైన బీజేపీ సీట్లలో ఓటమి చవి చూసే పరిస్థితి తెచ్చుకున్నారు. మోడీ స్టైల్ అఫ్ ప్రచారంలో భాగంగా, విపక్షాల మీద దుష్ప్రచారం తప్ప ఆయన ఎక్కడ కూడ దేశం ఎదురుకుంటున్న సమస్యల మీద మాట్లాడలేదు!*

భారతదేశం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ఓటు వేశారని, మంగళవారం వచ్చిన ఫలితాలను చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది. ఇండియా కూటమికి ప్రభుత్వం ఏర్పాటుకు స్పష్టమైన మెజారిటీ రాకపోవచ్చు, కాని, ఎగ్జిట్ పోల్స్ ను త్రోసి రాజని, అవి వట్టి ఫేక్ అని ఎగ్జాక్ట్ పోల్ ఫలితాలు రుజువు చేసాయి!నిరుద్యోగులు,పీడిత, తాడిత ప్రజలు, ఉద్యోగులు, రైతులు పీఎం మోడీ కి వ్యతిరేకం గా ఓటు వేశారని అంటున్నారు.ఉత్తర్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్,బెంగాల్ రాష్ట్రాలలో వచ్చిన ఫలితాలు చాలా స్పష్టంగా విద్వేష, కుల, మత, మస్జీద్, మందిర్ రాజకీయాలను ఓటర్లు ఎలా రిజెక్ట్ చేసారో ఫలితాల్లో చాలా స్పష్టంగా కనిపించింది.అయోధ్యలో కూడ బీజేపీ ని ఓడించారు. తమిళనాడు, కేరళ లో అయితే సంపూర్ణంగా బీజేపీ ని ఓటర్లు తిరస్కరించారు.అందుకే పీఎం మోడీ రాజీనామా ను కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఢిల్లీలో రాజకీయ 'గర్మి'మొదలు అయిపోయింది!

**స్వతహాగా మెజారిటీ సాధించని బీజేపీ!**

బీజేపీ స్వతహా గా 400 సీట్లు పార్ అంటూ ప్రచారం చేసుకున్నప్పటికి, బీజేపీ తన ఎన్డిఏ పక్షాల సహకారం లేకుండా కేంద్రంలో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉండడం పీఎం మోడీకి, ఒక రకంగా ఆయన తానా షాహీ గిరికి, తన 'నేనే' అనే అహంకారానికి ఒక దెబ్బ అనక తప్పదు. ఏపీ లో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, ఇటు బీహార్ సీఎం నితీష్ కుమార్ ల మద్దతు పీఎం మోడీకి కీలకం అయిపోయింది, అంటే అతిషయోక్తి కాదు! యూపీలో బీజేపీకి ఊహించని దెబ్బ తగిలింది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాద్ కరిష్మ పని చేయలేదు. మొదటి రెండు రౌండ్స్ లో పీఎం మోడీ కూడ బనారస్ (వారణాసి)లో తన సమీప అభ్యర్థి కన్నా వెనుక బడి, అనంతరం పై చేయి సాధించడం కూడ మోడీకి పెద్ద ఝట్కా అనక తప్పదు. పీఎం మంత్రి వర్గంలో మంత్రి స్మితి ఇరానీ, అమేథి లో కాంగ్రెస్ అభ్యర్థి మీద విజయం సాధించడం, మరో మంత్రి, నలుగురు రైతుల ను తన కుమారుడితో ఢీ కొట్టి, తొక్కి చంపించిన మంత్రి అజయ్ తేని,వెనుక బడి పోయారు.కుస్తీ బిడ్డల లైంగిక వేధింపులకు కారణం అయిన ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు పోటీ చేస్తున్నాడు.కర్ణాటకలో హాసన్ నియోజకవర్గం లో వేలాది మహిళల పై లైంగిక దాడులు చేసిన ఎంపీ ప్రజ్వల్ రేవన్నను కూడ ఓటర్లు మట్టి కరిపించనున్నారు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

**మోడీ కన్నా, రాహుల్ కే మెజారిటీ!**

రాయబరేలి, వాయినాడ్ లనుంచి పోటీచేసిన రాహుల్ గాంధీ మూడు లక్షల ఓట్ల కన్నా, రెండు నియోజకవర్గం లలో అధిక్యంలో ఉన్నారు. ఇది కూడ పీఎం మోడీకి మింగుడు పడని విషయంగా పేర్కొనవచ్చు. రాహుల్ కన్నా మోడీ కి మెజారిటీ తక్కువే వచ్చే పరిస్థితి ఉన్నది

**గడ్కరీ కి పీఎం అయ్యే అవకాశం!**

నాగపూర్ నుంచి విజయం సాధించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని బీజేపీ పక్ష నేతగా ఎంపిక చేస్తారనే ప్రచారం జరుగుతుంది. గడ్కరి ఎన్డిఏ నుంచి పీఎం కావచ్చు అంటున్నారు. మరో వైపు బీజేపీ లో చాలా మంది బీజేపీ లోని, బీజేపీ కూటమి లోని అభ్యర్థుల ను మట్టి కరిపించారు.మోడీ చరిష్మా మునుపటి వలే, లేదు అని, ఆయన ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒక వర్గం ప్రజలను టార్గెట్ చేసి మాట్లాడిన తీరు, పైన బీజేపీ వర్గాలలోనూ,



ఫలితాలు వస్తున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ వర్గాల్లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగినట్లు చెబుతున్నారు.

**బాబు చక్రం తిప్పే అవకాశం!**

అటు ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు మళ్ళీ సీఎం కానున్నారు. కేంద్రం లోనూ ఎంపీ సీట్ల తో చక్రం తిప్పే అవకాశం లేకపోలేదు!ప్రభుత్వం ఎవరు ఏర్పాటు చేస్తారు, అనే విషయం పక్కన బెడితే బీజేపీ కి, ముఖ్యంగా నరేంద్ర మోడీ కి,హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి లంటూ ప్రజలను విడదీసి మాట్లాడడం, కాంగ్రెస్ గెలిస్తే హిందూ మహిళల తాళి బొట్లు లాక్కుని ముస్లింలకు ఇస్తారని, ఇచ్చేస్తారు అని మాట్లాడిన, విద్వేషపు, మాటలను ఓటర్లు చాలా చోట్ల చీదరించుకున్నారు.తిరస్కరించారు. ఒక్క సారి యూపీ ఫలితాలను పరిశీలిస్తే, మోడీ, అమిత్ షా ల మాటలను ఓటర్లు ఎంత సీరియస్ గా తీసుకున్నారో స్పష్టం అవుతుంది! మొత్తానికి ఈ ఎన్నికల ఫలితాలు మోడీ లాంటి తానా షాహీ లకు లౌకిక భారతదేశం ఓటర్లు గుణపాఠం చెప్పారని, పేర్కొనక తప్పదు.! ప్రభుత్వం ఎవరు ఏర్పాటు చేసినా, ఒంటరిగా ఏర్పాటు చేసేంత శక్తి బీజేపీ కి, కాంగ్రెస్ కు లేదు! కాబట్టి విపక్షం ను గతంలో, అంటే గత పది ఏండ్లలో మాదిరి నిర్లక్ష్యం చేసే అవకాశం ఉండదు! తానా షాహిగిరికి అవకాశం ఉండదు! ఆ మేరకు సంతోషం! పేదోడు తల్చుకుంటే ఏమైనా చేయగలడు, అనేది ఈ ఎన్నికల్లో నిరూపణ,అయ్యింది! మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డు ను అదిగమించాలని, మోడీ చేసిన ప్రయత్నం లో విఫలం అయ్యారు!అనిపిస్తున్నది!

# పర్యావరణాన్ని కాపాడుకోవాలి

*ప్రపంచమంతా యాంత్రిక జీవితంలో ముందుకు వెళుతున్న సందర్భంలో సంఘటిత అంశం అయినటువంటి వాతావరణాన్ని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నది. కానీ మనం ఎంత వరకూ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ ఓజోన్ పొర వల్ల భవిష్యత్తులో జరిగే ప్రభావాల ఫలితం ప్రతి ఒక్కరికి కూలంకుషంగా తెలియాల్సిన అవసరం ఉన్నది. ఎందుకనగా రేపటికి రూపం కావాలి. ప్రతి సంవత్సరం జూన్ 5 న, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవడానికి నిర్ణయించడం అయినది. ప్రపంచవ్యాప్తంగా కేవలం వేడుకగా కాకుండా ఆచరించాల్సిన పనికి మొదటి మెట్టుగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఒక సందేశాపూర్వకంగా నిర్ణయించబడినది. ఐక్యరాజ్యసమితిచే స్థాపించబడిన, ప్రపంచ పర్యావరణ దినోత్సవం మనం ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్ల గురించి అవగాహన పెంచడానికి మరియు పరిష్కారాలను కనుగొనడానికి మనల్ని ప్రేరేపించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది.*

1972లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ద్వారా స్థాపించబడిన చరిత్ర, ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి మరియు ప్రపంచ ఆచరించడానికి, ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమంగా భావించాలి. 1972లో స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో జరిగిన ఒక సమావేశం,కొన్ని ముఖ్యమైన విషయాలు చర్చించబడ్డాయి. ప్రతి సంవత్సరం కాలుష్యం, వన్యప్రాణుల వ్యాపారం మరియు స్థిరమైన




వినియోగాన్ని పరిష్కరించే నిర్దిష్టమైన దిశగా దృష్టి పెడుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం "భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువును తట్టుకునే శక్తి", మన భవిష్యత్తు. కోసం పునరుద్ధరణ" అనే నినాదంతో కొనసాగుతుంది. భూమి క్షీణత, ఎడారీకరణ మరియు కరువు మన గ్రహం యొక్క ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా ఉన్నాయి. ఈ పరస్పర అనుసంధాన సమస్యలు ఆహార భద్రత, జీవవైవిధ్యంపై ప్రభావం చూపుతాయి. మరియు వాతావరణ మార్పులకు దోహదం చేస్తాయి. ఎడారీకరణ, సారవంతమైన భూమి ఎడారిగా మారే ప్రక్రియ, ప్రపంచవ్యాప్తంగా బిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. కరువులు, అసాధారణంగా పొడి వాతావరణం ఉన్న కాలాలు, వాతావరణ మార్పుల కారణంగా మరింత తరచుగా మరియు తీవ్రంగా మారుతున్నాయి, మన పర్యావరణ వ్యవస్థలను మరింత ఒత్తిడికి గురిచేస్తున్నాయి.

మరి రేపటి ప్రపంచ మనుగడ కోసం మనమే బాధ్యత తీసుకోవాలి. భావితరాలు సురక్షితంగా ఉండాలి అంటే ఇప్పటి నుండే ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటేనే రేపటికి రూపం ఉంటుందని భావించాలి. నేటి కాలంలో హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి లాంటి మహా నగరాలలో ఎంత కాలుష్యం ఉంటుందో మరొక్కసారి మీకు తెలియజేయడం అవసరం లేదు. కానీ వాటితో పాటుగా నేడు చిన్న చిన్న పట్టణాల తో పాటుగా ప్రతీ గ్రామాల తో సహా కాలుష్యం తో కూడుకొని పర్యావరణాన్ని, వాతావరణాన్ని కాలుష్యం చేయుచున్న విషయం కూడా మీకు తెలిసినదే.. ఎందుకు మీకు ప్రత్యక్ష సాక్ష్యం గా చెప్పాలి అంటే ఒకప్పుడు ఒక ఇంటికి ఒక వాహనం మాత్రమే ఉండేది కానీ ఇప్పుడు ఒక్కొక్క ఇంటికి దాదాపుగా రెండు రెండు వాహనాలు ఉంటున్నాయి. ఆ వాహనాలతో చాలా పెద్ద మొత్తంలో కాలుష్యం ఏర్పడుతుంది. ఇప్పుడిప్పుడే భారతదేశంలో నిబంధనలతో కూడిన వాహనాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఇది ఇలాగే కొనసాగుతూ ఉంటే మనం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుంది. భావితరాలకు బాసటగా కూడా మనమే నిలుస్తాం. మరి భావి తరాల ను కాపాడుకోవాల్సి ఉంది మనమే కదా....!! ఒక్కసారి ఆలోచించండి...!! ఇది ఎవరి బాధ్యతో కాదు. మనందరి బాధ్యత మన అందరి సమిష్టి కృషి వల్లనే ఇది సాధ్యం అవుతుంది. ఇట్టి అంశంపై ప్రపంచం మొత్తంలో ఎన్నో సెమినార్లు, ఎన్నో సమావేశాలు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. మన వంతుగా మన బాధ్యతను నిర్వహిద్దాం.. కాలుష్యరహిత వాతావరణాన్ని భావితరాలకు నిర్మించుకుందాం.

**(జూన్ 5 పర్యావరణ దినోత్సవ సందర్భంగా..)**



డా. చిటికెన కిరణ్ కుమార్
రచయిత, విమర్శకులు
9490841284

# పచ్చని చెట్లు -ప్రగతికి మెట్లు

మీ పరిసరాల్లో పచ్చగా పెరుగుతున్న ఒక మొక్కను
మీ ఆవరణలో విశాలం అయిన కొమ్మల్లున్న ఒక చెట్టును
నేను మీకు ఆప్త బంధువును,ప్రానమిత్రుడుని
నేను మీకు జీవనాధారం గా నిలిచి ఉంటాను
నా లేలేత కొమ్మల్లో విరబూసిన పువ్వులే
మీ జడలలో అందంగా విరభూస్తాయి.
నా చిగురుటాకులే మీ వాకిట
మంగళ తోరణాలు గా అలంకరించబడి వుంటాయి.
నా పళ్ళు మీకు ఫలహారం అవుతాయి.
నా కాయలు మీకు ఆహార మవుతాయి.
మీరు విశ్రాంతి తీసుకునే కుర్చీలు,బెంచీలు
తయారయ్యేవి నా చెక్కల తోనే.
మీరు కునుకు తీసే మంచం చేసేది
నా ముదురు కాండం తోనే
మీరు పీల్చే ప్రాణవాయువు కూడా
చివరకు మిమ్ములను చితిలో నిప్పు పెట్టేది నా నుండి వచ్చిన ఎండు కట్టెలతోనే
మీకు మేము జీవితాంతం తోడుగా ఉంటున్నాము.
పంట పొలాలను గృహాలుగా మార్చ కండి.
మీ చుట్టూ పచ్చటి మొక్కలను పెంచండీ.
పర్యావరణం ను పరిరక్షించానికి ప్రయత్నం చేయండి. వృక్షో రక్షతి రక్షిత

**(జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా)**



కామిడి సతీష్‌రెడ్డి,
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# ఋతురాగాలు!

యుగాల నుండి నీవు వస్తూ వస్తూ
హరిత చైతన్యాన్ని తెస్తూ
అవని మొత్తాన్ని నింపేస్తూ వెళుతుంటావ్
నీవు వస్తే చాలు దారులన్నీ ఏరులై
చిన్ననాటి జ్ఞాపకాలు కాగితప్పడవలై
నీటి ఆకాశంలో ఎగిరే గాలిపటాలవుతాయి
నీ రాక చూసి తలంటుపోసుకున్న ప్రకృతి
పచ్చ చీరను కట్టుకొని
పరిమళించే పుష్పాలన్నీ ధరిస్తుంది నీకై
నీ రాకకై ఎడారులన్నీ ఆత్రంగా
ఎదురు చూస్తూ ఉంటాయి.
ఎండమావుల దండయాత్రతో
ఒయాసిస్సులు నిండుకోవాలని
నీ రాకతో కరువు కన్నీళ్లన్నీ
ఆనందభాష్పాలయి పరవశిస్తాయి
ఆకలి చీకటిని తుడిపేసే నీటి దారలు
వెలుతురు దీపం వెలిగించే
ఇంధన జ్యోతులు వాన చినుకులే కదా
కాల్చేస్తున్న కరువును ఆర్పేసి
కనుచూపు మేర లేకుండా తరిమేసి
ఎండమావులు లేని
ఎడారులను పూల జలతారుల్లా మార్చేసే
నీ ఆగమనం ఆగామి వసంతమై అలరారుతుంది
అవని మొత్తం పైన
నల్లటి మేఘాల నుండి జారే
తెల్లని దారల్తో ధరణి పై కురిసే
ధాతకి కుసుమాల వలె
ధరిత్రి ని పునీతం చేస్తూనే ఉంటావు
ఆకాశమే రంగు రంగుల రంగవల్లుల
ఇంద్రధనస్సులు వేసి
నీకు స్వాగతం పలుకుతుంటుంటే
ఎంత గర్వంగా ఉప్పొంగుతూ
నదుల్లో సవ్వడి చేస్తుంటావ్
కెరటాలను సృష్టిస్తూ
చిటపట రాలే చినుకులు
హృదయాల్లోని చీకటి మైదానాల్లో
వెలుగు దీపాలై ప్రభవిస్తుంటే
బ్రతుకు బాటకు దారి చూపే
కంచు కాగడాలవుతాయి
పచ్చని పంట పొలాల్లో సంచరిస్తూ
ధాన్య లక్ష్మల్ని రాశులుగా పోసేస్తూ
ఫలితమేది ఆశించకుండానే
సెలవంటూ వెళ్లిపోతావు ..
సెలయేళ్ళు సృష్టించి చిట్టిచేపల్లి పుట్టించి
చిన్నారుల కళ్ళల్లో ఆనందాన్ని ఒలికిస్తావ్
నిదుకున్న నదుల్లో సాగే పడవలో
ప్రణయ జంటల ప్రేమ యానాలకి
నీవు ఒక సారధి వి అవుతావు
వారధివై గమ్యాన్ని చేరుస్తావ్
మానవాళినే రక్షించే మహత్తర ఔషధాన్ని
పుడమిని కిచ్చి బ్రతికిస్తూనే ఉంటావు
దాహం తీర్చేస్తూ ద్రోహిని సైతం క్షమించేస్తావు
కసాయి మనిషి చేసే ప్రకృతి విధ్వంసానికి
ప్రతీకారం తీర్చుకోకుండా
చల్లని జల్లుల వరాల్ని కురిపిస్తూ ఉంటావు
ఎంత గొప్ప మానవత నీది
అప్పుడప్పుడు మానవ విధ్వంస
అనాగరిక నైజానికి
చురకలు వేస్తూ, వరదలై
ఆవాసాల్ని తుడిచేస్తావ్
నివాసాలని చెరిపేస్తావ్
హెచ్చరికలను మచ్చుకైనా
మనిషి గమనించకపోతే
సునామీల సుడిగుండాలతో
నగరాలన్నీ స్మశానాలు మారకముందే
మనిషికి మేల్కోవాలి
సహనానికి హద్దుంటుంది
సరి హద్దులు దాటితే
హననానికి సిద్ధమవుతోంది
ప్రకృతి మానవాళికి శ్రీరామరక్ష
దాన్ని రక్షించకుంటే తప్పదు మనకు శిక్ష

- డా. సింహాచలం లక్ష్మణ్ స్వామి
హైదరాబాద్,
99082 89830

# ఆంధ్రా తీర్పు మలుపులో తెలంగాణనేత పాత్ర!

పొరుగు తెలుగు రాష్ట్రం ఆంధ్రాలో 2019తో పోల్చితే ఫలితం కంప్లీట్ రివర్స్ కొట్టింది. అపుడు వైసీపీకి వన్ సైడ్ ఉప్పొంగినట్టే నేడు టీడీపీ లీడ్ చేస్తున్న ఎన్డీయే కూటమికి పోటెత్తింది. నాడు ఒక్క ఛాన్స్ అనే జగన్ ప్లీజింగ్ అప్పియరెన్స్ నినాదానికి ఏపీ జనాలు ముగ్ధులయ్యారు. ఇపుడు 2024 తీర్పులో ఎక్ దం టీడీపీ దిక్కు షిఫ్ట్ అవడానికి కారణాల అన్వేషణ జోరైంది. జాతీయ, ప్రాంతీయ మీడియా, విశ్లేషకులు, తటస్థులు, పొలిటికల్ పండి తులు ఓవరాల్ గా మేధావుల బుర్రకు పదునెక్కింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అయిదేళ్ల క్రితం ఏకపక్షంగా "ఫ్యాన్స్" అయినట్టే, బాబు ఈజ్ బ్యాక్ కోసం గంప గుత్తగా సైకిలిస్టులవడంపై శోధన జరుగుతోంది.

గత జగన్ ప్రభుత్వ ప్రభం"జనం" తాజాగా తెలుగుదేశం అలయెన్స్ బలగం అవడానికి చర్చకు వస్తోన్న ముఖ్య కారణాల్లో ఒకటి. చంద్రబాబునాయుడు అరెస్టు. కడపటి ఏడాది సెప్టెంబరులో రాజమహేంద్రవరం జైలులో 52 రోజులు మగ్గారు. సుదీర్ఘమైన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో, సీఎంగా 14 ఏళ్ళు, ఎల్.వో.పి.గా అంతకుమించి విశేషానుభవంగల బాబును ఒక్క ఉదుటున జగన్ సర్కారు జైలుకు పంపింది. ఆంధ్రా పబ్లిక్ కు ఈ పరిణామం జీర్ణించుకోలేనిదే అయింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై యువత సహా వివిధ వర్గాల్లో గట్టి వ్యతిరేకతకు బీజం పడింది మాత్రం బాబు అరెస్టు కూడా అని విదితం అవుతోంది. ఇపుడు 75వ పడిలో ఉన్న చంద్రబాబు పట్ల పాలక పక్షం కర్కశంగా ప్రవర్తించిందనే భావన నెలకొంది. సరిగ్గా ఇదే అంశం ఆంధ్రా తీర్పులో మలుపు తీసుకుందనే కోణం స్ఫురణకు వస్తోంది. అయ్యో పాపం అనే సానుభూతి జనం మదిలో బాగా నాటుకు పోయింది.

టీడీపీ జాతీయ అధ్యక్షులు, అంతటి సీనియర్ నేతను జగన్ సర్కారు జైలు బాట పట్టించిన "స్కిల్" కేసు వాహకమై ఏకంగా ఏపీలో బాబు/బాస్ ఈజ్ బ్యాక్ గా కూటమి ప్రభుత్వం రీ ఎంట్రీకి అడుగులు పడ్డది ఎక్కడ? ఆ వివాదం మూలాలు ఏమిటి? అనే కీలక విషయానికి పోతే మనకు ఓ తెలంగాణ "తమ్ముడు" యాదికి వస్తాడు. ఆయనే ఇల్లెందుల రమేశ్ గుప్తా. సిద్దిపేట జిల్లా దుబ్బాక సెగ్మెంట్ లోని గొడుగుపల్లి వాస్తవ్యుడు. టీడీపీ పుట్టిన 1982 నుంచి ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. గతంలో సర్పంచ్ గా చేసిన రమేశ్ ప్రస్తుతం టీడీపీ మెదక్ పార్లమెంటు బాధ్యులు, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో టిడిపి పూర్తిగా బలహీనపడినప్పటికీ తాను మాత్రం బాబును వీడలేదు. "దేశం" సారథి అప్పట్లో వస్తున్నా మీకోసం పాదయాత్ర సందర్భంలో మెదక్ ఏరియాలో దారి పొడవునా హోర్డింగులతో బాబు దృష్టిలో రమేశ్ ఇంకా పడ్డారు. ఆపై 2014లో విభజిత రాష్ట్రం ఏపీకి ముఖ్యమంత్రి అయిన బాబును కలిసే యాక్సెస్ రమేశ్ కు ఉండింది. ఏపీలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు కోసం ఆ చనువుతోనే రెండు కంపెనీల ప్రతిని ధులను చంద్ర బాబు సీఎం అయ్యాక 3 నెలలకు రమేశ్ పరిచయం చేశారని టాక్.



ఏపీ సచివాలయంలో 22 ఆగస్టు 2014న రమేశ్ ప్రమేయంతోనే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోసం తొలి మీటింగ్ నిర్వహించారు. తదుపరి ప్రాసెస్ లో రూ.240 కోట్ల అవకతవకలు జరిగాయనే అభియోగాలతో సీఐడీ చంద్రబాబును అరెస్టు చేసింది. బాబు అరెస్టును టీడీపీ తెలంగాణ నేతగా రమేశ్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ జగన్ సర్కారుకు పోగాలమని శపించారు. జైలులో బాబును పరామర్శించిన పవన్ కల్యాణ్ గేటు దాటిన చోటే టీడీపీతో పొత్తుకు గేట్లు తెరిచారు. అదే పుష్ తో బీజేపీ కూడా జత కట్టింది. "సెంట్రల్" అండదండలు అందాయి. బాబు పట్ల ఆదరణకు ఇటువంటి కదలికలు, అనుకూలతలు కలిసొచ్చాయి. హైకోర్టులో మధ్యంతర బెయిలు ఉపశమనంతో బాబు బయటకు వచ్చాక జనం మధ్యలోనే ఉండిపోయారు. కానీ ఎన్నికల ప్రచారంలో ఎక్కడా తన అరెస్టు గురించి బాబు ప్రస్తావించలేదు. అలాగే జగన్ కూడా ఆ ఊసెత్తలేదు. వీరిద్దరూ ఎవరికి వారు లాభనష్టాల బేరీజు మేరకే ఆ అంశానికి చోటు ఇవ్వకపోవచ్చు. జగన్ సర్కారు కక్ష సాధింపుగానే బాబుపై జనానికి జాలి వేయడమూ అనూహ్య ఫలితాలకు నేపథ్యమైంది. జైలు నుంచి విడుదల అయ్యాక మొదలు మే 31 వరకు మూణ్ణాలుగు సార్లు బాబును రమేశ్ కలిశారు. ఎపుడు కలిసినా "డోంట్ వర్రీ రమేశ్" అని బాబు ధైర్యం చెప్తూ, భుజం తట్టారట. సామాజికంగా రమేశ్ ఇబ్బంది పడ్డాడని తనకు తానే గ్రహించి బాబు అనునయించారని వినవస్తోంది. పార్టీ తెలంగాణ లీడరుగా రమేశ్ కు తగిన గుర్తింపు ఇచ్చేందుకు చంద్రబాబు ఆసక్తిగా ఉన్నారు.

"ఇది కౌరవ సభ. మళ్లీ ముఖ్యమంత్రిగానే గౌరవ సభకు వస్తా.." అని చాణక్య శపథం వలే చంద్రబాబు నాయుడు శపథం నెరవేరడంలో స్కిల్ అరెస్టు రాజకీయ లబ్ధి చేకూర్చి తీరింది. అదే సమయంలో వైసీపీ సర్కారును అదే స్కిల్ కేసు కిల్ చేసి ఉంటుంది. ఇంతటి ట్విస్టుకు మూల కారణంగా భావించే రమేశ్‌ను అత్యంత ప్రతిష్టాత్మ కమైన టీటీడీ బోర్డు మెంబరుగా నియమించే అవకాశాలు ఉన్నాయట!

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384



# నైతిక విజయం కాంగ్రెస్ దే..!

- కాంగ్రెస్‌కి ఓటేసిన ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటా
- నీలం మధు

**పటాన్చెరువు జూన్ 4(జనంసాక్షి)**

మెదక్ పార్లమెంటు ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి చెందిన నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని ఆ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఫలితాలు అనంతరం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశారని ఆరోపించారు. రెండు పార్టీల అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే ఓర్వలేక కుట్రలు పన్నారన్నారు. అయినా



ప్రజలు ఆ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ తనకు నైతిక విజయం అందించేలా ఓట్లను వేశారన్నారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు నుంచి తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తనను కుటుంబ సభ్యుడిలా ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఓడినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

# మల్కాజ్గిరి గడ్డ ఈటల అడ్డ

**ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ఈటల గెలుపుతో అంబరాన్ని అంటిన సంబరాలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (జనం సాక్షి)**

మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు తో మల్కాజిగిరి అభివృద్ధి దిశగా మారుతు ందని, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిజెపి గెలుపుకై అహర్నిశలు కష్టపడ్డ, కార్యకర్తలకు, మల్కాజిగిరిలో ధర్మం వైపు నిలబడి, ఓటు వేసిన ఓటర్ మహాశయులకు వైయస్సార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రసాద్ హాస్పిటల్స్‌లో వృద్ధుడి గుండె కవాటానికి చికిత్స

**ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ప్రక్రియలో చికిత్స విజయవంతం**




**హైదరాబాద్, జూన్ 04 (జనం సాక్షి):**

గుండె జబ్బుతో బాధపడుతున్న 79 ఏళ్ల వృద్ధుడికి ప్రసాద్ హాస్పిటల్స్‌లో ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టీఏవీఐ) ప్రక్రియలో విజయవంతంగా చికిత్స చేశారు. ఈ రోగికి అత్యవసరంగా గుండె వాల్వ్ చికిత్స అవసరం. ఇటువంటి వారికి సాధారణంగా బైపాస్ సర్జరీ చేస్తారు. అయితే, రోగి వయస్సు పరిగణలోకి తీసుకుంటే ఇది ప్రమాదకరం. అందుకే ప్రసాద్ హాస్పిటల్‌లోని కార్డియాలజిస్టు వైద్యులు సంపత్, సాయి కృష్ణతో కూడిన బృందం వాల్వ్ ను చికిత్స చేయడానికి మినిమల్లీ ఇన్వాసివ్, పేషెంట్ ఫ్రెండ్లీ అయిన టీఏవీఐ విధానాన్ని ఉపయోగించారు. ఈ విధానంలో విజయవంతంగా చికిత్స చేశారు. దీంతో బైపాస్ సర్జరీని నివారించగలిగారు. చికిత్స అనంతరం రోగి కోలుకుంటున్నారు. రెండు రోజులలో డిశ్చార్జ్ చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుమా ప్రసాద్ మాట్లాడుతూ ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ అనేది శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయం అన్నారు. ఇది తక్కువ ప్రమాదకరమన్నారు. రోగి మెలకువగా ఉన్నప్పుడు చేయడం, పెద్ద కోతలు లేకుండా చేయడం దీని ప్రత్యేకత అన్నారు. ఈ చికిత్స విధానంలో త్వరగా కోలుకుంటారని చెప్పారు. చాలా మంది రోగులు రెండు రోజుల్లో తిరిగి వెళ్లిపోవడం ఈ ప్రక్రియలో సాధ్యమన్నారు. హైదరాబాద్‌లో ప్రసాద్ హాస్పిటల్స్ అతి తక్కువ ఖర్చుతో ప్రీమియం హెల్త్‌కేర్‌ను అందించే నాలుగు ఆసుపత్రుల నెట్‌వర్క్ అన్నారు. ఇది వేగంగా విస్తరిస్తుందని తెలిపారు.

# ముఖాముఖి పోటీలో పోరాడి గెలిచిన బిజెపి అభ్యర్థి డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ముఖాముఖి పోటీలో పోరాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన సొంత జిల్లా మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ప్రత్యర్థి అయినా కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డిపై 4,500 స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. మొదటి రౌండ్ నుండి నువ్వా నేనా అన్నట్లు పోటాపోటీగా ఓట్లు ఉన్నప్పటికీ, బిజెపికి మొదటి నుండి ఒకటి రెండు రౌండ్లు మినహా అన్ని రౌండ్లలో స్వల్ప ఓట్ల తేడాతో బిజెపి ఆదిక్యంలో కొనసాగింది. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 1683709 ఓట్లు ఉండగా 1221748 ఓట్లు పోలయ్యాయి. మొత్తం ఈ కౌంటింగ్‌లో 21 రౌండ్‌లలో బిజెపి అభ్యర్థి డీకే అరుణకు 510747 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి జిల్లా వంశీచంద్ రెడ్డికి 506247 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశి చంద్ రెడ్డి పై బిజెపి అభ్యర్థి




డీకే అరుణ 4500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో మహబూబ్ నగర్, దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో బిజెపికి మెజారిటీ రాగా, కాంగ్రెస్‌కు కొడంగల్, షాద్నగర్, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో మెజార్టీ ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లలో సైతం బిజెపికి మెజార్టీ కనిపించింది. బి ఆర్ఎస్ అభ్యర్థి 154792 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు. మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం నుండి గెలుపొందిన బిజెపి అభ్యర్థి డీకే అరుణకు ఎన్నికల పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కాంగ్రెస్ కు మరో ఎదురు దెబ్బ ఇటీవల జరిగిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఇది మొదటి పరాజయం కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహబూబ్ నగర్ లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డిపై బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపొందడం కాంగ్రెస్‌కు రెండవ ఎదురుదెబ్బగా చెప్పవచ్చు

## ఈటల గెలుపు బిజెపి నాయకులు సంబరాలు



**మల్కాజిగిరి, జూన్ 4 (జనం సాక్షి)**

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి డివిజన్ నాయకులతో కలిసి వినాయక్ నగర్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఓబీసీ జిల్ల అధ్యక్షులు మంగెష్, నవీన్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారీ, నరేందర్, శివ, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓం ట్రేడింగ్ కంపెనీ దుకాణం ఎదుట రైతుల రాస్తారోకో



### వ్యవసాయ అధికారుల జోక్యంతో ధర్నా విరమించిన రైతులు

**కోడంగల్ జూన్ 04(జనం సాక్షి):**

విజయదుర్గ వరి విత్తన కంపెనీ రైతులను నిండా ముంచేసింది. గత ఏడాది యాసంగి పంటకు అధిక దిగుబడి ఆశపడ్డ అన్నదాతలను ఓం ట్రేడింగ్ కంపెనీ యజమాని ఆనంద్ అధిక దిగుబడి వస్తుందని ఎకరాకు 50 క్వింటాళ్ల వరకు విజయదుర్గ కంపెనీ వరి దిగుబడి ఇస్తుందని 10 కిలోల వరి బస్తా వెయ్యి రూపాయల చొప్పున ఇవ్వడమే కాకుండా పంట చేతికి వచ్చేవరకు తమ మందులను వాడాలనే నిబంధనతో 8500 రూపాయలకు రైతులకు అంటగట్టారు. ఆశించిన రైతులు విజయదుర్గ వరి విత్తనాలను కొనుగోలు చేసి పంట ఏస్తే ఎప్పుడు వచ్చే దిగుబడి కన్నా దిగుబడి తగ్గడంతో ఆగ్రహించిన రైతులు కోడంగల్‌లోని ఓం ట్రేడింగ్ కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఓం ట్రేడింగ్ కంపెనీ యజమానికి అనేకమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతోనే ధర్నాకు పూనుకున్నామన్నారు. వ్యవసాయ అధికారులు శంకర్ రాథోడ్ ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని అక్కడకు చేరుకొని ఓం ట్రేడింగ్ కంపెనీ యజమాని ఆనంద్‌తో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజులు రైతులకు విజయదుర్గ కంపెనీ యజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా చూస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. వ్యవసాయ శాఖ అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపి విజయదుర్గ వరి కంపెనీపై చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.



## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపుకు అనూహ్య స్పందన

**ఎల్బీనగర్, జూన్ 4(జనం సాక్షి)**


దిల్సుఖ్నగర్ మున్నూరు కాపు వెల్ఫేర్ సంఘం, లయన్స్ క్లబ్ కొత్తపేట, తెలంగాణ తలసీమియా సిక్సెల్ సొసైటీ ఆర్గనైజ్డ్ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో సుమారు 40 మంది బ్లడ్ డోనార్స్ పాల్గొని తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుట్టం పురుషోత్తమరావు, రెడ్డి సంఘం ప్రెసిడెంట్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, బండ సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పులిపాటి త్రివేది. వరుణ్ బొగారపు హాజరై బ్లడ్ డొనేషన్ క్యాంప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్క రమేష్, మున్నూరు కాపు సంఘం సెక్రటరీ చక్రం నాగరాజు, క్రాంతి కుమార్, తిరుమల రెడ్డి, నరేందర్ రెడ్డి, క్యాంపు ఆర్గనైజర్ తోట రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్, లయన్ డా బి విజయ రంగా జోన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ లోక్ అదాలత్ పోస్టర్ ఆవిష్కరణ

**కాప్రా, జూన్ 4 (జనం సాక్షి)**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జడ్జి వి బాల భాస్కరరావు, సీనియర్ సివిల్ జడ్జి డి కిరణ్ కుమార్ లు మంగళవారం కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈనెల 8 ఆదివారం రోజు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రదర్శించాలని జడ్జీలు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జిల్లా పోలీస్ శాఖ అధికారులు, కానిస్టేబుల్స్, అనుసంధాన అధికారి పి నరసింహ రెడ్డి, డేవిడ్ రాజు పాల్గొన్నారు.



## నాలుగు దశాబ్దాల కల సహకారమైన వేల

**భారీ మెజారితో కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు**

**తాండూరు బిజెపి శ్రేణుల సంబరాలు**

**బిజెపి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్**

**తాండూరు జూన్ 4(జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో నాలుగు దశాబ్దాల కళాశాకరమైందని బిజెపి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా తాండూర్ పట్టణం ఇందిరా చౌక్‌లో పట్టణ బిజెపి శ్రేణుల సమక్షంలో టపాకులు పెలుస్తు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ రమేష్ కుమార్ మాట్లాడుతూ చిరకాలపు కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మొదటి రౌండ్‌లోనే ఆదిక్యం కొనసాగించాలని తెలిపారు. తన ప్రత్యర్థి పై భారీ మెజార్టీ ఒక్క లక్ష 74 వేల 999 సాధించి ఘన విజయం సాధించాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరారు. ఆదరించి ఆశీర్వదించినందుకు గాను నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారిన అభ్యర్థులను తిరస్కరించిన ఓటర్లు

- నిర్లక్ష్యం వల్లే భాజపా ద్వితీయ స్థానం
- స్వయంకృతాపరాదంతో బిఆర్ఎస్ తృతీయ స్థానం

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 4(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీలు మారి అభ్యర్థులుగా బరిలో నిలిచి అదృష్టాన్ని పరీక్షించుకున్న ఇరువురు అభ్యర్థులను పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు తమ ఓటు ద్వారా తిరస్కరించారు. ఆ ఇరువురి అభ్యర్థులకు ఈ ఫలితాలలో నిరాశే మిగిలింది. పార్లమెంటు ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానం నుండి బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. బిజెపి నుంచి పోటీ చేసిన పోతుగంటి భరత్ ప్రసాద్ బిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరి తండ్రి పోతుగంటి రాములు ఎంపీగా ఉండడంతో విజయం సాధిస్తారని ధీమాతో 2019 ఎన్నికల్లో ఓడిపోయినా ఇప్పటివరకు పార్లమెంటు ఇంచార్జీగా ఉన్న బిజెపి రాష్ట్ర నాయకత్వంలో పనిచేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న బంగారు శృతిని కాదని జాతీయ నాయకత్వం భరత్ ప్రసాద్‌కు టికెట్ కేటాయించారు. అయినప్పటికీ విజయం సాధించక బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ద్వితీయ స్థానానికి పరిమితం కావడం బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తృతీయ స్థానానికి



పరిమితమయ్యారు. ఒకవైపు ప్రధాని నరేంద్ర మోడీ హవా కొనసాగుతూ ఉండడం జాతీయ నాయకత్వం కూడా పార్లమెంటు స్థానంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఇటీవల జరిగిన పోలింగ్ లలో భారీగా క్రాస్ ఓటింగ్ జరగడంతో బిజెపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసినప్పటికీ బిజెపి అభ్యర్థి తో పాటు పలువురు ముఖ్య నేతలు నిర్లక్ష్యం వహించడం వల్లే ఆ పార్టీ ద్వితీయ స్థానానికి పరిమితమైందని విమర్శలు వినిపిస్తున్నాయి. 2019 ఎన్నికలలో ప్రస్తుత బీజేపీ అభ్యర్థి తండ్రి పోతుగంటి రాములు కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి పై 1,89,748 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించారు ఒకవైపు బిజెపి చరిష్మా, తండ్రి గత ఆదిక్యం కలిసి వస్తుందని గ్రామస్థాయి నాయకుల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ఆశించినప్పటికీ ఫలితం నిరాశంకంగా మారడంతో కార్యకర్తల్లో బాధ వ్యక్తం అయింది. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో ఆధిక్యం సాధిస్తూ భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని భావించిన నాయకులలో నిరాశ నెలకొంది మరోవైపు కార్యకర్తలు నేతల నిర్లక్ష్యం వల్లే ఓటమి చెందామని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణుల్లో కూడా అలంపూర్ గద్వాల నియోజకవర్గం లో మెజార్టీ సాధించి స్వల్ప మెజార్టీతో విజయం సాధిస్తామని ఆశించినప్పటికి మూడవ స్థానానికే పరిమితం కావడం పట్ల పోలింగ్ సరళిపై విశ్లేషణ మొదలుపెట్టారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టిఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాలలో మంచి ఓట్ బ్యాంకు ఉన్నప్పటికీ ఆ ఓటు బ్యాంకు ను బిఆర్ఎస్ వైపు మళ్లించడంలో నాయకులు కార్యకర్తలు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొత్త కావడం కూడా ఓటమికి మరో కారణంగా చెప్పవచ్చు. ప్రధానంగా ఐపీఎస్ నుండి రాజీనామా చేసి బిఎస్పీలో చేరి రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసి సంవత్సరం కాకముందే మరో ప్రాంతీయ పార్టీలో చేరడం పట్ల ఎస్సీ సామాజిక వర్గంలో ఆగ్రహం వ్యక్తం అయింది. దీంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. బిఆర్ఎస్ రాజకీయ మనుగడ ప్రశ్నార్థకంగా మారడానికి ఆ పార్టీ స్వయంకృతాపరాదమని చెప్పవచ్చు.



## మల్కాజ్గిరి ఎంపీగా ఈటెల రాజేందర్ ఘన విజయం

**3 లక్షల 91 వేల 655 ఓట్ల మెజారిటీ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 04 (జనం సాక్షి)**

మల్కాజ్గిరి ఎంపీగా ఈటెల రాజేందర్ మూడు లక్షల 91 వేల 655 ఓట్ల మెజారిటీతో మల్కాజిగిరి విజయం సాధించారు. ఎన్నికల అధికారి గౌతమ్ ఈటల రాజేంద్ర కు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. మోదీ కోసం దేశప్రజలు ఓటువేశారు. మూడోసారి ప్రధానమంత్రిని చేస్తున్నారు. తెలంగాణలో కూడా 17లో 8 సీట్లు గెలిచాం. మల్కాజిగిరి 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో అన్నింటిలో సంపూర్ణంగా ఆశీర్వదించారు. ఎల్బీ నగర్ లో అనేక ఒత్తిడులకు గురిచేసిన కూడా లక్ష 70 వేల ఓట్లు వేశారు. ఇది చరిత్రలో నిలిచిపోయే తీర్పు, సువర్ణాక్షరాలతో రాసే తీర్పు. మీ రుణం తీర్చుకుంటా. పని చేసిన జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు. మీకు మచ్చతేను. నా అనుభవం ఉపయోగించి పని చేసి పెడతా. మోదీ అండతో ఉద్యోగాలు ఇప్పిస్తా, ఇన్ఫ్రా ఏర్పాటు చేస్తా, చెరువులు బాగు చేయిస్తా. అపార్ట్మెంట్ గేటెడ్ కమ్యూనిటీ అందరూ కలిసి ఓటు వేశారు అందరికీ ధన్యవాదాలు.

# సీసీ రోడ్డు వేశారు..నీళ్లు పట్టడం మరిచారు



### పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**యాచారం, జూన్ 04(జనం సాక్షి)**

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గత ఐదు రోజుల క్రింద ఎన్ఆర్ఐఎస్ నిధుల నుండి 15 లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. కానీ, దానికి మళ్ళీ తిరిగి చూసే నాథుడే కరువు అయ్యారు. సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి అలా చేపడితేనే రోడ్డు నాణ్యతగా ఉంటుంది. ఇంత వరకు రోడ్డు వేసి రోజులు గడుస్తున్న కూడా క్యూరింగ్ జరగకపోవడంతో..రోడ్డు వేశామా అంటే వేశాం అన్నట్లుగా రోడ్డు వేసి నిర్లక్ష్యంగా వదిలేశారు. క్యూరింగ్ సరిగా చేయకుంటే పది కాలాల పాటు ఉండాల్సిన రోడ్డు కొద్ది రోజుల్లోనే నెర్రెలు వారి రోడ్డు పగుళ్లు ఏర్పడి ప్రజాధనం వృధా అయ్యే అవకాశం మెండుగా ఉంది. సీసీ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకపోవడంపై కాలనీ వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వేసిన సీసీ రోడ్డుకు సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అంతకు ముందు సీసీ రోడ్డు వేయటం జరిగింది. దానికి కూడా రోడ్డు వేసి నీళ్లు రెండు రోజులు పోసి ఆపివేయటం జరిగింది. ఎవరి ఇంటి ముందు వారే నీళ్లు పోసుకుంటున్నారు. అలాగే రోడ్డుపై కట్టలు కూడా తీసుకుంటున్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కాలనీ వాసులు కోరుతున్నారు.



## ఆధునీకరణ పనులు చేపడతామని హామీలు ఇచ్చిన వారేరి?

**కాప్రా, జూన్ 4 (జనం సాక్షి)**

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్, ఇంద్ర గృహకల్ప కాలనీ డ్రైనేజీ సమస్య రోజురోజుకు పెరుగుతున్నది. పైపులైన్ సామర్థ్యం పెంచుతూ ఆధునీకరణ పనులు చేపడతామని హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు పట్టించుకునే పాపాన లేరు. ఇందిరా గృహకల్ప కాలనీ పరిసరాలు మొత్తం మురుగుమయమై దుర్వాసనమయమైంది. కురుస్తున్న వర్షాలకు దోమలు పెరిగి ప్రజలు రోగాలకు గురవుతున్నారు. సమస్య తీవ్రతను గ్రహించి ఇప్పటికైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఆధునీకరణ పనులను చేపట్టాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
05 జూన్ 2024



## దేశ చరిత్ర తిరగ రాసిన ప్రజలు

### బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్

**తూప్రాన్ జూన్ 4(జనం సాక్షి):**
దేశంలో మూడవ సారి బీజేపీ విజయం సాధించడం చరిత్ర తిరగ రాసిన రోజు అని బీజేపీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో 8 స్థానాలలో గెలుపు సాధించడం, బీజేపీకి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వడంతో బీజేపీ శ్రేణులు మనోహరాబాద్ మండలంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ గెలుపు బీజేపీకి ఎంతో గొప్ప బాధ్యత అని ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. రాష్ట్రంలో ఎవరూ ఎటు వైపు ఉన్నా తాము బీజేపీ వైపే ఉంటాం అంటూ పెద్ద ఎత్తున బీజేపీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా దండుపల్లి చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచుకున్నారు. ఈ సంబరాలులో మండల అధ్యక్షులు నరేందర్ చారి, నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్ ,నరేందర్ రెడ్డి మరియు పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.



## డిసిసిబి బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

**కొండపాక,జూన్ 4(జనం సాక్షి):**
జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిసిసిబి సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని డీసీసీబీ దుద్దెడ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ హీన అఫ్రీన్ తెలిపారు. మంగళవారం దుద్దెడ బ్రాంచ్ డీసీసీబీ బ్యాంక్ జూన్ మాసంలో ఇంటింటికి డీసీసీబీ సహకార బచ్ పన్ భరోసా డిపాజిట్ పథకం, స్కీంలో చేరండి-లక్షధికారి అవ్వండి" సంబంధించి గోడపత్రికలను ఖాతాదారులతో కలిసి విడుదల చేసారు. ఇంటింటి డీసీసీబీ పథకం కింద ప్రతి ఒక్కరు ఖాతా కలిగి ఉండాలని సూచించారు.సహకార బచ్ పన్ భరోసా డిపాజిట్ పథకం కింద 10సం లోపు చిన్నారులకు డిపాజిట్ చేసిన యెడల 9 సం లలో రెట్టింపు పొందలని సూచించారు.డీసీసీబీ బ్యాంక్లో ఆర్డి ద్వారా ప్రతి నెల రూ.600 పొదుపు చేయడం వాళ్ళ లక్షధికారి కావచ్చు అని తెలిపారు.జూన్ నెల లో ఖాతా తెరిసిన,లేక డిపాజిట్ చేసిన ప్రతి ఒక్కరికి బ్యాంక్ తరపున ఉచిత ఇన్సూరెన్సు సౌకర్యం ఉంటుందన్నారు.బంగారం పైన తులానికి రూ.50 వేలు ఋణం పొందగలరని,ఎడ్యుకేషన్ లోన్, హౌసింగ్ లోన్, వెహికల్ లోన్, డైరీ, పౌల్ట్రీ లోన్, అగ్రికల్చర్ లోన్ అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది క్రాంతికుమార్ ఖాతాదారులు పాల్గొన్నారు.



## చెరువు ఎఫ్టిల్ స్థలంలో మట్టి పోస్తున్న అక్రమార్కులు

**తూప్రాన్ జూన్ 4(జనం సాక్షి):**
ముప్పిరెడ్డిపల్లి మట్టిమాఫీయా చెరువులు, కుంటలు, శిఖం అనే తేడా లేకుండా మట్టి రవాణా చేస్తూ కుంట ప్రక్కనే వున్న రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గ్రామస్తుల వివరాల ప్రకారం మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల రొడ్డాయి కుంట లో అక్రమంగా వెంచర్ నిర్వహించి అందులో కొందరు అక్రమ దారులు మట్టిని నింపుతున్నారు. దీనితో కింది సాగు రైతులకు కట్టతెగి పంటకు, వ్యవసాయ పొలాలు మునిగిపోయి ప్రమాదంలో పడే అవకాశం ఉందని స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని పలు గ్రామానికి చెందిన మట్టి మాఫియా అక్రమార్కులు తమకు కాంగ్రెస్ పెద్దల అండదండలు ఉన్నాయని, అధికారులు, పోలీసులు తమను ఏమీ చేయలేరని చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మట్టి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు కోరుకుంటున్నారు.



## అఖండ విజయానికి చేయూతనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు


### డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**చేర్యాల జూన్ 04 (జనం సాక్షి):**
అఖండ విజయానికి చేయూతనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో దొంగ ఓట్లతో ప్రజలను మభ్యపెట్టి ప్రజాస్వామ్యాన్ని కూని చేసినటువంటి పల్లా రాజేశ్వర్ రెడ్డి నేడు ప్రజాస్వామ్యమే పద్ధతిగా జరిగినటువంటి ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు తెలుసుకొని దేశానికి రాహుల్ గాంధీ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి కావాలనే ధ్రుడ సంకల్పంతో అడుగడుగున నియోజవర్గం ప్రజలు స్వాగతం పలుకుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కూడా శిరస్సు వంచి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ కైవసం

- ఉనికిని చాటుకున్న బిజెపి
- మూడవ స్థానానికే పరిమితమైన బిఆర్ఎస్
- నా గెలుపుని ముందే ఊహించా..!
- నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 4 (జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికలు పోరులో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు విజయం సాధించారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరి పోటీచేసిన భరత్ ప్రసాద్ రెండవ స్థానానికి, పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ మూడవ స్థానానికి పరిమితం కావడం విశేషం. నాగర్ కర్నూల్ నుండి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మల్లు రవి మొదటి నుండి ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తూ వచ్చాడు. ఇక్కడి నుండి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బి ఆర్ ఎస్ నుండి పోటీ చేశారు. మంచి పరిపాలన దక్షుడిగా పేరున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుస్తాడు అనే ప్రచారం జోరుగా సాగింది. ఎన్నికలు మరో పక్షం రోజులు ఉండగానే బిఆర్ఎస్ శ్రేణులు అస్త్ర సన్యాసం చేశారు. గంపగుత్తగా బిజెపి వైపు ఓట్లు వేశారనే విమర్శలు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ నుండి పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక బిజెపి నుండి పోటీ చేసిన పోతుగంటి భరత్ ప్రసాద్ గ్రామీణ ప్రాంతాల్లో ఓటు బ్యాంకు లేకున్నప్పటికీ రెండో స్థానానికి చేరి ఉనికిని చాటుకున్నారు. మల్లు రవి మొదటినుండి ప్రచార హోరు సృష్టిస్తూ ప్రజలను తమ వైపు తిప్పుకొని రాజకీయ వాతావరణన్ని అనుకూలంగా మార్చుకున్నాడు. నాగర్ కర్నూల్ నుండి ఎంపీగా బరిలోకి దిగిన మల్లు రవి కి 465072 ఓట్లు పోలై 94414 ఓట్ల మెజార్టీని సాధించారు. 38.14 శాతం ఓట్లను సాధించారు. బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు 370658 ఓట్లతో 30.04 శాతం సాదించారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు 321343 ఓట్లను పొంది 26.36 శాతం సాధించారు. దీంతో సుమారు 94 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఎంపీ గా మల్లు రవి విజయం సాధించారు. నాగర్ కర్నూల్ లో 1738,254 మంది ఓటర్లు ఉండగా 12 67, 471 ఓట్లు పోలయ్యాయి. 69.46 శాతం ఓట్లు పోలయ్యాయి. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన పోతుగంటి రాములు కు 4,99,672 ఓట్లు వచ్చాయి. 1,89748 ఓట్ల మెజార్టీ వచ్చింది. సమీప కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి 309924 ఓట్లు వచ్చాయి. బిజెపి నుండి పోటీ చేసిన బంగారు శృతికి 129021 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 2019లో కాంగ్రెస్ నుండి పోటీ చేసిన మల్లు రవి ఈసారి జరిగిన ఎన్నికల్లో భారీ ఆధిక్యతతో విజయం సాధించారు. బిఆర్ఎస్ నుండి గతంలో పోటీ చేసి గెలిచిన పోతుగంటి రాములు కుమారుడు భరత ప్రసాద్ ఓటమిపాలయ్యారు. ఇక బీఆర్ఎస్ నుండి బరిలో నిలిచిన మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘోర ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఫలితాల అనంతరం ఎంపిగా గెలుపొందిన మల్లు రవి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ కు బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ లో విజయ డంకా మోగిస్తుందని మేము ముందే ఊహించామని అన్నారు. అందుకే అధిష్టానం నాకు టికెట్ ఇచ్చి గెలుపుకు సహకరించినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రజల అభిష్టం మేరకు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవ చేసి ఈ నియోజకవర్గాన్ని దేశంలోనే ఉత్తమ పార్లమెంటుగా తీర్చిదిద్దడానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

# రేవంత్ కోటను బద్దలు కొట్టిన జేజమ్మ



### పేటలో అంబరమంటిన సంబురాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డికే అరుణ విజయం సాధించి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటను బీటలు కొట్టి జేజమ్మగా నిలిచింది. పాలమూరు పార్లమెంట్ స్థానం సి ఎం.సొంత జిల్లా కావడంతో రేవంత్ రెడ్డి ఈ స్థానాన్ని ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. అందుకే అందరికంటే ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వంశీ చందర్ రెడ్డిని ప్రకటించారు. అంతే కాకుండా ఆయన గెలుపు కోసం ఏకంగా రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గంలో 6 సార్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అయినప్పటికీ బిజెపి అభ్యర్థి డికే అరుణ గెలుపును ఆపలేక పోయారు. ఈ నియోజకవర్గంలో 7 అసెంబ్లీలకు 7గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అన్నారు. దాంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడకేనని భావించారు.కానీ వారి అంచనాలను తలకిందులు చేస్తూ ప్రజలు అరునమ్మకు జేజేలు పలికారు. పట్టం కట్టారు. డికే అరుణ గెలుపొందడం తో జిల్లా కేంద్రంలో బిజెపి శ్రేణులు ర్యాలీలు నిర్వహించి బాణా సాంచా కాలుస్తూ మిఠాయిలు పంచి విజయోత్సవం జరుపుకున్నారు. ఓటర్లకు బిజెపి కృతజ్ఞతలు..పార్లమెంట్ ఎన్నికల లో పాలమూరు ఎంపిగా డికే అరుణను ఆదరించి గెలిపించి నందుకు బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపీలను అందించి ప్రజలు బిజెపిని ఆదరించారని అన్నారు. రాష్ట్రంలో బిజెపినే ప్రత్యామ్నాయమన్నారు.

# ఉమ్మడి జిల్లాలో చెరొకటి

- మెదక్ బిజెపి, జహీరాబాద్ కాంగ్రెస్
- మెదక్ మూడో స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి
- రెండో స్థానాన్ని సరిపెట్టుకున్న నీలం మధు





**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 4 (జనం సాక్షి)**
పార్లమెంటు ఫలితాలు మెదక్ ఉమ్మడి జిల్లా పార్లమెంటు స్థానాలు బిజెపి, కాంగ్రెస్ చెరొకటి గెలుచుకున్నాయి. మెదక్ పార్లమెంటు స్థానానికి నువ్వా నేనాఅనే విధంగా కొనసాగిన కౌంటింగ్ చివరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు గెలిచారు, అలాగే జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సురేష్షెట్కార్ మొదటి రౌండు నుంచి ఆదిత్యత కనబరుస్తూ విజయం దిశగా దూసుకుపోయారు. బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేకపోయారు. మెదక్ టిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి అలాగే జహీరాబాద్ బి ఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ పోటీ ఇచ్చినప్పటికీ చివరిగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు 484704ఓట్ల రాగా 30338 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మొత్తం 404364 ఓట్లు రాగా 30338 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మొత్తం 37,8739 ఓట్లు రాగా 55,963 ఓట్లతో మూడో స్థానం సరిపెట్టుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సిట్టింగ్ ఎంపీ ఆయన బీబీ పాటిల్ పై 49,947 వేల మెజార్టీతో విజయ సాధించారు. జహీరాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్ది బీబీ పాటిల్ రెండో స్థానంలో నిలిచారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు సురక్షితం



### 22 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

**మానవపాడు, జూన్ 4 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం ప్రాథమిక ఆరోగ్య డాక్టర్ రిజ్వానా తస్వీర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉండవెల్లి గర్భిణీ స్త్రీ లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది, ఉండవెల్లి సబ్ సెంటర్ 22 మంది గర్భిణీ స్త్రీ లకు వారికి వైద్య పరీక్షలు చేయడం జరిగినది అని వైద్యులు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీస్ చేయాలని గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేయించి, రక్త హీనతకు గురిఅయిన వారిని గుర్తించి ఐరన్ మాత్రలు పంపిణి చేయడం, మరియు పౌష్టిక ఆహారం తీసుకోవాడం వలన తల్లి బిడ్డలు ఆరోగ్యముగా ఉంటారు అని,నార్మల్ డెలివరీస్ కు ఆరోగ్య కేంద్రములో కాన్పులు చేయించుకోవాలి అని సీజరియన్ వల్ల వచ్చే సమస్యల గూర్చి వివరించారు హైరిస్క్ వారికీ తాగు సూచనలు ఇవ్వడం జరిగినది. నెల వారి సమీక్షా సమావేశం నిర్వహించడం అన్ని రకాల ప్రోగ్రాంలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యనారాయణ హెలెన్ , చంద్రన్న, వినోదిని, సంధ్య, ఫార్మసిస్టు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మండల అధికారులు అసలు ఉన్నారా లేరా..?

- నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరిస్తున్న వైనం
- మామూల్లు అందడంతో నిర్లక్ష్య వైఖరి
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు




**మెదక్ జిల్లా నర్సాపూర్ జూన్ 04 (జనం సాక్షి)**
ఇసుకాసురుల ధన దాహానికి అంతు లేకుండా పోతోంది. అధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ, ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాలలోని వాగులు, కాలేశ్వరాల నుంచి ఇసుకను దర్జాగా డంప్ చేస్తూ తరలిస్తున్నారు. ఎవరూ ఆపలేరనే ధీమాతో ఉన్న అక్రమార్కులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇసుక తోడేస్తు జేబులు నింపుకుంటున్నారు. అధికారులు నిమ్మకు నీరక్కినట్టు వ్యవహరిస్తున్న తీరు,మామూల్లు అందడంతో అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు, ఇకనైనా అధికారులు స్పందించకపోతే పై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఇక్కడున్న అధికారులను వెంటనే తొలగించాలని స్థానికులు కోరారు.



## మెదక్ అడ్డా బిజెపి అడ్డ

### రఘునందన్ రావు గెలవడంతో బిజెపి శ్రేణులు సంబరాలు

**తూప్రాన్ జూన్ 4(జనం సాక్షి):**
మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలుపొందడంతో తూప్రాన్ బిజెపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తూప్రాన్ అడ్డా బిజెపి గడ్డ అని తూప్రాన్ మున్సిపల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల కంటే అత్యధిక ఓట్లు సాధించామని తూప్రాన్ మున్సిపల్లో 900 మెజార్టీ సాధించి రఘునందన్ రావుకు బహుమతిగా అందించామన్నారు. తూప్రాన్ మున్సిపల్ లో బిజెపి పార్టీమోడీ ప్రభుత్వం మళ్లీ రావాలని విద్యార్థులు మేధావులు యువత బిజెపి వైపు ఓటు వేశారని టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని వ్యాపారస్తులు ఆర్య వైశ్యులు తమ పార్టీ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రాముని మహేష్ గౌడ్, విజయం నాయకులు కార్తీక్ గౌడ్, సంతోష్, పోతురాజు నాగరాజు, నరసింహారెడ్డి, రావెల్లి మన్నె సాయి, అమర్ గుప్తా, శరత్, పృధ్వి, బద్రి, ఆడెపు మధుసూదన్, తరుణ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.




## తెలుగుజాతి గర్వించదగ్గ గాయకుడు ఎస్పి బాలు

### ఘనంగా బాలు 78వ జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
సృష్టి ఉన్నంత వరకు బాలు పాటలు బ్రతికి ఉంటాయాని నేటి గాయని గాయకులకు స్పూర్తి దాయకం బాలు అని తన గాన మాధుర్యంతో 16 బాషల్లో 45,000 వేలకుపైగా గీతలను ఆలపించి తెలుగోడి ఘనకీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహొన్నత గాయకుడు బాలు అని గాయకుడు మహిపాల్ రెడ్డిని బాలు ఓ సొంత సోదరునిలా బావించే వారనికి పేట కళాకారులకు బాలుతో ఉన్న అనుబంధం మరువలేనిదని జనరల్ ఫిజీషియాన్ గందె కార్తీక్ లయన్స్ క్లబ్ కోశాది కారి రవి కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం బాలకేంద్రంలో ఎస్పి బాలు జన్మదినం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళార్పించారు. అనంతరం 70మంది విద్యార్థులకు రాతపుస్తకాలు మిఠాయిలు పంపిణి చేశారు ఇకార్యక్రమంలో ఓంప్రకాష్ ముదిరాజ్ ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్రఅధ్యక్షులు మహిపాల్ రెడ్డి సంగనర్సింహులు రామకృష్ణ కళ్యాణి వసంత్ జ్ఞానామృత లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్లో ర్యాంక్ సాధించిన దళిత విద్యార్థి


**మక్తల్ జూన్ 04 (జనం సాక్షి)**
నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు నారా వెంకటేష్ కుమారుడు నారా వెంకట్ స్వామి నీట్ లో స్కోర్ 636 ర్యాంకు 985వ ర్యాంకు సాధించారని వెంకట్ స్వామి తండ్రి ఎంకటేష్ తెలిపారు. ఆల్ ఇండియా ర్యాంక్ 42186 వ ర్యాంకు రావడం జరిగిందన్నారు. తన కుమారుడు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు అలంపూర్ మాంటిసోర్ పాఠశాలలో చడివాడని,జై నూర్ లోని కేరళ గ్రామర్ స్కూల్లో చదివాడని..8 నుండి 10వ తరగతి చైతన్య స్కూల్ వివి నగర్ కూకట్ పల్లిలో చదువుకున్నారని, పదిలో 10/10 సాధించారని,ఇంటర్ శ్రీ చైతన్య కాలేజ్ బోరంపెట్ హైదరాబాదులో చదివి 1000 మార్కుల గాను 974 మార్కులు సాధించారని ఆయన తెలిపారు.తన కుమారునికి నీట్లో ర్యాంకు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.నారా వెంకట స్వామి కష్టపడి చదివి టాపర్గా నిలిచాడు. తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధిక మార్కులు సాధించి నీట్ సాహించి న నారా వెంకట స్వామిని దళిత జర్నలిస్ట్ పోరం నర్వ మండల అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ అభినందించారు. భవిష్యత్లో ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

# ప్రేమజ్యోతి, సేవానిరతి సాయిపద్మ



**జీవితంలో ఇంకా సగం బతుకు మిగిలి ఉండగానే మానవి, స్నేహనిధి, మేధావి, ఎందరో పిల్లలకు ప్రియమైన అమ్మ, సకల జనులకు బాంధవి సాయిపద్మ రెండు రోజులు జ్వరపడి హఠాత్తుగా కుప్పకూలిపోవడం. మనందరికీ అల్విదా అంటూ వెళ్ళిపోవడం అతిపెద్ద విషాదం. ఆమె అవసరం బాధిత సమాజానికి ఇంకా ఎంతో ఉంది. ఆమెలా మరొకరు ఉండరు కదా. మానవీయ వ్యక్తిత్వమే ఆమెకు ఆభరణం. నిత్యం బాధించే ఎంతో నొప్పిని సైతం ఓర్చుకుంటూ జీవనోత్సాహంతో ముందుకు సాగిన యోధ సాయిపద్మ.**





ఈ వయసులో ఇలాంటి సమయంలోనే మనలాంటి వాళ్ళం, ఒంటరి స్త్రీలు, పెద్దవాళ్ళు ఒకే దగ్గర ఉండటం అవసరం. ఒక హోమ్ నిర్మాణం జరిగే దాకా వేచి ఉండటం సబబు కాదు. ఖాళీగా ఉన్న బిల్డింగ్స్ ఎన్నో ఉన్నాయి. దానిలో ముందు హోమ్ పెట్టుకొని నడపడం ముఖ్యం. ఇంకా ఎదురుచూపు జరిగే లోపల ఎందరో ఒంటరితనపు తిరస్కృతీ, అవమానాలూ భరించలేక వెళ్ళిపోతారు అని 10 సెప్టెంబర్ 2023న నాతో, సీతామహాలక్ష్మి తో ఎంతో విపులంగా విడమర్చి చెప్పిన పద్మ ఒక ఆరు నెలలు గడవక ముందే తాను వెళ్ళిపోయారు.

ఏ సమస్య చెప్పినా విడమర్చి చెప్తూ ప్రొసీడ్ కావాల్సిన మార్గం తెలియజెప్పే ఆమె మేధస్సును ఆ రోజు గమనించాను. మీరు వైజాగ్ వచ్చేయండి లక్ష్మిగారున్నారు, నేనున్నాను అంటూ నన్ను ఆహ్వానించి తాను అమరత్వం వైపు కనిపించని లోకానికి నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయారు. తన చిరునామా మార్చుకున్నారు. కాలం కర్కశత్వానికి మనలాంటి ఎందరో ఆప్తుల్ని వొదిలేసారు. ఆవేదనతో ఇలా అనడమే గానీ ఆమె మన నుండి దూరం అవుతానని అనుకున్నారా!? తానొక ఓదార్పు, తానొక భరోసా, తానొక త్యాగం, తానొక నందనవనం, తానొక ప్రేమగీతం, స్నేహానికి అందమైన దృశ్యం. తన మాటల్లోనే స్నేహితులంటే మన హితులు, మనం బలం బలగం, మనం మనలా జీవించేందుకు దొరికిన వరం. జీవితం మీద తనకున్న భావం జీవితం రాళ్ళి చ్చినా, పూలిచ్చినా స్వీకరించా లని. నీలోని వాస్తవికతను నీవు నిర్వచించుకో అప్పుడే అన్ని తప్పుడుతనాలు, అనిశ్చితులు వేరయిపోయి నీవు ఎప్పుడూ వెలిగేలా చేస్తాయి అన్నప్పుడు తన జీవన తాత్వికతను ఎంత సున్నితంగా సరళంగా చెప్పారో తెలుస్తుంది.

జీవన ప్రయాణంలో నిన్ను సుడిగాలులు ఎత్తిపడేసినా పడినచోటు నుండి లేచి నిలబడాలి. కొన్నిసార్లు నీ ప్రతి అడుగడుగునా చెమటోడుస్తూ యుద్ధం చేయాల్సి వస్తుంది, అవమానాలు పడాల్సి వస్తుంది. అయినా నీవు నీ జీవన ప్రయాణంలో నడుస్తూనే ఉండాలి అంటారు పద్మ. ఎంత శక్తివంతమైన ప్రేరణ ఇది. నీచమైన ప్రవర్తనతో, శాడిజంతో ప్రతి క్షణం ఎవరి మీదనో నిందలు మోపుతూ, అకారణంగా గేలిచేస్తూ హింసించే వాళ్ళపై ఏదో ఒకరోజున గాయపడిన సమూహాలు పిడుగులు పడి దహించినట్లు నాశనం చేస్తాయి. అందుకు సమయం పడుతుంది అంతే అంటారు విశ్వాసంతో ఆమె. కాలాన్ని విశ్వసించే మనిషి కదా!

విశాలమైన జీవన వేదికపై తమ కలల్ని సాకారం చేసుకోవడానికి నిలబడిన వారిని మూలలకు తోసివేస్తూ వచ్చేవాళ్ళు ఎన్నో అబద్ధాలు నాటకాలు ఆడుతారు? తమ కలల్ని పండిరచుకోవాలన్న వారి విషయం ఏమిటి?

ఈ సమాజంలో ఉన్న సవాలక్ష దొంగ నటనల వ్యక్తుల తప్పుడు వ్యక్తిత్వాల వల్ల కలల్ని చంపేసుకుంటున్న వారి పట్ల ఆర్తితో అల్లాడుతుంది పద్మ మనసు. ఆమెకు ఉన్న ఉదాత్తమైన మనసు. అందరికోసం తపించే గుణం అది.

ట్రోలింగ్ అనేది ఒక సైకోశాడిజమ్, దురహంకారంతో విరజిమ్మే విషం. మూరత్వంతో విశృంఖలించే ఉన్మాదం. దాని గురించి పద్మ; వాళ్ళను వాళ్ళే విక్టిమ్స్ అనుకోవడం, తమకు కలిగే కష్టమే కష్టమనుకోవడం.. మనకెందుకు అని తప్పించుకుపోవడం ఇదంతా ట్రోలింగ్ విషయంలో తన ప్రశ్నలకు ఇతరుల నుంచి కనుగొన్న సమాధానాలు. నేను కలలుగనే నడక నడవలేకపోయినా నా మిత్రుల సహకారంతో ఇతరులను దృఢంగా నడిపించగలను. ఈ ప్రయాణం కొనసాగించే వనరులు, శక్తులు నాకు సమకూరుతాయనే నేను నమ్ముతాను. మనకు తోడ్పడే సాంకేతికతలు ఒక పనిముట్టుగానే కాకుండా మన జీవితాలకు భద్రతనిచ్చే, శరీరాలను కాపాడే యంత్రాలుగానే భావిద్దాం అంటారు. మనల్ని మనం ఎప్పుడూ కూడగట్టుకొని నిలబెట్టుకోవడానికి స్పష్టంగా, పెద్దగా గతానికి చెందిన బాధలను మూసేయాలి. ఎంత గట్టిగా వాటిని వెనక్కి తోసి మూసివేయాలంటే మళ్ళీ అవి ఏనాటికీ తెరుచుకొని బయటికి రాకుండా, అమూల్యమైన నిన్ను నీవు పొందడానికి నీవు మోస్తున్న బరువులను దించేసి మూసిపెట్టేయాలి.

ఒక మనిషిగా నేను పితృస్వామ్యాన్ని ఎదిరిస్తూ మహిళా దినోత్సవం రోజుని పూర్తిగా మర్చిపోయాను. అయితే ఈ సంవత్సరమూ నన్ను మనిషిగానే ఉండనీయండి. వాలంటైన్స్ డే గురించి మాట్లాడుతూ మనల్ని మనం ప్రేమించుకునే సూత్రాలు కొన్ని చెప్పుకొస్తారు. అంతా మనతోనే మొదలవుతుంది. దాన్ని గట్టిపర్చుకో. ప్రతిసారీ ఒకే అడుగు వేస్తూండు.

నీవు నీపట్ల ప్రేమకు జవాబుదారివి కాదు. నీ స్వప్రేమను వివరించాల్సిన అవసరం లేదు. రోజులు చాలా మంచిగా ఉన్నప్పుడు నీ స్వప్రేమకు సంబంధించిన పని ఒకటి ఏదైనా చేయి. అదే రోజులు బాగాలేనప్పుడు నీ స్వప్రేమ పట్ల రెండు పనులేమైనా చేయి. అందరికీ పరిధులంటూ ఉంటాయి. నీకూ ఉంటాయి. వాటిని ఆమోదించు. వాటితో పోరాడకు. నీవు గొప్ప మహిళవనుకోకు.. సహాయం కోసం అడుగు. మనిషిగా ఉండటమే గొప్ప సంతృప్తి. వైకల్యం అనేది ప్రతి ఒక్కరికీ ప్రత్యేకం. దానిని అధిగమించే చిట్కాలను రాసుకో. నీలోని వైకల్యం నీకు కొన్ని నైపుణ్యాలను ఇచ్చింది. అది నీలోని ఉత్సాహాన్ని ఏమీ చేయలేకపోయిందన్న కృతజ్ఞతతో ఉండు.

సాయిపద్మ భావాలు తనపట్లా, మనపట్లా, అందరిపట్లా ఎంతో వాస్తవికమైనవి, ఆలోచించాల్సినవి, ఆచరణలోకి తెచ్చుకోవాల్సి ఉన్నవి. విపరీతంగా ఆలోచనలు చుట్టుముట్టినప్పుడు ఏదైనా పుస్తకం చదవటమో, తోటపని చేసి శారీరక శ్రమకు సంబంధించిన పనుల్లోకి దిగిపోవాలంటారు. ఆమె ప్రేమజీవి. తనను తాను ఎంతగా ప్రేమిస్తారో ప్రపంచం మొత్తాన్నీ అంతగానే ప్రేమిస్తారు. తను గత 16 ఏళ్ళుగా బౌద్ధమార్గ చోదకుడు అయిన ప్రజ్ఞానంద్ కరుణానంద్ గారితో వివాహమై సహజీవనం చేసిన రోజులు ఆమె జీవితంలో అత్యంత ఆనందకరమైన రోజులు. తనకు పిల్లలు కావాలని ఆరాటం వ్యక్తం చేసినపుడు, ఆనంద్ గారు సమాజంలోని పిల్లలందరూ మన పిల్లలుగా భావించుకోలేమా అంటూ 2008 నుండి రెండువేల అయిదు వందల (2500) మంది పిల్లలకు తల్లిదండ్రులయినారు.

తన జీవితకాలంలో 18 సర్జరీలు, 52 షాక్ ట్రీట్‌మెంట్‌లు ఎదుర్కొన్నారు. తన శరీరంలో మేకులు లాంటి రాడ్‌లు ఉన్నాయి. నిత్యం కదలికల్లో నొప్పి. వీల్ చెయిర్‌లోకి వచ్చాక పెరిగిన బరువు. 2008 నుండి సర్చ్ చేస్తూ 2017లో యు.ఎస్. నుండి కాళ్ళకు అడ్వాన్స్‌డ్ బ్రేసెస్ తెచ్చి తొడిగారు. ఆ బ్రేసెస్‌ను ఆమె తన ఒంటిమీద రెండో చర్మం అంటారు. ఉపగ్రహాల్లో వాడే తేలికైన పదార్థంతో తయారు కాబడే బ్రేసెస్‌ని మన దగ్గర కూడా ఉపయోగపడేందుకు దోహదం చేసారు వారిద్దరూ.

పద్మకు చిన్నతనంలోనే పోలియో అటాక్ కావడం, అది చాలా తీవ్రమైనది కావడం వల్ల అలాంటి కేసుల్లో సెల్ డీజెనరేషన్ చాలా ఫాస్ట్‌గా ఉంటుంది. అందువల్ల ఆమె వైద్యశాస్త్రం ప్రకారం ఎక్కువ కాలం బతికే అవకాశాలు లేవు. కానీ 16 ఏళ్ళుగా ప్రజ్ఞానంద్ ఆమెపట్ల ఎంతో శ్రద్ధగా రకరకాల దినుసులతో వంటలు చేస్తూ ఆమెతో తినిపించడం, అనుక్షణం తోడుగా నీడలా ఉంటూ ఆప్యాయంగా చూసుకోవడం వల్ల ఆమె ఈ 53 సంవత్సరాలు జీవించారు.

అయితే ఆ ప్రేమమూర్తి హఠాత్తుగా వెళ్ళిపోవడం మనకెంత వెలితిగా, వేదనగా ఉన్నా కాలం ఆమెను పుట్టించింది, ఆమెతో సంఘజీవిగా కొన్ని పాత్రలు పోషింపజేసింది. తన ముద్రలు వేస్తూ నడిచేలా చేసింది. నలుగురికి మేలు చేసేలా తీర్చిదిద్దింది. నడత! నడక! అంటే ఏమిటో ఒక మనిషికి అనేది లోకానికి ఎరుకపర్చింది. మళ్ళీ కలుద్దాం అనుకున్నాం, ఆ అవకాశమే లేకుండా పోయింది. నిర్వేదం ఆవరించింది. దాన్ని ఎప్పటికప్పుడు దులుపేసుకోవాలన్న సందేశమిచ్చిన స్నేహిత మాటను కాదనలేము కదా! మచ్చలున్న జాబిల్లి అయినా వెన్నెలలు వర్షించిన నీలిమేఘం.. ఆమె. మళ్ళీ ఎప్పుడొస్తుందని ఎదురుచూడాలా.. ఎన్నో శారీరక బాధలు, మానసిక ఒత్తిడులున్నా ఒక సంపూర్ణ మానవిలా జీవించిన ఆత్మీయ స్నేహిత సాయిపద్మ.. మనకు మనం ఎంతగా సర్దిచెప్పుకున్నా వియ్ మిస్ యూ అమ్మా.. వియ్ ఆల్ లవ్ యూ రా తల్లీ! నీ శక్తినీ సంకల్పాన్నీ వారసత్వంగా మాకిచ్చి ఇక సెలవంటూ వెళ్ళిపోయావా! అబద్ధం కదూ..



# ఉమ్మడి వరంగల్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా

- **వరంగల్, మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు**
- **భారీ మెజార్టీతో గెలచిన బలరామ్ నాయక్, కావ్య**

**వరంగల్,జూన్4 (జనం సాక్షి):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు హోరా హోరీగా జరిగినప్పటికీ ఫలితాలు మాత్రం వన్ సైడ్ అయ్యాయి. కౌంటింగ్ ప్రారంభం నుండి చివరి వరకు కాంగ్రెస్ అభ్యర్థులు రౌండ్ రౌండ్ కు మెజార్టీని కొనసాగించారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అనుకున్న ఎవ్వరు ఊహించని స్థాయిలో మెజార్టీ రావడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ హవా ముందు బిజేపి వాడిపోగా.. కారు కదలలేక పోయింది. వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ తో ప్రారంభమైన మెజార్టీ ప్రతి రౌండ్ కు మెజార్టీ పెరుగుతూ చివరి రౌండ్ వరకు కొనసాగింది. వరంగల్ పార్లమెంటు లో బిజేపి రెండవ స్థానానికి నిలవగా, బీఆర్ఎస్ మూడవ స్థానానికి పరిమితమైంది. మహబూబాబాద్ లో బీ అర్ ఎస్ రెండవ స్థానంలో ఉండగా బిజేపి మూడవ స్థానానికి వెళ్ళింది. గెలుపు పై ధీమాతో ఉన్న కడియం కావ్య కౌంటింగ్ సెంటర్‌కు ఆలస్యంగా వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని అనుకున్న కాంగ్రెస్ విజయం ఖాయమనుకున్నారు. కానీ ఈ రోజు ఫలితాల్లో పెద్ద సంఖ్యలో మెజార్టీ వస్తుందని ఎవరు ఊహించలేదు. ఎవరు గెలిచినా లక్ష లోపు మెజార్టీతో గెలుస్తారు అనుకున్నారు. కానీ అంచనాలకు మించి 3 లక్షల 49 వేల 165 మెజార్టీ తో సమీప బీ అర్ ఎస్ అభ్యర్థి మాలోతు కవిత పై కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు. మహబూబాబాద్ పార్లమెంట్లో పరిధిలో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా ఉండడం ఒక కారణమైతే. మరో కారణం బీ అర్ ఎస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకతకు తోడు బిజేపి అభ్యర్థి బలమైన అభ్యర్తికకపోవడంతో పాటు బిజేపి పార్టీ సైతం బలంగా లేదు. దీంతో నేడు వెలువడిన ఫలితాలతో ప్రజలు ఏక పక్షంగా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3 లక్షల మెజార్టీ సాధించారు. ఇక వరంగల్ పార్లమెంట్



పరిధిలో కూడా ఊహకందని మెజార్టీని సాధించింది కడియం కావ్య. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఢీ అంటే ఢీ అనే విధంగా పోటీపడ్డారు. ఇక్కడ త్రిముఖ పోటి నెలకొన్న. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరూ గెలిచిన 50 వేల లోపు మెజార్టీ వస్తుందని అంచన వేశారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ, ఆ అభ్యర్థి సైతం తక్కువ మెజార్టీ తో విజయం సాధిస్తామని అనుకున్నారు. కొన్ని ఎగ్జిట్ పోల్ సంస్థలు వరంగల్ పార్లమెంటులో బీజేపీ గెలుస్తుందని చెప్పారు. కానీ అంచనాలు తారు మారై కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఊహించని విధంగా 2 లక్షల 19 వేల 691 మెజార్టీతో సమీప బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై విజయం సాధించింది. కడియం కావ్యకు బీజేపీ పార్టీ అభ్యర్థి పై ఉన్న వ్యతిరేకత, బీఆర్ఎస్ అధికారానికి దూరం కావడం కలిసివచ్చిన అంశాలుగా చెప్పవచ్చు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలిచిన వరంగల్ తీర్పు, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా ఎంపీ వచ్చేసరికి ఓట్లు కాంగ్రెస్ కు మళ్ళాయి. ఏది ఏమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు స్థానాల్లో రికార్డ్ స్థాయీ మెజార్టీ రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పవచ్చు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2019 పార్లమెంటు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ 3 లక్షల 50 వేల 298 మెజార్టీ సాధించి రికార్డు సృష్టించగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2 లక్షల 19 వేల 691 మెజార్టీ సాధించింది. 2019 ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి టీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత లక్ష 46 వేల 600 మెజారిటీతో విజయం సాధించగా 2024లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ 3 లక్షల 49 వేల 165 మెజార్టీ సాధించి కవిత రికార్డులు బ్రేక్ చేశారు.



# కడపలో వైఎస్ షర్మిల ఓటమి

- **ఎపిలో ఎక్కడా ఖాతా తెరవని కాంగ్రెస్**
- **రాజకీయ జీవితంపై నీలినీడలు**

**కడప,జూన్4 (జనం సాక్షి):** వైఎస్ షర్మిల రాజకీయంగా ఓటమి చెందారు. కాంగ్రెస్ ద్వారా రాజకీయ జీవితం ప్రారంభించాలనుకున్నా ఆమెకు అవకావం దక్కలేదు. ఆమె పోటీ చేసిన కడపలో ఘోరంగా ఓటమి చెందారు. అవినాశ్ రెడ్డి చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. అలాగే కాంగ్రెస్ ఎక్కడా కాతా తెరవలేదు. కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎపిలో రాజకీయం ప్రారంభించిన ఆమెకు చేదు అనుభవమే మిగిలింది. ప్రతిపక్షనేత వైయస్ జగన్ అక్రమాస్తుల కేసులో 16 నెలలు చంచల్‌గూడ జైల్లో ఉంటే.. సోదరుడికి మద్దతుగా, పార్టీని ప్రజల్లో నిలబెట్టడం కోసం వేలాది కిలోమీటర్ల మేర ఆమె పాదయాత్ర సైతం చేసిందని పేర్కొంటున్నారు. ఇక 2019 ఎన్నికల్లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడంతో.. అతడితో విభేదాలు వచ్చాయని చెబుతున్నారు. దీంతో వైయస్ షర్మిల పక్క రాష్ట్రం తెలంగాణ వెళ్లి.. వైయస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించిందని వివరిస్తున్నారు. ఆ క్రమంలో ఆ రాష్ట్రంలో రాజకీయంగా వైయస్ షర్మిల తీవ్ర వ్యతిరేక పరిస్థితులను సైతం ఎదుర్కొన్నారని వైయస్ఆర్ అభిమానులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. దీంతో వైయస్ఆర్ టీపీని తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి కన్నతండ్రికి అత్యంత ఇష్టమైన కాంగ్రెస్ పార్టీలో ఆమె విలీనం చేశారని చెబుతున్నారు. అనంతరం ఏపీ పీసీసీ అధ్యక్ష బాధ్యతలు సైతం ఆమె చేపట్టారని.. దీంతో కడప లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి వైయస్ షర్మిల ఓడారని వారు వివరిస్తున్నారు. ఈ దశాబ్ద ప్రయాణంలో రాజన్న ముద్దుబిడ్డ వైయస్ షర్మిల పరిస్థితి దాదాపుగా అన్నింటిని కోల్పోయిందని వైయస్ఆర్ అభిమానులు అభిప్రాయ పడుతున్నారు. ఎందుకంటే వైయస్ జగన్‌తో ఉన్న రక్తబంధం తెగిపోయిందని.. అలాగే మెట్టినిల్లు తెలంగాణలో రాజకీయం చేసి... మళ్లీ పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ తిరిగి వచ్చేసిందని వివరిస్తున్నారు. తాజాగా కడప ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిందని చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తన తండ్రి తుది శ్వాస వరకు కొనసాగిన హస్తం పార్టీతోనే తన స్నేహ హస్తం ఇచ్చి కొనసాగిస్తుందా లేకుంటే.. అనుబంధం అత్మీయ అంతా ఒక బూటకం అంటూ సైలెంట్‌గా సైడ్ అయిపోతారా అని వైయస్ షర్మిల రాజకీయ భవిష్యత్తుపై మహానేత అభిమానులు ఓ విధమైన నిర్వేదంతో చర్చించుకుంటున్నారు.

# ఆదిలాబాద్ ఎంపిగా గోడం నగేశ్ గెలుపు

**కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 90652 ఓట్ల మెజారిటీ**



**ఆదిలాబాద్,జూన్4 (జనం సాక్షి):** ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ విజయం సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 90652 ఓట్ల మెజారిటీ సాధించారు. గోడం నగేష్ కు 5,68,168 ఓట్లు పోలయ్యాయి. ఆత్రం సుగుణకు 477 516 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు 137300 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్‌లో మూడో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు సత్తా చాటాయి. ఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ కౌంటింగ్ ప్రారంభం నుంచి ముందంజలో దూసుకుపోయారు. ఈయనకు ఉదయం 11.30 గంటల సమయానికి 2,74,423 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ 45,297 ఓట్ల తేడాతో వెనుకంజలో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు రెండు లక్షలకు పైగా ఓట్ల తేడాతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు.

# ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి

- **అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలకు మంచే చేశా**
- **రైతన్నలకు, విద్యార్థులకు ఎంతో మేలు చేశా**
- **ఫలితాలపై ఆవేదన వ్యక్తం చేసిన జగన్**

**అమరావతి,జూన్4 (జనం సాక్షి):** ఎన్నికల్లో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల అనంతరం తాడేపల్లిలోని నివాసంలో సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైతన్నలు చూయించిన ఆప్యాయత, ప్రేమానురాగాలు ఫలితాల్లో ఏమయ్యాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలిచాలని పెన్షన్ ను పెంచి అవ్వ,తాతల ఇంటి వద్దకే వెళ్లి అందజేశాం. వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. అక్క చెల్లెలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. జీరో వడ్డీ, ఆసరా, చేయూతను అందించాం, కోటి 5 లక్షల మంది అక్క చెల్లెళ్ల ప్రేమాభిమానులు ఏమయ్యాయో తెలియదని అన్నారు. పిల్లల చదువుల కోసం 12 లక్షల తల్లులు అకౌంట్లోకి డబ్బులు జమ చేశారు. 54 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి సహాయం ఇచ్చాం . వీరి ఆప్యాయతా ఏమైందో తెలియదని అన్నారు. కోట్లాది మందికి మంచి చేసినా ఎక్కడ పొరపాటు జరిగిందో ఊహించలేక పోతున్నామని జగన్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ప్రజల కోసం మేలు జరుగాలని తాపత్రయపడ్డాం. ఎప్పుడు చూడని విధంగా మార్పులు తీసుకువస్తూ పేదలకు అండగా పనిచేశాం. గొప్ప పనులు చేసినా తరువాత వారి అభిమానం, ఆప్యాయత ఏమైందో తెలియని వివరించారు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఓటమి నెపాన్ని ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తామని పేర్కొన్నారు. పేదలకు అండగా ఉంటాం . పేదల పక్షాన అసెంబ్లీ లో ప్రతిపక్షంగా గళం విప్పుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం. అంతకన్నా కష్టాలు ఇప్పుడు పెట్టినా కూడా సిద్ధంగా ఉన్నాం. సిద్ధంగా ఎదుర్కొంటామని ఆయన వెల్లడించారు.

# 'నామా'ను నిండా ముంచింది స్వయంకృతాపరాధమే

### నామా ఓటమిలో ఆ ఉద్యోగులది కీలక పాత్ర

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి):**

ఖమ్మంలో కనీ విని ఎరుగని స్థాయిలో టిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఓటమి పాలయ్యాడు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి చేతిలో నాలుగు లక్షల అరవై రెండు వేల పైచిలుకు తేడాతో ఓటమి పాలవడం ఎవరు ఊహించని పరిణామం. ఖమ్మం పార్లమెంటు చరిత్రలో ఇంతటి బలహీన అభ్యర్థి గతంలో ఎన్నడూ లేడు అనేది ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

**మూడు నెలలు ముందు గానే**

టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావును ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయంలో అధిష్టానం ఎంతో కాలం దోబూచులాడుతూ నామినేషన్‌కు ఒక రోజూ ముందుగా అభ్యర్థిని ప్రకటించింది..ఒకరోజు ముందుగా అభ్యర్థిని ప్రకటించడంతో హడావుడిగా రామసహాయం రఘురాం రెడ్డి వచ్చి నామినేషన్ వేశారు. నామా నాగేశ్వరరావుకు పార్టీ బలంతో పాటు తన సొంత సామాజిక వర్గం బలం కూడా తోడు అవుతుందని అందరూ భావించారు. అయితే నామ వద్ద పనిచేసే కొంతమంది ఉద్యోగులు నామ ఓటమికి కారకులయ్యారని పార్టీ శ్రేణులు అరోపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒక గ్రామానికి చెందిన నాయకుడు మధుకాన్ ఆఫీస్‌కి వెళ్లి కార్యకర్తలకు భోజనం కూపన్లు ఇవ్వమని అడిగితే మీ పక్కన నిజంగా జనం ఉన్నారని నమ్మకం ఏంటి..? వాళ్లను తీసుకొచ్చి చూపిస్తేనే కూపన్లు



ఇస్తానని ఉద్యోగి చెప్పడంతో ఆ నాయకుడు అవాక్కయ్యాడు. జరిగిన అవమానాన్ని సన్నిహితుల వద్ద చెప్పుకొని బాధపడ్డాడు. ఇలాంటి సందర్భాలు, సంఘటనలు లెక్కకు మించి ఉన్నాయి. ఈ కార్యాలయంలో పనిచేసే నామ పిఆర్ఓ నాగరాజు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు. రిపోర్టర్ల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఆ మొత్తం రిపోర్టర్లకు అందలేదు. అంతేకాకుండా యాడ్ ప్యాకేజీల కోసం వెళ్లిన రిపోర్టర్లకు అతని నుండి అవమానాలు, చిత్కారాలే ఎదురయ్యాయి. ఒక రిపోర్టర్ యాడ్ కోసం వెళితే యాడ్ ఇచ్చేది లేదు ఏదో కొంత ఇస్తాను తీసుకుంటే తీసుకోలేదు అంటే లేదు అని చెప్పి అవమానించడం గమనార్హం. చేసేదిలేక రిపోర్టర్ ఇస్తే సంస్థకు ఇవ్వండి లేకుంటే లేదు అని ఆ మొత్తాన్ని అతని మొహంపై వేసి రావడం వారి నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోంది.

**ఎవరినీ నమ్మని నామా..**

పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన నామా నాగేశ్వరరావు ఎవరిని నమ్మలేదు. కేవలం కొంతమంది వ్యక్తులు, తన సంస్థలో పనిచేసే ఉద్యోగులను మాత్రమే నమ్మి కార్యకర్తలను పూర్తిగా విస్మరించాడు. కిందిస్థాయి కార్యకర్తల్లో నామా పట్ల ఇది నామా పట్ల తీవ్ర వ్యతిరేకత రావడానికి కారణమైంది. అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలను ఆసరాగా చేసుకొని కార్యకర్తలను అక్కున చేర్చుకోవాల్సిన నామ వారికి కనీసం అందుబాటులో లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. కార్యాలయానికి వచ్చిన కార్యకర్తల కు కనీస గౌరవం ఇవ్వకుండా అక్కడి ఉద్యోగులు అవమానించడం శోచనీయం. ప్రచార సమయంలో నామాకు మంచి ఆదరణ వచ్చినప్పటికీ ఆయన అనుచరులు వ్యవహరించిన తీరుతో ఆ పార్టీకి కార్యకర్తలు దూరమయ్యారు. బూత్ కమిటీలకు సైతం కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో నామ ప్రచారం సాగింది. ఒక కంపెనీకి సీఈఓగా మాత్రమే వ్యవహరించినట్లుగా ప్రచారం నిర్వహించిన నామ తన ఉద్యోగులను మాత్రమే నమ్మి పూర్తిగా నట్టేట మునిగాడు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
05 జూన్ 2024

# నల్లగొండ పోరాటాల పురిటి గడ్డ కాంగ్రెస్ అడ్డ

- నల్లగొండలో మరోసారి ఎగిరిన కాంగ్రెస్ జెండా
- రెండు సిట్టింగు స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్
- తెలంగాణలోనే భారీ మెజారిటీ సాధించిన రఘువీర్ రెడ్డి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కదలని కారు.. మూడో స్థానానికే పరిమితం
- రెండవస్థానంతో పరువు నిలబెట్టుకున్న బిజెపి



**నల్గొండ బ్యూరో, జూన్ 4,(జనం సాక్షి)**

నలగొండ పోరాటాల పోరాటాల పురిటి గడ్డ కాంగ్రెస్ కు అడ్డాగా నిలిచింది. ఈ పోరాటాల కిల్లలో కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయ దుందుభి మోగించింది. నల్లగొండ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొందూరు రఘువీర్ రెడ్డి తెలంగాణలోని అత్యంత మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సైతం భారీ మెజారిటీతో గెలుపొందారు. నలగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో 17,25,465 ఓటర్లు ఉండగా 12,70000 వేల మంది ఓటర్లు ఓటు హక్కులను వినియోగించుకున్నారు.74.02 శాతం పోలింగ్ నమోదయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు వచ్చాయి.బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి కి 2,24431 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 2,18417 ఓట్లు వచ్చాయి. వీరిపై కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 5,59,906 లక్షల ఓట్లు తెలంగాణలోని అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల నిర్వహణ కొరకు 24 రౌండ్స్ ను అధికారులు ఏర్పాటు చేశారు, నల్లగొండ పార్లమెంట్ కౌంటింగ్ నిర్వహణలో 630 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంటు లో మొత్తం ఓటరు 18,80,585ఉండగా,13,88,680ఓట్లు పోలయ్యాయి. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కౌంటింగ్ నిర్వహణలో 650 మంది సిబ్బందికి పైగా పాల్గొన్నారు.140 రౌండ్స్‌ను అధికారులు ఏర్పాటు చేశారు.ఇందులో ఆలేరు నకిరేకల్ 23, జనగామ 20, భువనగిరి, తుంగతుర్తి 19, ఇబ్రహీంపట్నం మునుగోడు18 నియోజకవర్గాల వారీగా రౌండులను ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి 6,23,7620 ఓట్లు వచ్చాయి,బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు 40,1513 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కు 2,54,838 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి 2,22,249 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నలగొండ నుంచి పార్లమెంట్ సభ్యులుగా 2014లో గుత్తా సుఖేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందారు, 2019లో ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు. 2024లో కుందూరు రఘువీర్ రెడ్డి విజయ ఢంకా మోగించారు. భువనగిరి పార్లమెంటు నుండి 2014లో బూర నర్సయ్య గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందారు. 2019లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచారు. 2024 లో చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించారు. నలగొండ, భువనగిరి పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అత్యధిక మెజార్టీ సాధించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

**నల్లగొండ నా బలం నా బలగం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, బోనగిరి పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో గెలిపించిన నా నలగొండ ప్రజలే నా బలగం నా బలం అన్నారు. ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన నా బలగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా నన్ను అత్యంత ఆదరణ చూపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని, నా పార్లమెంటు ప్రజల కొరకు అనునిత్యం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపడతానన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ ఉమ్మడి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు ఆదరణ ఆదరించి ఇంత పెద్ద మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకు వారి రుణం తీర్చుకోలేనిది అన్నారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానన్నారు.

**రెండో స్థానంతో సరిపెట్టుకున్న బిజెపి**

నల్లగొండ ,భువనగిరి స్థానాలలో బిజెపి పార్టీ మొదటి రౌండ్ నుండి చివరి వరకు రెండో స్థానం దక్కించుకుంది. బిజెపి పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యంత ఓటింగ్ శాతాన్ని పెంచుకుంది. అదేవిధంగా నల్లగొండలో మొదటి రౌండు నుండి 24 రౌండ్ వరకు రెండవ ప్రాణంతో పట్టు నిలుపుకుంది. నల్లగొండ ,భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి చివరి వరకు మూడో స్థానానికి పరిమితమైంది. కదలని కారులాగనే ఉంది. ఏదేమైనా నల్లగొండ, భువనగిరి కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా నిలిచింది.





# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.మంగళవారం నల్గొండ ఎంపీగా రికార్డు మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సూర్యాపేట నియోజకవర్గం నుండి కుందూరు రఘువీర్ రెడ్డికి 70 వేల భారీ మెజారిటీ రావడంలో కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్క గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి భారీ మెజారిటీ తీసుకుని వచ్చారని అన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఎన్నికల కోడ్ వలన ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయాయని, కోడ్ తరువాత జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సూర్యాపేట లో అధికారులతో సనీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి పథకాల అమలుపై చర్చిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## కౌంటింగ్ ప్రక్రియ పరిశీలన



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మంగళవారం జరిగిన లోక్ సభ ఎంపీ కౌంటింగ్ లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ కౌంటింగ్ కేంద్రాలలో కౌంటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా దాదాపు 450 మందికి పైగా ఉద్యోగులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి కేంద్రములో 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ సందర్భంగా పటిష్ఠ ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు సూర్యనారాయణ, వేణుమాధవ్, శ్రీనివాస్ తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి రవాణా చేసేవారిపై
# ఉక్కుపాదం మోపాలి

**ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ**




**ఇల్లందు (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు.నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. సరిహద్దులో ఉన్న ఇతర జిల్లాల రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరించి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు.గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలని సూచించారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన టి ఎస్ ఎన్ ఏ బి వారి సూచనలతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్,ఒరిస్సా రాష్ట్రాల నుండి నిషేధిత గంజాయిని తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాలకు నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నిషేధిత గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

## బీఆర్ఎస్ కుటుంబంలో సభ్యుడిని అయినందుకు
# గర్వంగా ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించారు. తనను నమ్మి నాగర్‌కర్నూలు ఎంపీ టికెట్ కేటాయించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అగ్రనాయకత్వం ఇచ్చిన బాధ్యతను విజయవంతంగా నిర్వహించలేకపోయానన్న నిరాశ కొంత ఉన్నప్పటికీ.. విశాలమైన బీఆర్ఎస్ పార్టీ కుటుంబంలో ఒక సభ్యుడి అయినందుకు గర్వంగా ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో వ్యయప్రయాసలకు ఓర్చుకుని.. అధికార పార్టీ ప్రతికూల చర్యలకు లొంగకుండా.. దాడులకు బెదరకుండా పార్టీని నమ్ముకుని తనను జనంలోకి నడిపించిన బీఆర్ఎస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా.గువ్వల బాలరాజు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి అలాగే జెండా మోసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, సమన్వయకర్తలకు, సోషల్‌మీడియా వారియర్స్‌కు, స్వేరోలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తనను విశ్వసించి 3,21,343 అమూల్యమైన ఓట్లతో ఆశీర్వదించిన ప్రతి ఓటరుకు పాదాభివందనం తెలిపారు. మీ రుణం తీర్చుకోవడానికి వచ్చే ఏ అవకాశాన్ని వదలనని ప్రమాణం చేశారు. ఇక నాగర్‌కర్నూలు ఎంపీగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి అభినందనలు తెలిపారు.



## ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు




**నల్లగొండ బ్యూరో, జూన్ 4 (జనంసాక్షి) :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ ఫినిషింగ్, కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, దాసరి హరిచందన, ఏందిరా ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్య వంశీ లు ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా అని చెప్పి దుప్పలపల్లి కౌంటింగ్ కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తో కలిసి ఓట్ల లెక్కింపు సరళిని పరిశీలించారు. నియోజకవర్గాల వారిగా కౌంటింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు జారీ చేశారు. కౌంటింగ్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలతో సిబ్బంది కౌంటింగ్ లో నిమగ్నమయ్యారు.

# ఆనందోత్సవాల మధ్య తెలుగు తమ్ముళ్ల సంబరాలు



**మణుగూరు, జూన్ 04 (జనంసాక్షి) :** మణుగూరు మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం టీడీపి శ్రేణులు అభిమానులు మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు కార్యదర్శి వాసిరెడ్డి చలపతి రావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలో రావడం హర్షణీయమన్నారు..పడి ఎగిసిన కెరటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఇందుకు తగ్గట్టుగానే ఉవ్వెత్తిన ఎగిసి పడిన యువకెరటంలా సార్వత్రిక ఎన్నికల్లో విజయదుందుభి మోగించింది. ఒకటి కాదు రెండు కాదు నాలుగు దశాబ్దాల పాటు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ వచ్చిన ఈ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు మునుపెన్నడూ లేని విధంగా క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొని, వాటిని అధిగమించింది. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ పని అయిపోయిందన్న సూటిపోటి మాటలు ఆనవాళ్లే లేకుండా చేస్తామన్న హెచ్చరికలు నిజమయ్యాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇక రాదని మరికొందరి బెదిరింపులు, భౌతిక దాడులు, అక్రమ అరెస్టులు, అధినేత చంద్రబాబు సైతం జైలు కెళ్లటం వంటి అనేక సంక్షోభాలను తట్టుకుంటూనే ప్రజా మద్దతును కూడగట్టి జయకేతనం ఎగురవేసింది. అధికార పార్టీ ఎత్తుగడల్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, సవాళ్లను సమర్థంగా అధిగమిస్తూ, ఎన్ని ఇబ్బందులు తలెత్తినా పోరాట కొనసాగించిన చంద్రబాబు తన రాజకీయ చాణిక్యం తో మరోసారి సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి మండల నాయకులు మల్లిడి లోకేష్, యార్లగడ్డ రాజా, కొల్లు శీను, యు వి రాంబాబు, పూర్ణ ,హరి, బచ్చల సుమేష్, చావా రామారావు, మద్దెల భద్రయ్య, ఖమూర్నిషా బేగం, చావా శ్రీదేవి, మల్లయ్య టీడీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ గేట్ రాడ్, శెట్టర్ల దొంగలను పట్టుకున్న పోలీసులు

**నేరేడుచర్ల (జనంసాక్షి) న్యూస్ :** నేరేడుచర్ల పట్టణ పరిధిలో ఉన్న జాన్ పహాడ్ మేజర్ ఎన్ఎస్‌పి కెనాల్ మీద గల గేట్ రాడ్,షట్టర్‌లు, గేర్ బాక్స్‌లను దొంగిలించినట్లు వర్క్ ఇన్స్పెక్టర్ రెబ్బ రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన వేముల రాజు, వేముల శ్రీకాంత్‌లను మంగళవారం పట్టుబడి చేసి దొంగతనం చేసిన సొత్తును స్వాధీనం చేసుకొని వారిని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై చెప్పారు.

## వెయ్యి రూపాయలలోపు బెస్ట్ స్మార్ట్ వాచ్‌లు


వెయ్యి రూపాయలలోపు అందుబాటులో ఉన్న మరో బెస్ట్ స్మార్ట్ వాచ్‌లలో బీట్ ఎక్స్‌పీ మార్వ్ నియో స్మార్ట్ వాచ్ ఒకటి. ఈ వాచ్‌లో 100కిపైగా స్పోర్ట్స్ మోడ్‌లు ఉన్నాయి. అలాగే ఆరోగ్యపరంగా కూడా హార్ట్ మానిటరింగ్‌తో పాటు మరెన్నో ఫీచర్లను అందించారు. ఈ వాచ్‌లో ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్‌ను ఇచ్చారు. ఈ వాచ్ ధర రూ.999గా నిర్ణయించారు. వెయ్యి రూపాయల లోపు అందుబాటులో ఉన్న బెస్ట్ స్మార్ట్ వాచ్‌లలో బోట్ ఎక్స్‌టెండ్ వాచ్ ఒకటి. అమెజాన్‌లో ఈ వాచ్ రూ. 999కి అందుబాటలో ఉంది. ఈ వాచ్‌లో 1.69 ఇంచెస్‌తో కూడిన స్క్రీన్‌ను అందించారు. ఇందులో స్లీప్ మానిటర్, వాటర్ రెసిస్టెన్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. తక్కువ ధరలో అందుబాటులో ఉన్న మరో బెస్ట్ స్మార్ట్ వాచ్‌లలో ఫైర్ బోల్ట్ నింజా 3 ప్లస్ ఒకటి. ఈ వాచ్ అమెజాన్‌లో రూ. 999కి అందుబాటులో ఉంది. ఫీచర్ల విషయానికొస్తే ఈ స్మార్ట్ వాచ్‌లో 1.83 ఇంచెస్‌తో కూడిన డిస్‌ప్లేను అందించారు. ఇక ఈ వాచ్‌లో 100 కంటే ఎక్కువ స్పోర్ట్స్ మోడ్‌లు ఉన్నాయి. తక్కువ ధరలో అందుబాటులో ఉన్న మరో బెస్ట్ స్మార్ట్ వాచ్ నాయిస్ వివిడ్ కాల్ 2 ఒకటి. ఈ వాచ్‌లో 1.85 ఇంచెస్‌తో కూడిన హెడ్‌డీ డిస్‌ప్లే స్క్రీన్‌ను అందించారు. బ్లూటూత్ కాలిం గ్‌తో ఈ వాచ్ పనిచేస్తుంది. అలాగే ఇందులో 68 వాటర్‌ప్రూఫ్, ఏడో రోజుల బ్యాటరీ లైఫ్ లాంటి ఫీచర్లను అందించారు. ఈ వాచ్ అమెజాన్‌లో రూ.999కి అందుబాటులో ఉంది. టాగ్ వెర్వ్ నియో స్మార్ట్ వాచ్ ధర రూ.719కి అందుబాటులో ఉంది. ఈ వాచ్ ప్రముఖ ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌లో అందుబాటులో ఉంది. ఫీచర్ల విషయానికొస్తే ఇందులో 1.69 ఇంచెస్‌తో కూడిన డిస్‌ప్లేను అందించారు. అలాగే ఇందులో 60 ప్లస్ స్పోర్ట్స్ మోడ్స్‌ను ఇచ్చారు.

# ధమాల్

### కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

### కేవలం 15 నిమిషాల్లో రూ.30 లక్షల కోట్లు ఆవిరి

**న్యూఢిల్లీ:** లోక్ సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తారని ప్రజలు చూస్తున్నారు. అదే సమయంలో స్టాక్ మార్కెట్ కూడా పుంజుకుంది. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో పుంజుకుంది. చాలా మంది పెట్టుబడిదారులు లాభాల ముఖం చూసేందుకు డబ్బును కుమ్మరించారు. అయితే ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే స్టాక్ మార్కెట్‌లో అల్లకల్లోలం ఏర్పడింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. ఉదయం ఏడు గంటలకు మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ పతనమైంది. 15 నిమిషాల్లోనే మార్కెట్ నుంచి 14 లక్షల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయి. తాజా వార్తల ప్రకారం స్టాక్ మార్కెట్ లో 21 లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఎన్నికల తర్వాత స్టాక్ మార్కెట్ మందగించిన చోట ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్టాక్ మార్కెట్ పుంజుకుంటుంది. జూన్ 1న చివరి రౌండ్ పోలింగ్‌లో ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. ఇక ఎగ్జిట్ పోల్ ప్రివ్యూ చూసిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. సెన్సెక్స్ సూచీ 76,000 దాటింది. నిఫ్టీ కూడా 23 వేల మార్క్‌ను దాటింది. అయితే ఈరోజు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే అందుకు పూర్తి విరుద్ధమైన చిత్రం కనిపించింది. మంగళవారం ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ సూచీ 2100 పాయింట్లు పడిపోయింది. కొద్దిసేపటికే ఇండెక్స్ 2700 పాయింట్లు పడిపోయింది. మరోవైపు నిఫ్టీ ఇండెక్స్ కూడా 22,450 దిగువకు పడిపోయింది. ఉదయం 11 గంటలకు సెన్సెక్స్ 4100 పాయింట్లు పతనమైంది. నిఫ్టీ కూడా 22,100 పాయింట్లకు పడిపోయింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఆర్‌ఐఎల్, ఐసిఐసిఐ బ్యాంక్ దాదాపు 11 శాతం పడిపోయాయి. కాగా .. మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5,000 పాయింట్లకు పైగా క్షీణించింది. ఒక అంచనా ప్రకారం, ఈరోజు మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40 లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5000 పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతిపెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే ఈరోజు ప్రారంభమైన పతనం ఎంతకాలం కొనసాగుతుందో కచ్చితంగా చెప్పలేం. ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లపాటు సుస్థిరమైన పాలన అందించగలదని భరోసా ఇచ్చిన తర్వాత మార్కెట్ రికవరీ కనిపిస్తోంది.



ఈ గత స్టాక్ మార్కెట్ క్రాష్ అయిన సంఘటనలు:

1992: హర్షద్ మెహతా కుంభకోణం: స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ గా పేరుగాంచిన హర్షద్ మెహతా స్టాక్, ఆర్థిక అవకతవకలు 1992లో వెలుగులోకి వచ్చాయి. ఆ ఒక్క ఏడాదిలో సెన్సెక్స్ 50 శాత పాయింట్లకు పైగా పతనమైంది. ఆ కాలంలో ఇన్వెస్టర్లు రూ.4,000 కోట్లు నష్టపోయారు.

2008: US ఆర్థిక సంక్షోభం: యునైటెడ్ స్టేట్స్‌లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతదేశం మినహాయింపు కాదు. జనవరి 21, సోమవారం ఒక్కరోజే సెన్సెక్స్ దాదాపు ఒకటిన్నర వేల పాయింట్లు పడిపోయింది. 20,000 పాయింట్లకు పైగా స్థాయిలో ఉన్న సెన్సెక్స్.. ఆ ఏడాది చివర్లో 10,000 పాయింట్ల దిగువకు పడిపోయింది.

2015-2016: డీమోనిటైజేషన్, గ్లోబల్ ఫినామినేన్: 2015, 2016లో భారతదేశ సెన్సెక్స్ 30 శాతంకి పైగా తగ్గుదల కనిపించింది. తొలుత కొన్ని అంతర్జాతీయ పరిణామాలు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. చైనా తన కరెన్సీ యువాన్ విలువను తగ్గించింది. యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాలని బ్రిటన్ నిర్ణయించింది. ఈ రెండు పరిణామాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతేకాకుండా, చమురు ధరలు పడిపోవడం, గ్రీస్ రుణ సంక్షోభం కూడా గాయానికి తోడయ్యాయి. బ్యాంకుల నిరర్థక ఆస్తుల పెరుగుదల, ఇతర ఆర్థిక సంక్షోభాలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. 2016లో ప్రభుత్వం తీసుకున్న డీమోనిటైజేషన్ చర్య భారత ఆర్థిక మార్కెట్‌ను మరెక్కడా లేని విధంగా కదిలించింది. నవంబర్ 2016 నెలలో సెన్సెక్స్, నిఫ్టీ నాలుగు రోజుల్లో 4% పెరిగాయి. 6 శాతం క్షీణించింది.

2020: కోవిడ్ సంక్షోభం: 2020లో కోవిడ్ మహమ్మారి ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసింది. దాని పర్యవసానాలు మానవజాతి ఇంతకు ముందెన్నడూ చూడనివి. ఒక్క వారంలోనే సెన్సెక్స్ దాదాపు 14,000 పాయింట్లు పడిపోయింది. మార్చి 23, 2020న, సెన్సెక్స్ లోయర్ సర్క్యూట్‌కు చేరుకోవడంతో ట్రేడింగ్ 45 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఇలా పదిరోజుల్లో రెండుసార్లు జరిగింది. దీనికి తోడు 2004 లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఓడిపోవడంతో మార్కెట్ కూడా కుదేలైంది. అప్పుడు కూడా స్టాక్ మార్కెట్ పతనమైంది. ఈ ప్రత్యేక తిరోగమన సమయంలో మార్కెట్ రికవరీ కాలం ఎదుర్కొంది. కొన్నిసార్లు కోలుకోవడానికి ఒకటి నుండి ఒకటిన్నర సంవత్సరాలు పట్టవచ్చు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 505 | ₹ 66 |
| వరంగల్ | ₹ 505 | ₹66 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹72,870 (24 క్యారెట్లు) | ₹ 66,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹67,450 (22 క్యారెట్లు) | ₹73,850 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹98,500

## ప్రకటనల్లో 100% పళ్ల రసం పదాలను తొలగించండి

**ఆహార సంస్థలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశం**

దిల్లీ: ప్రకటనలు, ప్యాకేజ్డ్ ఉత్పత్తుల లేబుళ్లపై '100% పళ్ల రసం' పదాలను సత్వరం తొలగించాలని ఆహార వ్యాపార ఆపరేటర్ల (ఎఫ్‌బీఓ‌ల)ను ఆహార నియంత్రణ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశించింది.
ఇప్పటికే తయారైన ఉత్పత్తుల ప్యాకేజీలపై 2024 సెప్టెంబరు 1లోగా తొలగించాలని అన్ని ఎఫ్‌బీఓలకు సూచించింది. పలు సంస్థలు తమ ఉత్పత్తుల్లో 100% పళ్ల రసం ఉంటుందని ప్రచారం చేస్తున్న విషయాన్ని గుర్తించి, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ చర్యలు చేపట్టింది. 2018 ఆహార భద్రత, ప్రమాణాలు (ప్రకటనలు, క్లెయిమ్‌లు) ప్రకారం 100 శాతం పళ్ల రసం అని పేర్కొనడానికి వీలులేదని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. ఇటువంటి ప్రకటనలు ఇవ్వడం వినియోగదారులను తప్పుదోవ పట్టించడమేనని స్పష్టం చేసింది.

## ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

- భారీ నష్టాల్లో కొనసాగిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల సంపద ఆవిరి
- భారీగగా పెరిగిన బండగారం, వెండి ధరలు

**ముంబై:** సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్ర ఒడిదుడుకు లతో సాగుతూ ఇన్వెస్టర్లు భారీ నష్టాలు మిగిల్చాయి. అంచనాలకు విరుద్ధంగా ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య భీకర పోరు సాగుతుండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మదుపరుల ఊగిసలాట మధ్య మార్కెట్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 5000 పాయింట్లు పైగా కుప్పకూలింది. పలు కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. స్టాక్ మార్కెట్ల పతనంతో ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల విలువైన సంపద ఆవిరైంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల మధ్య స్టాక్ మార్కెట్‌లో భారీ సందడి నెలకొంది. దీంతో స్టాక్ మార్కెట్‌లో రికార్డు పతనం ప్రభా వం బంగారం, వెండి ధరలపై కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో గందరగోళం ఏర్పడిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో ఈరోజు ఫ్యూచర్స్ మార్కెట్‌లో బంగారం ధర దాదాపు రూ.500 పెరిగింది. దీంతో ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,950గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.73,020కి పెరిగింది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.72,870కి చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర రూ. 66,800కి చేరింది. మరోవైపు వెండి రేటు కూడా 500 రూపాయలు పెరిగింది. దీంతో నేడు ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.94,000కు చేరుకుంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 98500, ముంబైలో కిలో వెండి ధర రూ. 94,000, చెన్నైలో కిలో వెండి ధర రూ. 98500, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 94000, కేరళలో కిలో వెండి ధర రూ. 98,500కు చేరింది. అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ఆధారంగా బంగారం ధర ప్రతిరోజూ నిర్ణయించ బడుతుంది. అందుకు తగ్గట్టుగానే గత కొన్ని నెలలుగా బంగారం ధరల్లో మార్పు కనిపిస్తోంది. చైనా, రష్యా, సహా పలు దేశాలు డాలర్ల బదులు బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం వల్ల బంగారం ధర పెరుగుతూ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు బంగారం ధర పెరగడంతో మధ్యతరగతి, నగల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

## ఐసీఏఐ హైదరాబాద్ ఛాప్టర్‌కు నూతన మేనేజింగ్ కమిటీ

హైదరాబాద్: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ), హైదరాబాద్ ఛాప్టర్‌కు నూతన మేనేజింగ్ కమిటీని ఎన్నుకున్నారు. 2024-25 సంవత్సరానికి ఈ కమిటీ బాధ్యతలు నిర్వహిస్తుంది. డాక్టర్ లావణ్య కందూరి ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. కార్పొరేట్‌తో పాటు బోధనా రంగంలో ఆమెకు విశేష అనుభవం ఉంది. ప్రస్తుతం ఆమె మాన్న న్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్‌గా ఉన్నారు.

# ఎన్నికల్లో ఘోర ఓటమి

### సిఎం పదవికి జగన్ రాజీనామా



**అమరావతి,జూన్4(జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమిని అంగీకరిస్తూ సీఎం పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌కు తన రాజీనామా లేఖ పంపించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి వైసీపీ ఘోర పరాభవం పాలైంది. కనీసం జనసేన పార్టీ సాధించినన్ని సీట్లు కూడా చేజిక్కించుకోకపోయింది. ఎన్నికల ముందు 'వై నాట్ 175' అన్న వైసీపీ నేతలు ఇప్పుడు ఎన్నికల ఫలితాలు చూసి ఒక్కసారిగా ఖంగుతిన్నారు. బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, బుగ్గన రాజేంద్రనాథ్, అంజాద్ బాషా, ఉషశ్రీ చరణ్, రాజన్న దొర, కొట్టు సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా, కాకాణి గోవర్ధన్ రెడ్డి, దాడిశెట్టి రాజా, అంబటి రాంబాబు, విడదల రజిని, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, చెల్లబోయిన వేణు, జోగి రమేశ్ సహా పలువురు కీలక నేతలు ఓటమి చెందారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు, నేతలు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఓటమికి బాధ్యత వహిస్తూ సీఎం పదవికి జగన్ రాజీనామా చేసేశారు.

ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ కూటమి అభ్యర్థులే లీడింగ్‌లో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 132 స్థానాల్లో లీడింగ్‌లో ఉండగా.. ఆరు స్థానాలకుపైగా కైవసం చేసుకుంది. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగింది. ఇక జనసేన 21 స్థానాలు, బీజేపీ 8 స్థానాల్లో గెలుచుకుంది

**జాతీయం అంతర్జాతీయం**

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు కెసిఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,జూన్4(జనంసాక్షి) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన టీడీపీ-నసేన కూటమికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారిక వైసీపీ పార్టీకి ప్రజలు భారీ షాకిచ్చారు. 175 స్థానాలకు 175 స్థానాల్లో గెలుస్తామన్న వైఎస్ జగన్ అంచనాలను తలకిందులు చేస్తూ టీడీపీ కూటమికి పట్టం కట్టారు. టీడీపీ కూటమి 164 సీట్లలో గెలుపొందగా.. వైసీపీ కేవలం 10 సీట్లలోనే ఆధిక్యంలో ఉంది. కాగా, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమిని అంగీకరించిన వైఎస్ జగన్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపించారు.

# యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు

- గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి
- 35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు



**న్యూఢిల్లీ, జూన్ 4 (జనంసాక్షి) :** ఢిల్లీలో అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ఉత్తరప్రదేశ్ గుండా వెళ్లాలని చమత్కరిస్తుంటారు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా 80 సీట్లు ఉన్నాయి. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ మెరుగైన ఫలితాలను రాబట్టింది. ప్రధాని మోదీ స్వయంగా యూపీలోని వారణాసి నుంచి రెండు సార్లు ఘనవిజయాన్ని నమోదు చేశారు. బీజేపీకి రాజకీయ కేంద్రంగా ఉత్తరప్రదేశ్ ఉంటుంది. రామాలయం వంటి సున్నితమైన అంశాన్ని ఆయుధంగా రాజకీయాలు చేసే ఈ పార్టీకి యూపీ ముఖ్యమైన రాష్ట్రం. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు పలుమార్లు రామ మందిర ప్రస్తావన తెచ్చారు. కానీ, ఈ సారి ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోతున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇండియా కూటమి అనుకున్నదానికంటే అద్భుతమైన ఫలితాలను రాబట్టుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలి రౌండ్‌లలో ఇండియా కూటమి.. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగా బీజేపీని కట్టడి చేస్తున్నదని అర్థమవుతున్నది. యూపీలో 80 పార్లమెంటు స్థానాల్లో ఫలితాల సరళి ఇలా ఉన్నది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ప్రకారం 80 సీట్లల్లో బీజేపీ 35 స్థానాల్లో, సమాజ్‌వాదీ 34 స్థానాల్లో, కాంగ్రెస్ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. ఇండియా కూటమి 42 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ఎన్డీయే కూటమి 38 సీట్లల్లో ముందంజలో ఉన్నది. అనూహ్యంగా ఇక్కడ బీఎస్పీ ఒక్క సీటులోనూ ఆధిక్యంలో లేదు. కాగా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై వెనుకబడ్డారు. రాహుల్ గాంధీ ఈ సారి అమేథీలో కాకుండా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నుంచి బరిలో నిలిచి లీడ్‌లో ఉన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని అమేథీలో ఓడించి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్మృతి ఇరానీ ప్రస్తుతం ఈ స్థానంలో వెనుకంజలో ఉన్నది. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి 64 సీట్లు గెలుచుకుంది. ఇందులో 62 స్థానాలను బీజేపీ గెలిచింది.


## 9న సిఎంగా చంద్రబాబు ప్రమాణం

### సంపూర్ణ మెజార్టీతో టిడిపి శ్రేణుల సంబరాలు

**అమరావతి,జూన్4(జనంసాక్షి) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కనీ వినీ ఎరుగని విజయం సాధించడంతో చంద్రబాబు ప్రమాణ స్వీకారం అంశంపై చర్చలు మొదలయ్యాయి. ఈ నెల తొమ్మిదో తేదీన అమరావతిలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. వైసీపీ గెలుస్తుందని తొమ్మిదో తేదిన విశాఖలో జగన్ ప్రమణస్వీకారం చేస్తారని ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. అయితే టీడీపీ గెలుస్తుందని.. చంద్రబాబు అమరావతిలోనే ప్రమాణం చేస్తారని ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు అనూహ్యమైన విజయం సాధించడంతో అమరావతిలో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయనున్నారు. 9న ఆయన సిఎంగా ప్రమాణం చేయను న్నారు. ఈ క్రమంలో రాత్రికి పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు చర్చలు జరుపనున్నారు. ఇదిలావుంటే ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. విజయం దిశగా కూటమి అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తెదేపా కార్యాలయానికి కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో సందడి నెలకొంది. అదేవిధంగా విశాఖ, మంగళగిరిలోని తెదేపా కార్యాలయాల వద్ద పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

# ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేస్తాం

- 5కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన
- కక్షపూరిత ధోరణితో పాలన చేయబోం
- రైతులు, మహిళల సమస్యలకు పెద్దపీట
- జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి



**అమరావతి,జూన్4(జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌లోని 5 కోట్ల మంది ప్రజలు చారిత్రత్మాక తీర్పును ఇచ్చారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ ఎన్నికల్లో పోటీ చేసినా 21 అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానంలో విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్, వైసీపీ శ్రేణులు తమకు శత్రువులుకారని తేల్చిచెప్పారు. కక్ష సాధింపు చర్యలకు ఇది సమయం కాదని 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బలమైన పునాది వేసే సమయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా జవాబుదారితనంతో పనిచేస్తామని వెల్లడించారు. ఇక ఏపీకి చీకటి రోజులు ముగిసాయని అన్నారు. కూటమి ఏపీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. జనసేన 21 కి 21 సీట్లు గెలుస్తుందని అనుకోలేదు. భారతదేశంలో ఇంతవరకు జనసేనకు తప్పా ఏ పార్టీకి ఈ ఘనత దక్కలేదని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకు, ఆడబిడ్డలకు రక్షణగా ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. మెగా డీఎస్సీ బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉంటాయని ధీమాను వ్యక్తం చేశారు. పరిపాలనలో రాజకీయం ఉండదని భరోసా ఇచ్చారు. 2019లో నేను ఓడిపోయినా నాకున్న మానసిక స్థితి ఎలా ఉందో నేడు గెలిచినా అదే మానసిక స్థితి నాలో ఉందని, అదే ధైర్యంతో ఉన్నానని పేర్కొన్నారు. గెలుపు భయమేసినా అంతకంటే రెట్టింపుగా పనిచేసే బాధ్యత తమపై ఉందని అన్నారు. జనసేన ధర్మం కోసం నిలబడిందని, ఎన్నికల్లో ధర్మమే మన కోసం నిలబడిందని అన్నారు. వచ్చే రోజుల్లో నిర్మాణాత్మకంగా పనిచేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకు చసేవచేసే లక్ష్యం మాదని, అందుకే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం అన్నారు. జవాబుదారీతనంతో కూడిన రాజకీయ ప్రభుత్వం, ఆలోచనా విధానం ఉంటుందన్నారు.

జీవితమంతా దెబ్బలు తింటూ, మాటలు పడుతూ ఎదుగుతూ వచ్చాను. ఇకపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సి ఉంటుంది. ఈ విజయం జనసేన, జనసైనికులు, వీరమహిళలది మాత్రమే కాదు. ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షదన్నారు. మార్పు కావాలి. పాలన మారాలి. ఆలోచన నుంచి వచ్చిన విజయమిది. యువత, ఆడబిడ్డలు పడిన ఇబ్బందులను మరచిపోలేదు. రోడ్లు వేయకుండా గుంతలు వేశారు. అరాచకాలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత మాది. అధికారులపై రాజకీయ ఒత్తిడి ఉండదు. రైతుకు కష్టమొస్తే అక్కున చేర్చుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. రాజకీయాల్లో నాకు డబ్బు అవసరం లేదు. డబ్బుకోసం, పేరుకోసం రాజకీయాల్లోకి రాలేదని పవన్ స్పష్టం చేశారు.

పిఠాపురం నుంచి బరిలోకి దిగిన పవన్ కళ్యాణ్ ను ఓడించడం కోసం అధికార వైసీపీ ప్రభుత్వం రాజకీయ ఉద్దండులను రంగంలోకి దింపింది. స్వయంగా సిఎం జగన్ .. వైసీపీ అభ్యర్థి వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సిఎం పదవిని ఇస్తానని ప్రకటించారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ గెలుపు నల్లేరు మీద నడకలా సాగింది. పవన్ మీద అభిమానంతో మెగా హీరోలు మాత్రమే కాదు అనేక మంది మేము సైతం అంటూ మద్దతు తెలిపారు.

# అమేథీలో ఓడిన స్మృతి ఇరానీ

### కిశోరీలాల్ శర్మను అభినందించిన ప్రియాంక

**లక్నో :** ఉత్తరప్రదేశ్ అమేథీలో బీజేపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిశోరీ లాల్‌శర్మ గెలిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కిశోరీని అభినందించారు. ఆయన ప్రియాంకా గాంధీ ఎప్పుడో ధీమా వ్యక్తం చేశానని ఎక్స్ లో తెలిపారు. శుభాకాంక్షలు కిశోరీ భయ్యా అని ట్విట్ చేశారు. ఆయన 1.8లక్షల ఓట్ల తేడాతో స్మృతి ఇరానీపై విజయం సాధించారు. ఈయన గెలుపుకోసం ప్రియాంక గాంధీ విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గతంలో కంటే తక్కువ సీట్లతో బీజేపీ సరిపెట్టుకుంది. దేశ రాజకీయాల్లో కీ రోల్‌ప్లే చేసే ఉత్తరప్రదేశ్ లోక్ సభ స్థానాలు ఎక్కువ శాతం ఇండియా కూటమి గెలుచుకుంది.

## ఢిల్లీలో ఏడు సీట్లు బిజెపి వశం

### సత్తా చాటలేకపోయిన ఆప్

**న్యూఢిల్లీ,జూన్4(జనంసాక్షి) :** ఢిల్లీలో అధికారంలో ఉన్న 'ఆమ్ ఆద్మీ పార్టీ', ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పుడు చక్రం తిప్పి, గత ఎన్నికల్లోనూ గట్టి ఉనికిని చాటుకున్న మాయావతి సారథ్యంలోని బీఎస్పికి 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయి. 2019 ఎన్నికల్లో ఒక్క పార్లమెంటు స్థానం కూడా గెలుచుకోని 'ఆమ్ ఆద్మీ పార్టీ' ఈసారి (2024) కూడా ఎన్నికల్లోనూ ఖాతా తెరవకుండానే చతికిలపడింది. బీజేపీ మరోసారి ఢిల్లీలోని 7 లోక్‌సభ నియోజకవర్గాల్లో విజయకేతనం ఎగురవేసింది. కొద్దిలో కొద్దిగా ఊరట అన్నట్టుగా 'ఆప్' పంజాబ్‌లో ఒక సీటు గెలుచుకుంది. ఉత్తరప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, దళిత పవర్‌హౌస్‌గా పేరున్న మాయావతి పార్టీ బీఎస్పీ ఈసారి ఖాతా తెరవకుండానే చతికిలపడింది. బీఎస్పీ మొత్తం 80 సీట్లలో పోటీ చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడం ఆ పార్టీని విస్తుపోయేలా చేసింది. 68 ఏళ్ల మాయావతి 1995, 1997, 2002, 2007లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఎంపీగా కూడా సేవలందించారు.

## టిటిడి ఛైర్మన్ పదవికి భూమన రాజీనామా

**తిరుమల,జూన్4(జనంసాక్షి) :** తిరుమల, తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవికి భూమన కరుణాకర్ రెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని టీటీడీ ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అనుంగ అనుచరుడిగా పేరున్న భూమన చిత్తూరు నియోజకవర్గం నుంచి 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. సంవత్సరం క్రితం వైఎస్ జగన్ అతడికి టీటీడీ ఛైర్మన్‌గా నియమించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భూమన పోటి చేయకుండా అతడి కుమారుడు అభినయ్ రెడ్డిని వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయించారు. అయితే అతడు ఓడిపోవడంతో పాటు రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో తన పదవికి రాజీనామా చేశారు.

# కేసీఆర్, వినోద్ రికార్డులు బద్దలుకొట్టిన బండి



- 2 లక్షల 25వేల పైచిలుకు ఓట్లతో విజయ కేతనం ఎగరేసిన సంజయ్
- రెండోస్థానం కోసమే పోటీపడ్డ కాంగ్రెస్, బీఆర్ఎస్
- కాంగ్రెస్ కు 27.4, బీఆర్ఎస్ కు 21.4 శాతం ఓట్లతో సరిపెట్టుకున్న వైనం



**కరీంనగర్ బ్యూరో, జూన్ 04 (జనం సాక్షి)**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ మరోసారి ప్రభంజనం సృష్టించారు. బీజేపీ గెలిచిన 8 స్థానాల్లో అత్యధిక ఓట్ల శాతాన్ని సాధించి టాప్ గేర్ లో నిలిచారు. మొత్తం 13 లక్షల 3 వేలకుపైగా ఓట్లు పోలవగా, అందులో శాతం ఓట్లు సాధించడం గమనార్హం. తెలంగాణలో గెలిచిన బీజేపీ అభ్యర్థులందరి కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించడం విశేషం. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అత్యధిక మెజారిటీ సాధించారు. 2006 ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు 2 లక్షల 1 వేయ్యి 581 ఓట్లు రాగా, 2014లో వినోద్ కుమార్ కు 2 లక్షల 5 వేల 7 ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవే అత్యధిక ఓట్లు. తాజా ఫలితాలతో బండి సంజయ్ ఆ రికార్డులను బద్దలు కొట్టి కరీంనగర్ చరిత్రలో మరో కొత్త రికార్డు నెలకొల్పారు. ఏకంగా 2 లక్షల 25 వేల 209 ఓట్లు సాధించి కరీంనగర్ ఆల్ టైం రికార్డును కైవసం చేసుకున్నారు.



ఇగ 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కు 89 వేల 508 ఓట్ల మెజారిటీ కట్టబెట్టిన ప్రజలు ఈసారి అనూహ్యంగా అంతకలు మూడు రెట్లు ఓట్లు (2 లక్షల 25వేల పైచిలుకు ఓట్లు) కట్టబెట్టి తమ అభిమానాన్ని చాటుకోవడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 లక్షల 97 వేల 150 మంది ఓటర్లుండగా 13 లక్షల 3వేల 690 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మంగళవారం రోజు ఉదయం 8 గంటలకు ఆరంభమైన ఓట్ల లెక్కింపులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కాకుండా మొత్తం 24 రౌండ్లు లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ సహా తొలి రౌండ్ నుండే బండి సంజయ్ ఆధిక్యత కనబర్చారు. మొత్తం 24 రౌండ్లకు గాను 22 రౌండ్లలో స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తూ వచ్చారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో తొలుత వెనుకబడినప్పటికీ క్రమేపి మెజారిటీ సాధిస్తూ వచ్చారు. అంతిమంగా 2 లక్షల 25 వేల 209 ఓట్లు సాధించి అఖండ విజయాన్ని అందుకున్నారు.

ఇగ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల విషయానికొస్తే బండి సంజయ్ తన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానం కోసం పోటీ పడాల్సిందేనంటూ పదేపదే చెప్పుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఈ రెండు పార్టీల అభ్యర్థులు తొలి నుండి చివరి దాకా రెండో స్థానం కోసమే నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడటం విశేషం. చివరిదాకా రెండు పార్టీలు పోటీ పడినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ 27.41 శాతం ఓట్లు(3,59,907 ఓట్లు) సాధించి రెండో స్థానంలో నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ 21.49 శాతం ఓట్లతోనే (2,82,163 ఓట్లు) సరిపెట్టుకోవడం విశేషం.

మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీజేపీ కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకవైపు వర్షపు చినుకులతో బండి సంజయ్ ను ఆశీర్వదిస్తున్న సమయంలో వేలాది మంది కార్యకర్తలు కరీంనగర్ వీధుల్లోకి తరలివచ్చి సంబురాలు చేసుకున్నారు. ఎస్సారార్ కాలేజీ వద్దకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, తీన్మార్ డ్యాన్సులు వేస్తూ బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. కొందరు కార్యకర్తలు బండి సంజయ్ ను భుజాలపైకి ఎత్తుకుని చిందులు వేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యకర్తల ఆనందోత్సవాలు, భారీగా తరలివచ్చిన సంజయ్ అభిమానులతో కరీంనగర్ జగిత్యాల రోడ్డు కిక్కిరిసిపోయింది.

# దక్షిణ కాశీలో కమల వికాసం

## వేములవాడ నియోజకవర్గంలో బండికి 41,582 ఓట్ల ఆధిక్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 4 (జనంసాక్షి) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ కి స్పష్టమైన మెజారిటీ లభించింది. రౌండ్ల వారిగా సంజయ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం భాజపా వైపు మొగ్గు చూపించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కరీంనగర్, హుస్నాబాద్, హుజురాబాద్, వేములవాడ, సిరిసిల్ల,చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గలు ఉన్నాయి. భాజపా నుంచి బండి సంజయ్, కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావు,బీఆర్ఎస్ నుంచి వినోద్ కుమార్ తో పాటు మరో 25 మంది ఇతర పార్టీ,స్వతంత్ర అభ్యర్థులు పార్లమెంటు అభ్యర్థులుగా బరిలో నిలిచారు.ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధినేతలు,నాయకులు పట్టణ, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2,26,249 మంది ఓటర్లు ఉండగా ఇందులో 208149 మంది పురుషులు, 118068 మంది మహిళా ఓటర్లు,32 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 1,68,356 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 74.43 శాతం ఓటింగ్ నమోదయింది.

**సర్వశక్తులు ఒడ్డిన అభ్యర్థులు, నాయకులు**

పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులతో పాటు అభ్యర్థులు తమ సర్వశక్తులను ఒడ్డారు. బాజాపా అభ్యర్థి బండి సంజయ్ కు మద్దతుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపడంతో పాటు ఓటర్లను ఆకట్టుకున్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సభలో ర్యాలీలో పాల్గొని ఓటర్ల మద్దతు కోరారు.



**ప్రతి రౌండ్‌లో బండి ఆధిపత్యం..**

పార్లమెంట్ ఓట్ల లెక్కింపులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నుండి ఈవీఎంల లోని 19 రౌండులలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్ కు తన ఆదిత్యాన్ని పెంచుకుంటూ వెళ్లారు. భాజపా అభ్యర్థి బండి సంజయ్ కి 81,714 ఓట్లు రాగా,బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు 38142 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు 36022 ఓటు వచ్చాయి. వేములవాడ నియోజకవర్గంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ 41,582 ఓట్ల ఆదిక్యాన్ని సాధించారు.

# భవిష్యత్తుపై ఆశలతో ముందుకు కదులుతాం : హరీశ్‌రావు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 24 ఏళ్ల చరిత్రలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఒడిదుడుకులను చూసిందని తెలిపారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడిందని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల ఫలితాలతో నిరాశ చెందాల్సిన పని లేదని బీఆర్ఎస్ కార్యకర్తలకు ధైర్యం నింపారు. లక్షల మంది కార్యకర్తల ఆశీస్సులు, అభిమానంతో తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాలో నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల హామీలు అమలు చేసేలా నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ, తమని తాము సంస్కరించుకుంటూ.. భవిష్యత్తుపై సరికొత్త ఆశలతో, ఆశయాలతో ముందుకు కదులుతామని తెలిపారు

# ప్రజల రుణం తీర్చుకుంటా

## విజయోత్సవ ర్యాలీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ లక్ష 30 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. మంథని జె ఎన్ టి యు కళాశాలలో కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని... నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం పరిశ్రమలను తీసుకొస్తానని స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొలిపాక సుజాత, జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

**కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ విజయం**

**నిజామాబాద్, జూన్ 4(జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలలో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గంలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను డిచ్పల్లి మండలం నడిపల్లిలోని సీఎంసీ కళాశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, లలిత్ కుమార్ లు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం మూడు గంటల సమయానికే పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. మొత్తం 29 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 13 రౌండ్లలో పూర్తి చేయగా, బోధన్ 14 రౌండ్లు, నిజామాబాద్ అర్బన్ 15 రౌండ్లు, నిజామాబాద్ రూరల్ 15 రౌండ్లు, బాల్కొండ 14 రౌండ్లు, కోరుట్ల 15 రౌండ్లు, జగిత్యాల 15 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన



మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎం.పీ ధర్మపురి అరవింద్ కు పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 592318 ఓట్లు వచ్చాయని, రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవం రెడ్డికి 483077 ఓట్లు పోల్ అయ్యాయని వివరించారు. దీంతో బీజేపీ అభ్యర్థి అరవింద్ 109241 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని కలెక్టర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ కు 102406 ఓట్లు వచ్చాయని తెలిపారు. నోటాకు 4440 పోల్ అయ్యాయని, మొత్తం 7780 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 414 ఓట్లు వివిధ కారణాల వల్ల చెల్లుబాటు కాలేదని వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ కు పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏ.డీ.ఈ తోట రాజశేఖర్ నేతృత్వంలో ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# ఇండియా కూటమికి ఓటు వేయడం ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం..

## మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ బ్యూరో, జూన్ 04 (జనం సాక్షి) :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఈ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ , హుజురాబాద్ నియోజకవర్గాల ఇన్చార్జిలతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ప్రకటించడంలో ఆలస్యం జరగడం ప్రచారానికి కేవలం 15 రోజుల గడువు మాత్రమే ఉండడం వల్ల అక్షింతలు పంచడం మొదలు సంవత్సరం క్రితం నుండే బిజెపి అభ్యర్థి మతపరమైన, అయోధ్య రామ మందిరం లాంటి అంశాలతో రాజకీయ ప్రచారం చేయడం ఇతర విషయాలు ఓటమికి కారణంగా మారాయని నన్ను గెలిపించడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎంతో శ్రమించినారని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో అత్యధిక మెజారిటీ రావడం సంతృప్తినిచ్చిందని ఓటమి చెందినప్పటికీ ప్రజాతిర్పును గౌరవిస్తూ భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం ప్రత్యేక కార్యాచరణతో ప్రజల ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సింపతి



బండి సంజయ్ కి కలిసి వచ్చిందని వారు సంవత్సరం కాలం ముందునుండే ఎన్నికల ప్రచారం సంబంధించి కార్యక్రమాలు సిద్ధం చేసుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందిన రాజేందర్ రావుకి సరైన మెజారిటీ ఇవ్వలేకపోయినందుకు క్షమాపణలు చెప్పుకుంటున్నామన్నారు. బిజెపి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్లో బీజేపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిందని దేశంలో ఇండియా కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకుంది కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఉన్నాయనీ రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం చేపట్టిన యాత్రలు దేశంలో మార్పు తీసుకోవచ్చాయన్నారు. ఇండియా కూటమికి ఓట్లు వేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై ప్రజలకు ఉన్న ప్రేమ స్పష్టమవుతుందని మొదటిసారి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసిన రాజేందర్ రావు కు 3 లక్షల 54 వేల ఓట్లు రావడం పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఇది ఒక ప్రశంసగా మేము భావిస్తున్నామని రాహుల్ గాంధీ సభ కోసం కరీంనగర్ లో అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ వర్షం కారణంగా సభ నిర్వహించలేకపోయినాము. ఆ సభ నిర్వహించి ఉంటే మాకు మెరుగైన ఫలితాలు వచ్చేవని భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా మతపరమైన విద్వేషాలకు కరీంనగర్‌ను కేంద్రాన్ని చేయకుండా ప్రజా సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించాలని బండి సంజయ్‌ని కోరుతున్నామని రాబోయే కాలంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని గెలుచుకొని కాంగ్రెస్ కంచుకోటగా మలుచుకుంటామన్నారు. ఎన్నికల్లో గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ కు ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలని ఒక ఉపఎన్నిక శాసనసభ్యుని గెలవడం ఈ రాష్ట్రంలో ఎనిమిది పార్లమెంటు స్థానాలను గెలవడం కార్యకర్తల కష్టార్జితమని మా అభ్యర్థి రాజేందర్ రావు గెలుపు కోసం అందరం కష్టపడ్డాం అందరినీ కలుపుకొని పోయే ప్రయత్నం చేసినాము అయినా ఈ స్థానం గెలవకపోవడం పట్ల వారికి క్షమాపణలు చెబుతున్నామని స్థానిక సంస్థల్లో రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల కంటే ది బెస్ట్ రిజల్ట్ వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ చరిత్ర ఏమిటో కాంగ్రెస్ భవిష్యత్తు ఏమిటో స్పష్టంగా చెప్పి ఓట్లు అడిగినాము తప్ప ఎక్కడా ఉద్వేగపూరితమైన మతపరమైన అంశాలతో రాజకీయం చేయలేదు. ఈ విలేకరుల సమావేశంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆఖరపు భాస్కర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, బానోతు స్రావాన్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్, అబ్దుల్ రహమాన్, మల్యాల సుజిత్ కుమార్, కెడం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పేరుతో ప్రజల్లో చైతన్యం

## టిడీపీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు వంచ శ్రీనివాసరెడ్డి




**కరీంనగర్ బ్యూరో, జూన్ 03 (జనం సాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రను తిరగ రాసిన తెలుగు ప్రజల ఆశాజ్యోతి నారా చంద్రబాబు నాయుడుకు యువగలం పేరుతో ప్రజల్లో చైతన్యం తెచ్చిన నారా లోకేష్ బాబు , భువనేశ్వరి అమ్మ నిజం గెలవాలని ప్రజల్లోకి వెళ్లి చైతన్యం తెచ్చిన తల్లి, నారా బ్రాహ్మని కృషి ఫలితం ఆంధ్ర ప్రజల అభివృద్ధి లక్ష్యం కోసం అహర్నిశలు కృషిచేసి పార్టీని అధికారంలోకి తెచ్చిన అందరికీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగుల బాలగౌడ్ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శపథం నెరవేర్చుకున్న చంద్రబాబు, అసెంబ్లీలో అడిగిపెట్టి ఆంధ్ర ప్రజల కన్నీటి గాథలను చంద్రబాబు నాయుడు తుడవాలని కోరుతున్నామని ఇది టిడిపి చరిత్రలో ఘన విజయం అని తెలుగు రాజకీయాల్లో సరికొత్త రికార్డనీ ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు టిడిపి గెలుపు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. వై నాట్ 175 అంటూ ప్రగల్బాల్ పలికిన జగన్ రెడ్డి 17తో వైసిపి సరిపెట్టుకోవడం సిగ్గుచేటని నీఅరాచక పాలనకు ఇదినిదర్శనం అని జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విడిచిపెట్టి వెళితే మంచిదని జగన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు అదో పాతాళానికి తొక్కరాని వారు అన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి జ్ఞానోదయం చేసుకుంటే మంచిదని అన్నారు. కెసిఆర్ నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని గజకర్ణ గోకర్ణ కట్టు కథలతో అధికారం కోల్పోయావు, కబుర్లు కప్పిపెట్టి ప్రశాంత జీవితం గడిపితే మంచిదనీ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు గెలుపు కెసిఆర్ కు చెంబు పెట్టు లాంటిదనీ ఇకనైనా నీ అహంకారం, నీ కుట్రలు, తగ్గించుకొని అందరితో కలిసి మంచి రాజకీయం చేయాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణలో టిడిపి బలోపేతానికి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని చంద్రబాబు గతంలోనే విజ్ఞప్తిచేయడమైనది. పార్టీ పటిష్టత కోసం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కార్యకర్తలు నాయకులు ఉద్దీక్తులు కావాల్సింది, ప్రస్తుత రాజకీయ పరిణామాలు అర్థం చేసుకొని టిడిపి శ్రేణులు స్వతంత్రంగా వ్యవహరించాలని పార్టీకి వెన్నుదన్ను నిలవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ గత వైభవం కోసం చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించడం జరుగుతుందని వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తెలంగాణలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారు కోరారు.

బుధవారం
5 జూన్2024
తెలంగాణ
జనంసాక్షి
www.janamsakshi.org
ఆట



# దక్షిణాఫ్రికా బోణీ

టీ20 ప్రపంచకప్ 2024లో దక్షిణాఫ్రికా ఘనమైన బోణీ కొట్టింది. గ్రూప్–డిలో భాగంగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో గెలిచింది. స్టార్ పేసర్ అన్రిచ్ నోకియా (4/7) ధాటికి లంక 19.1 ఓవర్లలో 77 పరుగులకే ఆలౌట్ అయింది. కాగిసో రబాడ (2/21), కేశవ్ మహరాజ్ (2/22) కూడా చెలరుగడంతో లంక తక్కువ స్కోరుకే పరిమితమైంది. 19 పరుగులు చేసిన కుశాల్ మెండిస్ టాప్ స్కోరర్. స్వల్ప లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 16.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. హెన్రిచ్ క్లాసెన్ (19 నాటౌట్), క్వింటన్ డికాక్ (20) రాణించారు. నోకియాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. బౌన్స్‌కు సహకరిస్తున్న పిచ్‌పై మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక విలవిల్లాడిపోయింది. నోకియా పేస్‌కు లంక దాసోహమైంది. పరుగులు చేయడానికి లంక బ్యాటర్లు బాగా ఇబ్బంది పడ్డారు. ఇన్నింగ్స్ మొత్తంలో మూడు ఫోర్లు, మూడు సిక్సులు మాత్రమే వచ్చాయంటేనే.. లంక ఎంతగా కష్టపడిందో అర్థం చేసుకోవచ్చు. ఔట్ ఫీల్డ్ కూడా మందకొడిగా ఉంది. నాలుగో ఓవర్లో నిశాంక (3)ను బార్ట్‌మ్యాన్ ఔట్ చేయడంతో శ్రీలంక పతనం మొదలైంది. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్లో కమిందు మెండిస్ (11)ను ఔట్ చేసిన నోకియా.. పదో ఓవర్లో కుశాల్ మెండిస్‌ను పెవిలియన్ చేర్చాడు. వరుస బంతుల్లో హసరంగ (0), సమరవిక్రమ (0)ను మహరాజ్ ఔట్ చేసి లంకను దెబ్బతీశాడు. 9 పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు కోల్పోయిన లంక 10 ఓవర్లలో 40/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. టెయిలెండర్లేమీ అద్భుతాలు చేయలేదు. ఛేదనలో శ్రీలంక కూడా బాగా బౌలింగ్ చేసింది. విజయం సాధించిన దక్షిణాఫ్రికా కూడా కాస్త ఒత్తిడికి గురైంది. పరుగుల కోసం ప్రొటీస్ శ్రమించింది. 13 ఓవర్లు ముగిసే సరికి హెండ్రిక్స్ (4), మార్‌క్రమ్ (12), డికాక్, స్టబ్స్ (13) వికెట్లు కోల్పోయి కేవలం 58 పరుగులే చేసింది. అయితే క్లాసెన్, మిల్లర్ మరో వికెట్ పడకుండా పని పూర్తి చేశారు. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో రెండు పాయింట్స్ చేరాయి.



టీ20 వరల్డ్ కప్‌లో పసికూనలు సైతం పోరాడుతుంటే మాజీ చాంపియన్ శ్రీలంక మాత్రం తమ తొలి మ్యాచ్‌లో కనీస పోరాటం లేకుండానే చేతులెత్తేసింది. సౌతాఫ్రికా బౌలర్లు సమిష్టిగా రాణించగా నిప్పులు చెరిగే బంతులుతో విజృంభించిన పేసర్ అన్రిచ్ నోకియా (4/7) సంచలన స్పెల్‌కు లంకేయులు విలవిల్లాడారు. ఫలితంగా దక్షిణాఫ్రికా.. 6 వికెట్ల తేడాతో హసరంగ సేనపై ఘనవిజయం సాధించింది. సఫారీ బౌలర్ల ధాటికి మొదట బ్యాటింగ్ చేసిన లంక.. 19.1 ఓవర్లలో 77 పరుగులకే ఆలౌట్ అయింది.




## పార్లమెంట్‌కు యూసుఫ్ పటాన్

క్రికెటర్ యూసుఫ్ పఠాన్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బహరంపూర్ స్థానం నుంచి గెలుపొందారు. తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన యూసఫ్ పఠాన్ కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరిని ఓడించారు. యూసుఫ్ పఠాన్ 2007, 2011లో ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఐపీఎల్ విజేత రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లలో కూడా యూసుఫ్ సభ్యుడిగా ఉన్నాడు. 41 ఏళ్ల యూసుఫ్ పఠాన్ బహరంపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి, బీజేపీ నేత నిర్మల్ కుమార్ సాహా నుంచి పోటీ చేశారు. యూసుఫ్ పఠాన్‌కు 4,08,240 ఓట్లు వచ్చాయి. గత లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న అధీర్ రంజన్ చౌదరిపై ఆయన 59,351 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అధీర్ రంజన్ చౌదరికి 3,48,889 ఓట్లు వచ్చాయి. బీజేపీ నేత దాదాపు 3,12,876 ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల గురించి మాట్లాడితే, 240 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే పూర్తి మెజారిటీకి చేరువలో ఉంది. కాంగ్రెస్ దాదాపు 95 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి దాదాపు 230 సీట్లు గెలుచుకోగలదు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన తర్వాత చాలా మంది క్రికెటర్లు ఇప్పటికే పార్లమెంటుకు చేరుకున్నారు. వీరిలో గౌతమ్ గంభీర్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, మహమ్మద్ అజారుద్దీన్, కీర్తి ఆజాద్, చేతన్ చౌహాన్ ఉన్నారు. గంభీర్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు.

## భారీ ధర పలకనున్న నితీష్ కుమార్ రెడ్డి

ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ప్లేయర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 15 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీలతో 303 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 3 వికెట్లు తీసాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2024 సీజన్‌లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు అందుకున్నాడు. తెలుగు టీమ్‌లో తెలుగోడు సత్తా చాటడం రెండు తెలుగు రాష్ట్రాల అభిమానులను సంతోషం లో ముంచెత్తింది. అయితే వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్.. నితీష్ కుమార్ రెడ్డిని రిటైన్ చేసుకుంటుందా? లేదా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీ అయితే ఇంకా ఖరారు కాలేదు. కానీ 3o1 రిటెన్షన్‌కు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఫ్రాంచైజీలు ముగ్గురిని నేరుగా రిటైన్ చేసుకోనుండగా.. మరొకరిని ఆర్‌టీఎమ్(రైట్ టు మ్యాచ్) కింద తీసుకోవచ్చు.

టీ20 వరల్డ్ కప్-2024లో దక్షిణాఫ్రికా ఘనంగా బోణీ కొట్టింది. నాసా కంట్రీ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. స్లో పిచ్‌పై జరిగిన ఈ మ్యాచ్‌లో స్వల్ప స్కోరులు నమోదైనప్పటికీ మ్యాచ్ హోరాహోరీగానే సాగింది. లక్ష్యాన్ని సాధించడానికి సౌతాఫ్రికా చెమటోడ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 19.1 ఓవర్లలో 77 పరుగులకే ఆలౌటైంది. ముగ్గురు బ్యాటర్లు మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. ఓపెనర్ కుశాల్ మెండిస్ (19. 30 బంతుల్లో, 1 ఫోర్), మాథ్యూస్ (16. 16 బంతుల్లో, 2 ఫోర్లు), కామిందు మెండిస్ (11. 15 బంతుల్లో, 1 ఫోర్) మినహా మిగిలిన లంక బ్యాటర్లెవరూ రెండంకెల స్కోరు సాధించలేకపోయారు. నలుగురు బ్యాటర్లు డకౌటయ్యారు. సఫారీ బౌలర్లలో నోకియా నాలుగు వికెట్లతో విజృంభించాడు. నాలుగు ఓవర్లలో కేవలం ఏడు పరుగులే ఇచ్చి కీలక వికెట్ల పడగొట్టాడు. రబాడ (2/21), కేశవ్ మహరాజ్ (2/22) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనకు వచ్చిన దక్షిణాఫ్రికా స్వల్ప లక్ష్యాన్ని అందుకోవడానికి తీవ్రంగా శ్రమించింది. 16.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి విజయాన్ని సాధించింది. క్వింటన్ డికాక్ (20. 27 బంతుల్లో , 1 సిక్సర్), హెన్రిచ్ క్లాసెన్ (19 నాటౌట్, 22 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్), ట్రిస్టన్ స్టబ్స్ (13. 28 బంతుల్లో), మార్క్‌రమ్ (12. 14 బంతుల్లో, 1 సిక్సర్) పరుగులు చేశారు. లంక బౌలర్లలో హసరంగ రెండు, నువాన్ తుషార, షనక తలో వికెట్ తీశారు. అయితే దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో లంక పేసర్ పతిరనా వేసిన యార్కర్ వీడియో నెట్టింట వైరల్ మారింది. 12వ ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్ క్లాసెన్‌కు పతిరనా బుల్లెట్ లాంటి యార్కర్‌ను సంధించాడు. దాన్ని అతి కష్టంగా వికెట్లను తాకకుండా క్లాసెన్ కాపాడుకున్నాడు. ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని బంతి అతని ప్యాడ్లకు బలంగా తాకింది. ఈ క్రమంలో క్లాసెన్ అదుపుతప్పి కిందపడిపోయాడు. ఆ తర్వాత లేచి సింగిల్ తీశాడు. వికెట్ సాధించకపోయినప్పటికీ పతిరనా యార్కర్‌ను క్రికెట్ విశ్లేషకులు కొనియాడుతున్నారు.

## పతిరనా బుల్లెట్ యార్కర్..
## బిత్తరపోయిన క్లాసెన్

## హనుమ విహారికి దక్కిన ఎన్‌ఓసీ!

టీమిండియా వెటరన్ క్రికెటర్, తెలుగు తేజం హనుమ విహారికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్‌ఓసీ) లభించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి భారీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుండటంతో ఏసీఏ.. హనుమ విహారికి మంగళవారం ఎన్‌ఓసీ ఇచ్చింది. మధ్యక్రికెట్ బోర్డుకు మారేందుకు హనుమ విహారి గత రెండు నెలలుగా ఏసీఏ ఎన్‌ఓసీ ఇవ్వాలను కోరుతున్నాడు. కానీ ఏసీఏ అతని విన్నపాన్ని పట్టించుకోలేదు. తాజాగా ప్రభుత్వం మారుతుండటంతో ఎన్‌ఓసీ జారీ చేసిందని హనుమ విహారి సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. తన ఎన్‌ఓసీకి సంబంధించి హనుమ విహారి వరుస ట్వీట్లు చేశాడు. తన ఎన్‌ఓసీని సోమవారం సిద్ధం చేసి.. ఎన్నికల ఫలితాల తర్వాత మెయిల్ చేశారని హనుమ విహారి తెలిపాడు. 'ఎన్‌ఓసీ ఇవ్వాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌ను గత రెండు నెలలుగా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. నాలుగు సార్లు మెయిల్ చేశాను. కానీ నా రిక్వెస్ట్‌ను వారు పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలోని పరిస్థితులు మారడంతో అత్యవసరంగా ఎన్‌ఓసీ జారీ చేశారు.'అని మెయిల్ స్క్రీన్ షాట్, లెటర్‌ను హనుమ విహార్ తన్ ట్వీట్‌కు జత చేశాడు. మరో ట్వీట్‌లో ఎన్‌ఓసీని ఒక రోజు ముందుగానే సిద్ధం చేసి ఎన్నికల ఫలితాల తర్వాత పంపించాడని పేర్కొన్నాడు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయం సాధించడంపై టీమిండియా వెటరన్ క్రికెటర్, తెలుగు తేజం హనుమ విహారి సంతోషం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా వేదికగా కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)లోనూ వైఎస్సార్‌సీపీ తలదూర్చిందని, తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. ఏసీఏ రాజకీయాలకు తాను బలయ్యానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఓ వైఎస్సార్‌సీపీ కార్పోరేటర్ కొడుకును తిట్టానని తనను ఆంధ్ర జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించారని ఆరోపించాడు.



## ఐర్లాండ్‌పై ప్రయోగాలకు టీమిండియా గ్రీన్ సిగ్నల్

భారత్, ఐర్లాండ్ జట్లు ఇప్పటి వరకు 7 టీ20 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా విజయం సాధించింది. దీంతో బుధవారం న్యూయార్క్‌లోని నసావు కౌంటీ క్రికెట్ స్టేడియం వేదికగా జరగనున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో భారత జట్టు ఫేవరెట్‌గా నిలిచింది. ఇక్కడ టీమ్‌ఇండియాకు ప్రారంభ జోడి ఎవరనేది ఆశ్చర్యంగా మారింది. ఎందుకంటే రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ.. ఓపెనర్లుగా మూడు ఎంపికలు ఉన్నాయి. చివరి దశలో ఎవరిని ఫీల్డింగ్ చేయాలనేది నిర్ణయించబోతున్నామని కోచ్ రాహుల్ ద్రవిడ్ తెలిపాడు. దీని ప్రకారం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఓపెనర్లుగా బరిలోకి దిగుతుండగా, యశస్వి జైస్వాల్ తప్పుకుంటాడని చెబుతున్నారు. అలాగే కోహ్లి స్థానంలో ఆల్‌రౌండర్ శివమ్ దూబేకి అవకాశం దక్కవచ్చు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగితే విరాట్ కోహ్లి 3వ స్థానంలో ఆడవచ్చు. సూర్యకుమార్ యాదవ్ 4వ స్థానంలో బరిలోకి దిగడం ఖాయం. అలాగే వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్‌గా రిషబ్ పంత్ చోటు దక్కించుకున్నాడు. హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా ఆల్ రౌండర్లుగా బరిలోకి దిగనున్నారు. ఇక్కడ 4వ బౌలర్‌గా కుల్దీప్ యాదవ్‌ను ఉపయోగించగా, అదనపు బౌలర్లుగా హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా జట్టులో ఉన్నారు. దీని ద్వారా రోహిత్ శర్మ మొత్తం 6గురు బౌలర్లను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. దీని ప్రకారం, టీమ్ ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్ ఇలా ఉండొచ్చని తెలుస్తుంది.

## తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల

### జూన్ 12న ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 4 (జనం సాక్షి) :** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' విడుదలైంది. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నారు.కాగా ఈసారి జరిగిన టెట్ పరీక్షలో పేపర్–1కు 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. ఇక పేపర్–2కి 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 82.58 శాతం మంది హాజరయ్యారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి.టెట్ పరీక్షకు తెలుగు రాష్ట్రాల్లో యమ డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించవల్సి ఉంటుంది. అందువల్లనే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతీసారి టెట్ పరీక్షలో అధిక స్కోర్ సాధించేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతుంటారు.

## చంద్రబాబుకు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 4 (జనం సాక్షి) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీ గెలిచినా సాధారణ మెజారిటీ వస్తుందని అంతా భావించగా.. ఎగ్జిట్ పోల్స్ కు భిన్నంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతున్నందున.. తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటూ, అభివృద్ధి పథం వైపు సాగుదాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## నెరవేరనున్న చంద్రబాబు శపథం

### సిఎంగానే అసెంబ్లీకి అడుగుపెట్టనున్న బాబు

**అమరావతి, జూన్ 4 (జనం సాక్షి) :** దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ఓ విజన్ ఉన్న నాయకుడుగా పేరు తెచ్చుకు న్నారు.. అభివృద్ధి అజెండాతో ముందుకెళ్లే చంద్రబాబు సీఎం కావాలని ఏపీ ప్రజలు సంకల్పించు కున్నారు. 2014లో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ప్రజాపాలన అందించడంలో విఫలమైంది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని జగన్ భ్రష్టు పట్టించారు. అంతేకాక ప్రతిపక్షనేత చంద్రబాబుపై కక్షకట్టింది. కేసులు పెట్టి జైల్లో తోసింది. ప్రతి అంశంలోనూ చంద్రబాబును ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. చివరకు వైసీపీ అరాచకాలకు విసుగుచెందిన చంద్రబాబు.. తాను సీఎంగానే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ శపథం చేశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో చంద్రబాబు శపథం నెరవేరింది. చంద్రబాబు నాయుడు సీఎంగానే అసెంబ్లీకి వస్తానంటూ శపథం చేసిన సమయంలో ఎంతోమంది ఎగతాళి చేశారు. చంద్రబాబు మరోసారి సీఎం అయ్యే అవకాశం లేదంటూ హేళన చేశారు. వాటన్నింటిని టీడీపీ అధినేత పట్టించుకోలేదు. ప్రజలనే నమ్ముకుని.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. బాబుపై విశ్వాసం ఉంచిన ప్రజలు భారీ మెజార్టీతో తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తీసుకువచ్చారు. తనకు సంబంధంలేని కేసుల్లో ఇరికించి చంద్రబాబును జగన్ జైల్లో పెట్టించినా కుంగిపోలేదు. ప్రజలపై విశ్వాసంతో ముందుకెళ్లారు. కేసులకు బెదిరిపోనని.. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయలేదు. అసెంబ్లీలో చంద్రబాబు నాయుడిని వైసీపీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారు. ప్రజాసమస్యలపై చర్చించేందుకు ప్రయత్నించినప్పుడల్లా.. వైసీపీ ఎమ్మెల్యేలు హేళనచేస్తూ మాట్లాడేవాళ్లు. తమకు మెజార్టీ ఉందనే అహంకారంతో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రవర్తించారు.

## నీట్ యూజీ తుది ఆన్సర్ 'కీ' విడుదల

**న్యూఢిల్లీ, జూన్ 4 (జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2024–25 విద్యా సంవత్సరానికి గానూ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5వ తేదీన నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాల వెల్లడికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సమాయత్తమవుతోంది. ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫైనల్ ఆన్సర్ కీ మంగళవారం విడుదలైంది. పరీక్షకు హజరైన అభ్యర్థులు నీట్ యూజీ తుది ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 14న నీట్ యూజీ ఫలితాలు విడుదలకానున్నాయి. కాగా ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరందరికీ మే 5న దేశవ్యాప్తంగా 571 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగింది. నీట్ యూజీలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

## నల్లగొండలో జానారెడ్డి తనయుడి రికార్డు

- 5లక్షల 59వేల మెజార్టీతో గెలుపొందిన రఘువీర్
- పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణ ఘన విజయం
- గోమాస శ్రీనివాస్ పై లక్షా 31వేల 364ఓట్ల తేడాతో గెలుపు




**హైదరాబాద్, జూన్ 4 (జనం సాక్షి) :** రాష్ట్రంలోని లోక్ సభ ఫలితాల్లో సత్తాచాటాయి కాంగ్రెస్ బీజేపీ పార్టీలు. ఎంపీ ఎన్నికల్లో నువ్వానేనా అన్నట్లు పోరాడిన కమలం, హస్తం పార్టీ నేతలు.. చెరో 8చోట్ల నెగ్గారు. ఇక మజ్లీస్ పార్టీ హైదరాబాద్ స్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ.. సార్వత్రిక ఎన్నికల్లో సైతం చేతులెత్తేసింది. 2019 ఎన్నికల్లో 9సీట్లు గెలిచిన గులాబీ పార్టీ..ఈసారి ఖాతా తెరవలేదు. ప్రధాన పోటీ అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్యే కొనసాగింది. బీఆర్ఎస్ సున్నాకే పరిమితమైంది. ఖమ్మం, మహబూబాబాద్‌లో మాత్రమే రెండో స్థానంలో నిలిచింది. మిగతా అన్ని చోట్ల మూడో ప్లేస్ కే పరిమితమైంది గులాబీ పార్టీ. తెలుగు రాష్ట్రాల ఎంపీ ఎన్నికల చరిత్రలో నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి రికార్డు విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై 5లక్షల 59వేల మెజార్టీతో గెలుపొందారు. ఇక ఖమ్మంలో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి నాలుగు లక్షల 67వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. భువనగిరిలో కాంగ్రెస్ క్యాండిడేట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. సమీప బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 2లక్షలకు పైగా మెజార్టీతో గెలిచారు. నాగర్ కర్నూల్ లో పోతుగంటి భరత్‌పై 94వేల ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి విక్టరీ కొట్టారు.పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పై లక్షా 31వేల 364ఓట్ల తేడాతో విక్టరీ కొట్టారు. ఇక మహబూబాబాద్ లో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ మాలోతు కవితపై 3లక్షల 44వేల మెజార్టీతో విజయం సాధించారు.వరంగల్ లో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ పై దాదాపు రెండు లక్షలకుపైగా ఓట్ల తేడాతో రికార్డు విజయం సాధించారు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య. జహీరాబాద్ లో సురేష్ షెట్కార్..బీబీ పాటిల్ పై 46వేల మెజార్టీతో గెలిచారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీలైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ మరోసారి గెలిచారు. కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై 2లక్షల 20వేల రికార్డు మెజార్టీతో ఘన విజయం సాధించారు బండి సంజయ్. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. కాంగ్రెస్ అభ్యర్థి దానంపై దాదాపు 50వేల ఓట్ల తేడాతో గెలిచారు.

## మంగళగిరిలో లోకేశ్ ఘన విజయం

### ఓడిన చోటే నిలబడి గెలిచిన యువనేత



**మంగళగిరి, జూన్ 4 (జనం సాక్షి) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఘన విజయం సాధించారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసిన నారా లోకేష్ ఓటమి పాలయ్యారు. ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే వెదుక్కోవాలన్నట్టుగా ఈసారి మంగళగిరి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. గత ఐదేళ్లుగా నారా లోకేష్ ఎన్నో రకాల విమర్శలను ఎదుర్కొంటూ వస్తున్నారు. మంగళగిరిలో ఓటమి పాలయ్యారంటూ వైసీపీ నేతలు ఆయనను ఎన్నో విధాలుగా అవమానించారు. వాటన్నింటికీ నారా లోకేష్ తన విజయంతో సమాధానం చెప్పారు. తానేమీ తన కంచుకోట నుంచి పోటీ చేయడం లేదని.. టీడీపీ వీక్‌గా ఉన్న స్థానం నుంచి పోటీ చేశానని.. తిరిగి అదే స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధిస్తానని లోకేష్ పలుమార్లు చెప్పారు. ఇప్పుడు ఆయన విజయం వైసీపీకి చెంపపెట్టు అని చెప్పాలి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని చరిత్ర సృష్టించే దిశగా పరుగులు తీస్తోంది. ఇప్పటి వరకూ విజయం సాధించిన టీడీపీ అభ్యర్థులు ఎవరెవరంటే. రాజమండ్రి గ్రామీణంలో గోరంట్ల బుచ్చయ్యచౌదరి.రాజమహేంద్రవరంలో ఆదిరెడ్డి వాసు. కొవ్వూరులో టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు.. గాజువాకలో పల్లా శ్రీనివాసరావు.. పాలకొల్లులో నిమ్మల రామానా యుడు.. ఉరవకొండలో పయ్యావుల కేశవ్.. ప్రొద్దుటూరులో వరదరాజుల రెడ్డి విజయం సాధించారు. ఇక అనపర్తి నుంచి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి విజయం సాధించారు. నిమ్మల రామానాయుడు 69 వేల మెజార్టీతో విజయం సాధించడం విశేషం. అనపర్తిలో బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించారు.

## లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

- అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం
- విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన



**హైదరాబాద్, జూన్ 4 (జనం సాక్షి) :** లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొ న్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
బుధవారం
05 జూన్ 2024

# గెలిచిన ఎంపీ అభ్యర్ధులు వీరే..

సార్వత్రిక ఎన్నికలు 2024 ఫలితాల్లో తెలంగాణలో కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల (బీజేపీ) మధ్య గట్టి పోటీ కొనసాగింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తొమ్మిది స్థానాలు గెలుచుకున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎక్కడా పోటీలో నిలవలేకపోయింది. ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంది. బీజేపీ 8, కాంగ్రెస్ 8 స్థానాలను దక్కించుకున్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. 2024 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) కూడా రేసులో ఉన్నప్పటికీ ఆ పార్టీ హైదరాబాద్ లోక్ సభ స్థానాన్ని మాత్రమే నిలబెట్టుకుంది. బీజేపీ గతంలో కంటే ఎక్కువ స్థానాలు సాధించింది.

హైదరాబాద్, జూన్ 4 (జనంసాక్షి) :


కడియం కావ్య- వరంగల్


పోరిక బలరాంనాయక్ మహబూబాబాద్


చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భువనగిరి


గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి


బండి సంజయ్-కరీంనగర్


ధర్మపురి అర్వింద్ నిజామాబాద్


ఈటల రాజేందర్ మల్కాజ్‌గిరి


డీకే అరుణ మహబూబ్‌నగర్


అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్


మల్లు రవి -నాగర్‌కర్నూల్


రఘురాంరెడ్డి-ఖమ్మం


రఘువీర్‌రెడ్డి - నల్లగొండ


సురేశ్‌షెట్కార్-జహీరాబాద్


కిషన్‌రెడ్డి-సికింద్రాబాద్


గోడెం నగేశ్-ఆదిలాబాద్


కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల


రఘునందన్‌రావు మెదక్

## లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఏంపీలు వీరే

| స.నెం | పార్లమెంట్ నియోజకవర్గం | అభ్యర్థి | మొత్తం ఓట్లు | మార్జిన్ | ప్రత్యర్థి |
|---|---|---|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | జీ.నగేష్ | 552824 | 84397 | ఆత్రం సుగుణ (కాంగ్రెస్) |
| 2 | కరీంనగర్ | బండి సంజయ్ కుమార్ | 578827 | 221381 | వెలిచాల రాజేందర్ రావు (కాంగ్రెస్) |
| 3 | నిజామాబాద్ | అరవింద్ ధర్మపురి | 592318 | 109241 | జీవన్ రెడ్డి తాటిపర్తి (కాంగ్రెస్) |
| 4 | మెదక్ | రఘునందన్ రావు | 458611 | 34863 | నీలం మధు (కాంగ్రెస్) |
| 5 | మల్కాజిగిరి | ఈటల రాజేందర్ | 980712 | 387375 | పట్నం సునీతా మహేందర్ రెడ్డి (కాంగ్రెస్ |
| 6 | సికింద్రాబాద్ | జి. కిషన్ రెడ్డి | 473012 | 49944 | దానం నాగేందర్ (కాంగ్రెస్) |
| 7 | చేవెళ్ల | కొండా విశ్వేశ్వర్ రెడ్డి | 725848 | 164182 | గడ్డం రంజిత్ రెడ్డి (కాంగ్రెస్) |
| 8 | మహబూబ్ నగర్ | డీకే అరుణ | 505600 | 5193 | చల్లా వంశీ చంద్ రెడ్డి (కాంగ్రెస్) |

# భారీ మెజార్టీతో ఎంపీగా బండి సంజయ్ విజయం

- కరీంనగర్ లో ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ





**కరీంనగర్ బ్యూరో, జూన్ 04 (జనంసాక్షి) :** కరీంనగర్ బిజేపి ఎంపీగా బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2,25,209 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పై అయన గెలుపొందారు. మంగళవారం రోజు సాయంత్రం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో బండి సంజయ్ కుమార్ కు గెలుపు దృవీకరణ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా , సజావుగా ముగిసింది. మంగళవారం రోజు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొదట బ్యాలెట్ ఓట్లను బండిల్స్ గా చేసి ఆ తర్వాత ఓట్లను లెక్కించారు. ఎనిమిదిన్నర గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. వేరు వేరుగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ హాల్లో ఓట్లను లెక్కించారు. ఉదయమే ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ హాళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రతి రౌండ్ రౌండ్ కు ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు ఫలితాలను ప్రకటించారు. ఎంకోర్ సాఫ్ట్వేర్ లో ఎప్పటికప్పుడు సిబ్బంది నమోదు చేశారు. ఫస్ట్ రౌండ్ నుంచే బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తన ఆధిక్యతను ప్రదర్శించారు. ప్రతి రౌండ్ రౌండ్ కు ఆదిక్యత పెరుగుతూ వచ్చింది. ఫస్ట్ రౌండ్లో బండి సంజయ్ కుమార్ కు 28,184 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు 15,716 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 14,216 ఓట్లు వచ్చాయి. ఫస్ట్ రౌండ్ లోనే బండి సంజయ్ కు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పై 12,468 ఓట్ల మెజార్టీ సాధించారు. బండి సంజయ్ కు ఒకటో రౌండ్ నుంచి 24 వరకు ప్రతి రౌండ్లో మెజార్టీ పెరుగుతూ వచ్చింది. కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటింగ్ సజావుగా ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను తరచూ పరిశీలిస్తూ వేగవంతం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా కలెక్టర్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా సాగింది. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కు మొత్తం ఓట్లు 5,85,116 రాగా కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావ్ కు 3,59, 907 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 2,82,163 ఓట్లు వచ్చాయి. బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థిపై 2,25,209 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు. 2006 ఉప ఎన్నికలలో కేసిఆర్ ఎంపీగా పోటీ చేసి 2 లక్షల ఒక వేయి 581 ఓట్లు గెలుపొందగా , 2014 లో వినోద్ కుమార్ ఎంపీగా పోటీ చేసి 2 లక్షల 5 వేల ఏడు ఓట్లు గెలుపొందగా వీరిద్దరి రికార్డులను బద్దలు కొట్టి బండి సంజయ్ కుమార్ 2024 ఎన్నికలలో ఎంపీగా 2 లక్షల ఇరవై ఐదు వేల 209 ఓట్లతో గెలుపొంది రికార్డు సృష్టించారు. కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత కల్పించారు. సిపి అభిషేక్ మోహంతి కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించి పోలీసులకు తగిన సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని లోనికి అనుమతించారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా యంత్రాంగం కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా, కౌంటింగ్ అబ్జర్వర్ జి. నజ్మా, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కె. మహేశ్వర్, రమేష్ బాబు, రాజేశ్వర్, రామ్మూర్తి, రమేష్త, తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డిదే భారీ మెజార్టీ



**హైదరాబాద్, జూన్ 4 (జనంసాక్షి) :** నల్లగొండ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీలో నిలిచిన రఘువీర్‌రెడ్డి 5.51లక్షల భారీ మెజార్టీతో గెలుపొందారు. 2011లో ఉమ్మడి ఏపీలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వైఎస్ జగన్ 5.43 లక్షల మెజార్టీ సాధించగా.. తాజాగా ఆ రికార్డు బద్ధలైంది. ఆయనకు తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధికంగా మెజార్టీ వచ్చింది.రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పలువరు కాంగ్రెస్ అభ్యర్థులు లక్షల మెజార్టీతో గెలుపొందడం గమనార్హం. అలాగే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి 4.56 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి 1.95 లక్షలకు పైగా మెజార్టీతో విజయడంకా మోగించారు. వరంగల్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2.02 లక్షల ఓట్లకుపైగా మెజార్టీ సాధించారు. మహబూబాబాద్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.30 లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.

### బీజేపీ బండి సంజయ్‌కి 2.12 లక్షల మెజార్టీ

కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 2.12లక్షలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. నిజామాబాద్‌లో భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1.13 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. కాగా మహబూబ్‌నగర్ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 4500 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. మెదక్‌లో రఘునందన్ రావు ఘన విజయం సాధించారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికలో

# కాంగ్రెస్ విజయం

- బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణేష్ గెలుపు



**హైదరాబాద్, జూన్4 (జనంసాక్షి) :** కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణెళిష్ విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ ఘన విజయం సాధించారు. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన పెద్ద కుమార్తె లాస్య నందిత బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. దీంతో బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీగణెశ తరవాత కాంగ్రెస్‌లో చేరి గెలిచారు.

### గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం

**గాంధీనగర్, జూన్4 (జనంసాక్షి) :** ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

# ఎన్నికల బరిలో సినీ తారల విక్టరీ

- ఆధిక్యంలో హేమ మాలిని, కంగనా రనౌత్, సురేష్ గోపి
- ఆంధ్రప్రదేశ్ లో సత్తాచాటున్న పవన్, బాలయ్య











**న్యూఢిల్లీ, జూన్ 4 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, దేశవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుండి చాలా మంది ప్రముఖ సినీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. బీజేపీకి చెందిన కంగనా రనౌత్, సురేష్ గోపి విజయానికి చేరువలో ఉన్నారు. ప్రస్తుతం వారు తమ ప్రత్యర్థుల కంటే 74,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మధుర బీజేపీ అభ్యర్థి హేమ మాలిని మధ్యాహ్నం 1 గంట నాటికి 1,89,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో "పవర్ స్టార్" పవన్ కళ్యాణ్ 38,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ పోటీ చేయగా , ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో నటుడు అరుణ్ గోవిల్ , కేరళలోని త్రిసూర్‌లో సురేష్ గోపి కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లో శత్రుఘ్న సిన్హాను టీఎంసీ బరిలోకి దింపింది . ఇతర ప్రముఖ సెలబ్రిటీ అభ్యర్థులు రాధికా శరత్‌కుమార్ (బిజెపి), విరుదునగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. లాకెట్ ఛటర్జీ (బిజెపి, హుగ్లీ), మనోజ్ తివారీ (బిజెపి, ఈశాన్య ఢిల్లీ), రవి కిషన్ (బిజెపి, గోరఖ్‌పూర్), పవన్ సింగ్ (స్వతంత్ర, కరకట్), పవన్ కళ్యాణ్ (జనసేన, పిఠాపురం ) , ముఖేష్ (సీపీఎం, కొల్లాం),జి. కృష్ణ కుమార్ (బీజేపీ, కొల్లం) పోటీ చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలు 2024 ఈరోజు వెల్లడవుతుండగా, తెలుగు తారలు జనసేన పార్టీ (జేఎస్పీ) అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పోటీ చేసిన పిఠాపురం, హిందూపూర్ నియోజకవర్గాల్లో అధిక్యంలో దూసుకుపోతున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అధికారంలోకి వస్తుందని శనివారం అనేక ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ, ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ సగం సీట్లు సాధించి తన మార్కు చాటుకుంటోంది. జూన్ 1న చివరి దశతో ఏడు దశల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల 2024 ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నానికి ట్రెండ్‌లు కనిపించడం ప్రారంభిస్తే, మధ్యాహ్నానికి మాత్రమే స్పష్టమైన చిత్రం అందుబాటులో ఉంటుంది. తుది ఫలితం మంగళవారం అర్ధరాత్రి లేదా బుధవారం ఉదయం ఎన్నికల సంఘం ద్వారా ప్రకటించడం జరుగుతంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370